

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-5-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 115 పేజీలు : 10+4 వెల : 6.50



బహిష్కరణ మంచి విధానం కాదు: మాయావతి

గ్యాంగ్‌స్టర్ లారెన్స్ ఢిల్లీ జైలుకు తరలింపు

5లో


## తెలంగాణ ఎంసెట్‌లో ఎపి విద్యార్థుల హవా

**టాప్-10లో వారే ఎక్కువ**

**ఇంజినీరింగ్‌లో 80% అర్హత**

**అగ్రికల్చర్, ఫార్మసీలో 86 %**

**ఫలితాలు విడుదల చేసిన విద్యామంత్రి సబితా ఇంద్రారెడ్డి**





ఇంజనీరింగ్

ఎస్. అనిరుధ్ ఫస్ట్ ర్యాంకు | వై. మణీంధ్ర 2వర్యాంకు | సి. ఉమేశ్ 3వ ర్యాంకు | అభినీత్ 4వ ర్యాంకు



అగ్రికల్చర్, ఫార్మసీ

బి. రాజా ఫస్ట్ ర్యాంకు | ఎన్.వెంకట్ తేజ 2వ ర్యాంకు | సఫల్ పసుపులేటి 3వ ర్యాంకు | డి. కార్తికేయరెడ్డి 4వ ర్యాంకు

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** తెలంగాణ ఎంసెట్-2023 ఫలితాల్లో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు హవా చాటారు. ఇటు ఇంజనీరింగ్‌తోపాటు.. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షల్లోనూ టాప్-10లో ఏపీ విద్యార్థులే ఎక్కువగా ఉన్నారు. ఇంజనీరింగ్ టాప్-10లో తెలంగాణ విద్యార్థులు ఇద్దరు ఉండగా.. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్ష టాప్-10లో ముగ్గురు తెలంగాణ విద్యార్థులున్నారు. ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ మొదటి, రెండు ర్యాంకులను ఏపీ విద్యార్థులే కైవసం చేసుకున్నారు.తెలంగాణఎంసెట్-2023 ఫలితాల్లో ఇంజనీరింగ్‌లో 80.33 శాతం.. అగ్రికల్చర్, ఫార్మసీలో 86.31 శాతం మందిఅర్హత సాధించారు. ఎంసెట్-2023 ఫలితాలను విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి గురువారం జేఎన్‌ఏఎఫ్‌ఏయూ క్యాంపస్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ,ఇంటర్, కళాశాల విద్యకమిషనర్ నవీన్‌మిత్తల్, జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ కట్టా నరసింహారెడ్డి, ఎంసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్,కోకన్వీనర్ డాక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి, తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ, కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, జేఎన్‌ఏఎఫ్ ఏయూ వీసీ ప్రొఫెసర్ కవితా ధర్యాణిరావుతోపాటు ఎంసెట్ అధికారులు పాల్గొన్నారు. ఎంసెట్ అగ్రికల్చర్, ఫార్మసీలో అర్హత శాతం గతఏడాది కంటే 2 శాతం తగ్గింది. గత ఏడాది ఇంజనీరింగ్‌లో 80.41 శాతం అర్హతసాధించగా.. ఈ ఏడాది 80.33 శాతం అర్హత సాధించారు. అగ్రికల్చర్ ఫార్మసీలో గత ఏడాది 88.34 శాతం అర్హత సాధించగా.. ఈ ఏడాది 86.31 శాతం అర్హత సాధించారు. ఫలితాలను విడుదల చేసిన అనంతరం విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఎంసెట్ పరీక్షల నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సి వచ్చిందన్నారు. ఫలితాలను అనుకున్న సమయానికి అందించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. అలాగే ఎంసెట్-2023లో అర్హత సాధించిన వారందరికీ శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.ఎవరికైనా తాము అనుకున్న మేరకుర్యాంక్‌లు రాకపోయినాఓటమి గెలుపుకు ≫2



## ప్రధాని మోడీ సర్కార్‌కు 9యేళ్లు

**దేశవ్యాప్తంగా సంబురాలకు బిజెపి పిలుపు**

**న్యూఢిల్లీ, మే 25:** దేశ ప్రధానిగా నరేంద్రమోడీ ప్రమాణం చేసి శుక్రవారం నాటికి తొమ్మిదేళ్లు. 2014 మే 26న ప్రధానమంత్రి పదవి చేపట్టిన మోడీ, 2019లో మే 30న రెండోసారి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నేపథ్యంలో బిజెపి దేశవ్యాప్తంగా సంబరాలకు ఏర్పాట్లు చేసింది. ఇక ≫2

# కలెక్టర్లకు 105 కోట్లు

**దశాబ్ది ఉత్సవాల కోసం నిధులు విడుదల**

**అమరుల త్యాగాలు స్మరిస్తూ ఘనంగా నిర్వహణ**

**వేడుకల కార్యాచరణపై సిఎం కెసిఆర్ సమీక్ష**

**గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు చేపట్టే కార్యక్రమాలు కలెక్టర్లకు వివరించిన సిఎం**

**21 రోజులు జరిగే కార్యక్రమాలను విడియోరికార్డు చేసి భద్రపరచాలని ఆదేశం**



గురువారం సచివాలయంలో మంత్రులు, కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన సిఎం కెసిఆర్. చిత్రంలో సిఎస్ శాంతికుమారి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే25:** పోరాటాలు, త్యాగాలతో ప్రజాస్వామ్య పంథాలో సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో,పదేళ్లకు చేరుకున్న ప్రగతి ప్రస్థానాన్ని తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అమరుల త్యాగాలు స్మరిస్తూ,ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఘనంగా జరపాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జూన్ 2 నుంచి మూడువారాల పాటు సాగే ఈ ఉత్సవాలు తెలంగాణ ఘనకీర్తిని చాటి చెప్పేలా... పండుగ వాతావరణంలో జరుపాలని సిఎం అన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖర్చుల నిమిత్తం కలెక్టర్లకు రూ.105 కోట్ల నిధులు విడుదల చేయాల్సిందిగా ఆర్థిక శాఖను సిఎం కెసిఆర్ ఆదేశించారు. గురువారం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ తెలంగాణ సచివాలయంలో... తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యాచరణ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేసేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ అధ్యక్షతన కలెక్టర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ హరితహారం సాధించిన విజయాలను సిఎం కెసిఆర్ వివరించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వరి పంట నాట్లను ఇప్పుడు అనుసరిస్తున్న ధోరణిలో కాకుండా ముందస్తుగా సకాలంలో నాటు వేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి సిఎం వివరించారు. అదే సందర్భంలో గిరిజనులకు పోడు పట్టాల పంపిణీ గురించి సిఎం ప్రకటించారు. దశాబ్ది ఉత్సవాల నిర్వహణ ≫2



## సిబిఐ డైరెక్టర్‌గా ప్రవీణ్‌సూద్ బాధ్యతల స్వీకారం

**న్యూఢిల్లీ, మే 25:** సిబిఐ డైరెక్టర్‌గా పంజాబ్ డిజిపి ప్రవీణ్‌సూద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత డైరెక్టర్ జైస్వాల్ తర్వాత ప్రవీణ్‌సూద్ అత్యంత సీనియర్ ఐపిఎస్ అధికారిఅని తేల్చారు.1986 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయినప్రవీణ్ గుజరాత్ డిజిపిగా కూడా పనిచేసారు. ప్రస్తుత డైరెక్టర్ సుభోద్‌కుమార్ జైస్వాల్‌నుంచి ప్రవీణ్ బాధ్యతలు స్వీకరించారు. కర్నాటక కేడర్ ఐపిఎస్ అధికారి అయిన ప్రవీణ్ ఆ రాష్ట్ర డిజిపిగా పనిచేసారు. ప్రధానిమోడీ అధ్యక్షతన ఉన్న అత్యున్నత కమిటీ ప్రవీణ్‌సూద్ నియామకాన్ని ఆమోదించింది. సుప్రీంకోర్టు సిజె డివై చంద్రచూడ్, ప్రతిపక్ష నేత అధిర్‌రంజన్‌చౌదరిలతోకూడిన కమిటీ సూద్‌ను ఎంపిక చేసింది. ≫2

## అనుమతులు లేకుండా 'ఆవులపల్లి' నిర్మాణం

**ఎపి ప్రభుత్వంపై తెలంగాణ అధికారుల ఫిర్యాదు**

**కృష్ణానది యాజమాన్య బోర్డుకు తెలంగాణ ఇఎన్సీ లేఖ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే25:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు ఫిర్యాదు చేసింది. అనుమతులు లేకుండా చిత్తూరు జిల్లాలో ఆవులపల్లి రిజర్వాయర్‌ను ఆంధ్రప్రదేశ్ నిర్మిస్తున్నదని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ మేరకు కృష్ణా నదీయాజమాన్య బోర్డు ఛైర్మన్‌కు తెలంగాణ నీటిపారుదల శాఖ ఈఎన్సీ మురళీధర్ లేఖ రాశారు. ఎన్జీటీ స్టే ≫2

# బిఆర్ఎస్‌ది కుటుంబ పాలన

**ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేస్తే ఆంధ్రాలోనూ నష్టపోయాం: హిమాచల్ సిఎం సుఖ్వీందర్‌సింగ్**

**తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే**

**నెట్టెంపాడు, జూరాల, భీమా, కల్వకుర్తి ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలో ప్రారంభించాం: పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి**

**ధరణిని అంతం చేస్తాం: సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క**

**మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని పీపుల్స్‌మార్చ్ పాదయాత్ర బహిరంగ సభ విజయవంతం**




గురువారం జడ్చర్ల బహిరంగసభలో హిమాచల్ సిఎం సుఖ్వీందర్‌సింగ్, రేవంత్‌రెడ్డి, మల్లు భట్టివిక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వీహెచ్, థాకరే తదితరులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే25, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల పోరాటాన్ని గుర్తించి కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు ఇవ్వడం వల్లే తాము ఆంధ్రాలోనూ నష్టపోయామని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి స్విందర్‌సింగ్ అన్నారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మున్సిపాలిటీ కేంద్రానికి చేరుకున్న సందర్భంగా స్థానిక డా.బీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అనిరుధ్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో హిమాచల్ స్విందర్‌సింగ్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి రాజ్యకాంక్ష లేదన్నారు. ప్రధాని అయ్యే అవకాశం ఉన్నా కాలేదన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. దేశంలో అవినీతి వ్యతిరేఖంగా రాహుల్ గాంధీ జోడో యాత్ర చేపట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్‌లో ఒకే కుటుంబంలో ఇద్దరు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ఉగ్రవాదులకు బలయ్యారని గుర్తుచేశారు. విలాసవంతమైన జీవనం, సంపాదన కోసం కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరుకోదన్నారు. అనంతరం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే జనవరిలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ హాత్ సే హాత్ జోడో యాత్ర సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే ఆదేశాలు రాహుల్ గాంధీ సందేశాన్ని తీసుకొని, మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర చేపట్టి నేటికి 800 కిలోమీటర్లు పూర్తి కావడం అభినందనీయమన్నారు. తెలంగాణ వస్తే మొదట పాలమూరు అభివృద్ధి చెందాలి..పాలమూరు బాగుకోసమైనా తెలంగాణ రావాలని ఆనాడు అని తెలంగాణ వచ్చాక పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయలదని ప్రశ్నించారు. వలసలు, ఆత్మహత్యలు ఆగలని, నిరుద్యోగం పోవాలని, మన నిధులు మనకు కావాలని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నేడునిరుద్యోగులు ఆటోలు ≫2

## గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్షపై స్టేకు హైకోర్టు నిరాకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే25:** రాష్ట్రంలో జూన్ 11న జరగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలను వాయిదా వేయాలంటూ 36 మంది అభ్యర్థులు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. జస్టిస్ పుల్లా కార్తీక్ ఈ పిటీషన్లపై గురువారం విచారణ జరపగా... వివిధ పరీక్షల మధ్య వ్యవధి నిబంధన పాటించట్లేదని పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. వాదనలు విన్న హైకోర్టు... వివరణ ఇవ్వాలని టిఎస్‌పిఎస్సీ ఛైర్మన్, కార్యదర్శికి నోటీసులు ఇచ్చింది. కౌంటర్లు దాఖలు చేయాలని హోం శాఖ కార్యదర్శి,సిట్‌ను ఆదేశించింది. ఈ మేరకు స్టే నిరాకరిస్తూ... విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. అంతకు ముందు ఇదే పిటీషన్‌పై వెకేషన్ కోర్టులో విచారణ జరిగింది. విచారణ జరిపిన జస్టిస్ కె.లక్ష్మణ్... తన కుమార్తె కూడా గ్రూప్1 పరీక్ష రాస్తున్నందున పిటీషన్‌ను ≫2

## అవినాష్‌రెడ్డి బెయిల్‌పై విచారణ నేటికి వాయిదా



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే25:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్‌పై విచారణ శుక్రవారం నాటికి వాయిదా పడింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ హైకోర్టు గురువారం విచారణ జరిపింది. విచారణలో భాగంగా విచారణకు ఎంత సమయం పడుతుందని న్యాయమూర్తి జస్టిస్ ఎం.లక్ష్మణ్ ప్రశ్నించగా.. దానికి గంట సమయం పడుతుందని న్యాయవాదులు తెలిపారు. దీంతో శుక్రవారం ఉదయం 10-30 గంటలకు వాదనలు వింటామని జస్టిస్ తెలియజేస్తూ తదుపరి విచారణను శుక్రవారం నాటికి వాయిదా వేశారు. వివేకానందరెడ్డి హత్య కేసులో అవినాశ్‌రెడ్డి ముందస్తు బెయిల్‌పై విచారణ కోర్టు సమయం ముగిసే సమయంలో ముందుకు వచ్చింది. దీంతో వాదనలకు ఎంత సమయం పడుతుందని పిటీషనర్‌తో పాటు సిబిఐ,కేసులో ఇంప్లీడ్ అయిన సునీత తరఫు న్యాయవాదులను న్యాయమూర్తి ప్రశ్నించారు. దీంతో వాదనలకు గంట సమయం పడుతుందని సిబిఐ తరఫు న్యాయవాది తెలుపగా పిటీషనర్ వాదనలను బట్టి తమకు సమయం పడుతుందని సునీత తరఫు న్యాయవాది చెప్పారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం పదిన్నరకు విచారణ జరపుతామని న్యాయమూర్తి ప్రకటించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను దృష్టిలో పెట్టుకుని శుక్రవారం ప్రత్యేకంగా ఈ ఒక్క కేసే విచారణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

## 1.50 కోట్ల ఎకరాల్లో సాగు



**దాదాపు 60 లక్షల ఎకరాల్లో వరి**

**10 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు**

**వ్యవసాయ శాఖ వానాకాలం ప్రణాళిక**

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** తెలంగాణలో వచ్చే నెల ప్రారంభం కాబోతున్న వానాకాలంలో 1 కోటి 40 లక్షల ఎకరాల్లో సాగు చేయాలని వ్యవసాయశాఖ నిర్ణయించింది. అలాగే మరో 10 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు కలిపి మొత్తం 1 కోటి 50 లక్షల ఎకరాల్లో వానాకాలం పంటలు పండించాలని లక్ష్యంగా కలిగి ఉంది. అకాల వర్షాలతో లక్షలాది ఎకరాలు పంటకు నష్టం వాటిల్లు తున్న నేపథ్యంలో దాని నుండి కావాడేందుకు వానాకాలం, యాసంగి సీజన్ల సాగునుముందుకు జరపాలని నిశ్చియించింది. అంతేకాకుండా ఇందుకు అనుగుణంగా తక్కువ కాలపరిమితి కలిగిన విత్తనాలు ముఖ్యంగా అకాల వర్షాలు, వడగండ్ల వానలను తట్టుకునే రకాలను రైతులకు సరఫరా చేయనుంది. ఎక్కువ పంట కాలం రకాలను ప్రోత్సహించకూడదని ప్రతిపాదించింది. మొత్తంగా వానాకాలం సీజనులో తలపెట్టిన 1 కోటి 40 లక్షల ఎకరాల్లో అత్యధికంగా 60 లక్షల ఎకరాల్లో వరి పటను సాగు చేయాలనే లక్ష్యంగా కలిగి ఉంది. రెండో అతి పెద్ద పంటగా 55 లక్షల ఎకరాల్లో పత్తిని పండించనున్నారు. ఈ మేరకు వ్యవసాయశాఖ వానాకాలం సాగుప్రణాళికను రూపొందించింది. మిగిలిన విస్తీర్ణంలో మొక్కజొన్న 8 లక్షల ఎకరాలు, కంది 8 లక్షల ఎకరాలు, సోయాబీన్ 5 లక్షల ఎకరాలు, పెసర లక్ష ఎకరాలు, మినుములు 50 వేల ఎకరాల్లో సాగు చేయాలని ప్రతిపాఇంచింది. ఉద్యాన పంటలను మినహాయించి 1.40 కోట్ల ఎకరాల్లో సాగు చేసే వరి, మొక్కజొన్న, పప్పు ధాన్యాలు, నూనె గింజలు వంటి ఆహార, వాణిజ్య పంటలు నిమిత్తం 18.47 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం అవుతాయని వ్యవసాయశాఖ అంచనా వేసింది. అయితే ప్రస్తుతం 1 కోటి 82 లక్షల ఎకరాలకు ≫7

## పొంగులేటి, జూపల్లితో ఈటల చర్చలు

**బిజెపిలో చేరాలని ఆహ్వానం**

**హైదరాబాద్, మే 25 ప్రభాతవార్త:** నగర శివారులోని ఓ ఫార్మ్‌హౌస్‌లో ప్రముఖ రాజకీయ నేతలు భేటీ అయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ ఎంపీ,బిఆర్ఎస్ బహిష్కృత నేత పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మరో బహిష్కృత నేత జూపల్లి కృష్ణారావు బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చర్చలు జరిపారు. నాలుగు గంటలకు పైగా భేటీ అయ్యారు. గన్‌మెన్‌లు, వ్యక్తిగత సిబ్బంది లేకుండానే నేతలు భేటీ కావడం చర్చనీయాంశంగా మారింది. పార్టీ బలోపేతంతో పాటు, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు బిజెపి సన్నాహాలు ముమ్మరం చేస్తుంది. అందులో భాగంగానే వీరితో ఈటల భేటీ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలో కీలక నేతలు పార్టీలోకి ఆహ్వానించేందుకు ఈటల రాజేందర్ దృష్టిసారించారు. అందులో ≫2

# తొమ్మిదేళ్లు

ప్రధానమంత్రులంతా మన దేశానికి స్వాతంత్ర్యంరాకముందు జన్మించిన వారే. ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా చేసి, ప్రధానిగానూ సేవలందించిన లీడర్ మోడీ ఒక్కరే! ఎమర్జెన్సీ సమయంలో అరెస్టును తప్పించుకోవడానికి, అరెస్టయిన అగ్రనేతలకు సమాచారం అందించడానికి మోడీ సిక్కు యువకుడిలా వేషం ధరించి పోలీసులను బోల్తా కొట్టించారు. చిన్నతనంఒల మోడీ టీ అమ్మారని చాలామందికి తెలిసిందే. రైల్వే స్టేషన్‌లోని టీస్టాల్‌లో తండ్రికి ఆయన సాయం చేసేవారు. ఇంటికి మరమ్మత్తులు చేయించడానికి అవసరమైన డబ్బు కోసం మోడీ నాటకాలలో పాల్గొన్నారు. భారతీయజనతా పార్టీతో జతకట్టడానికి ముందు మోడీ పూర్తిస్థాయి ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారక్‌గా పనిచేశారు. ఎనిమిదేళ్ల వయసులోనే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ గురించి తెలుసుకున్న మోడీ లక్ష్మణ్‌రావు ఇనామ్ దార్‌ను కలుసుకున్నారు. ఆయన మోడీని జూనియర్ క్యాడెట్‌గా చేర్చారు. శాసనసభలో సభ్యత్వం లేకున్నా 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా మోడీ ప్రమాణస్వీకారం చేశారు. దేశంలో రెండోసారి స్పష్టమైన మెజారిటీతో బాధ్యతలు చేపట్టిన ప్రధానులు ఇందిరాగాంధీ, మోడీ ఇద్దరే. ప్రధాని మోడీ పలు పుస్తకాలను ప్రచురించారు. పద్యాలు రాయడమన్నా, ఫొటోగ్రఫీ అన్నా ఆయనకు చాలా ఇష్టం. ఫోర్బ్స్ మ్యాగజైన్ జాబితాలో 2018లో అత్యంత శక్తిమంతమైన వ్యక్తిగా ప్రధాని మోడీ తొమ్మిదో స్థానంలో నిలిచారు.

# ఈటల చర్చలు

భాగంగానే ఇటీవల ఖమ్మంలోని పొంగులేటి నివాసానికి వెళ్లిన బిజెపి ముఖ్యనేతలు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో పాటు జూపల్లి కృష్ణారావుతోనూ సుదీర్ఘ చర్చలు జరిపిన విషయం తెలిసిందే. ఎన్నికలకు ఇంకా సమయం ఉందని, ఏ పార్టీలో చేరాలనేది ఇప్పుడే నిర్ణయం తీసుకోబోమని భేటి అనంతరం పొంగులేటి, జూపల్లి ఆరోజు ప్రకటించారు. కొన్ని రోజుల తరువాత మరోసారి బిజెపి నేతలు భేటి కావడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. గురువారంనాడు ఈటలతో భేటీ సందర్భంగా బిఆర్‌ఎస్‌ను ఓడించడమే తమ లక్ష్యమని, అందుకు అనుగుణంగా తమ నిర్ణయాలు ఉంటాయని వారు స్పష్టం చేసినట్లు తెలిసింది.



గురువారం సచివాలయంలో కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన సిఎం కెసిఆర్. చిత్రంలో మంత్రులు హరీష్, సబిత, ఎర్రబెల్లి, జగదీశ్‌రెడ్డి, ఇంద్రకరణ్, సిఎస్ శాంతికుమారి తదితరులు

# కలెక్టర్లకు 105 కోట్లు

ప్రధాన ఉద్దేశ్యంగా... ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ఏర్పడే నాటికి వున్న పరిస్థితులను పదేండ్లకు చేరుకున్న స్వరాష్ట్ర పరిపాలనలో సాధించిన గుణాత్మక అభివృద్ధిని సిఎం కెసిఆర్ రంగాల వారిగా వివరించారు. ఏ రోజుకారోజుగా రోజువారీ కార్యక్రమాలను వివరించిన ముఖ్యమంత్రి ఆయా రోజు చేపట్టే శాఖలు, అవి సాధించిన అభివృద్ధిని వివరిస్తూ.. అందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన ప్రజా సంక్షేమ కోణాన్ని తాత్విక ధోరణి దాని వెనకున్న దార్శనికతను కలెక్టర్లకు సిఎం కెసిఆర్ అర్థం చేయించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు జూన్ 2 నుంచి 22 వరకు ఏ రోజున ఏ కార్యక్రమం చేపట్టాలో కలెక్టర్లకు సిఎం వివరించారు. ఈ మూడు వారాల ఉత్సవాల విశిష్టతను, ప్రాముఖ్యత ప్రాశస్త్యాన్ని వివరించారు. గ్రామాలు, నియోజకవర్గాలు, జిల్లాల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, క్షేత్ర స్థాయిలో వాటి నిర్వహణ గురించి సిఎం కెసిఆర్ సమావేశంలో అంశాలవారీగా లోతుగా విశదీకరించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్లకు సిఎం కెసిఆర్ దిశానిర్దేశం చేశారు. 21 రోజుల పాటు జరిగే దశాబ్ది ఉత్సవాలను జిల్లాల వారీగా వీడియో రికార్డు చేసి భద్రపరచాలని సిఎం కలెక్టర్లను ఆదేశించారు. ఇదే సందర్భంలో నియోజకవర్గాల వారీ, జిల్లాల వారీగా జరిగిన అభివృద్ధిని తెలిపే.. పదేండ్ల ప్రగతి నివేదిక.. పుస్తకాలను ముద్రించి అందజేయాలన్నారు. ఇప్పటికే నిర్ణయించిన మేరకు ఆయా రంగాల్లో సాధించిన అభివృద్ధిని డాక్యుమెంటరీలు రూపొందుతున్నా యని వాటిని ఈ ఉత్సవాల సందర్భంగా ప్రదర్శించాలని సిఎంమ కెసిఆర్ ఆదేశించారు. పదేండ్లకు చేరుకున్న ప్రగతి ప్రస్థానంలో ఆదర్శంగా నిలిచిన ఆయా శాఖలకు సిఎం అభినందనలు తెలిపారు. వ్యవసాయం, విద్యుత్ సాగునీరు ఆర్ అండ్ బి తదితర శాఖల మంత్రులను అధికారులను సిఎం అభినందించగా సమావేశం చప్పట్లతో హర్షం వ్యక్తం చేసింది.కాగా... సిఎం కెసిఆర్ ఆదేశాలను అనుసరించి ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ సాధించిన అభివృద్ధిని దేశం నలుదిక్కులా కనిపించేలా తెలంగాణ గరిమ ప్రస్ఫుటించేలా చాటేందుకు,పండుగ వాతావరణంలోదశాబ్ది ఉత్సవాలను నిర్వహించేందుకు తాము ఈ మూడు వారాలు కృషి చేస్తామని కలెక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ముఖ్యమంత్రి సలహాదారులు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,సిఎంఓ కార్యదర్శులు,జిల్లా కలెక్టర్లు,జిల్లా ఎస్పీలు, డిజిపి,పోలీసు,ప్రభుత్వ ఉన్నతాధికారులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# పరీక్షపై స్టేకు హైకోర్టు నిరాకరణ

విచారించలేనని తెలిపారు. మధ్యాహ్నం మరో బెంచ్‌కు పంపిస్తానని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే మధ్యాహ్నం విచారణ జరిపిన జస్టిస్ పుల్లా కార్తీక్... పరీక్షపై స్టే ఇచ్చేందుకు నిరాకరించారు.

గత సంవత్సరం అక్టోబర్ నెలలో టిఎస్‌పిఎస్సీ గ్రూప్1 ప్రిలిమ్స్‌ను నిర్వహించింది. ప్రిలిమ్స్ రాసిన అభ్యర్థులంతా మెయిన్స్ పరీక్షల కోసం సన్నద్ధమవుతుండగా... మార్చి నెలలో ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో గ్రూప్1 ప్రిలిమ్స్ సహా పలు పరీక్షలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రద్దు చేసింది. మరికొన్ని పరీక్షలను వాయిదా వేసింది. తాజాగా గ్రూప్1 పరీక్షను జూన్ 11న నిర్వహించేందుకు నిర్ణయించింది.

**మరో 2 నెలలు వాయిదా వేయాలి...**

ఈ క్రమంలోనే గ్రూప్1 పరీక్షలను కనీసం మరో 2 నెలలు వాయిదా వేయాలని కోరుతూ 36 మంది అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. సాధారణంగా టిఎస్‌పిఎస్సీ చట్టం ప్రకారం గ్రూప్1,గ్రూప్2,గ్రూప్3,గ్రూప్4 పరీక్షల మధ్య తగినంత విరామం ఉండేలా నిర్వహించాల్సి ఉందని, ఈ మేరకు ఈనెల 11న టిఎస్‌పిఎస్సీకి ఇచ్చిన వినతి పత్రాన్ని పరిగణనలోకి తీసుకుని తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఆ నిబంధనకు విరుద్ధంగా టిఎస్‌పిఎస్సీ వ్యవహరిస్తోందని పిటీషనర్లు వాదించారు. పరీక్షను వాయిదా వేయాలని కమిషన్ చైర్మన్, కార్యదర్శికి వినతి పత్రాలు ఇచ్చినా స్పందించడం లేదని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పరీక్షను వాయిదా వేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ప్రిలిమ్స్ నిర్వహణపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ క్రమంలోనే విచారణ చేపట్టిన రాష్ట్ర హైకోర్టు.., గ్రూప్1 పరీక్షల నిర్వహణపై స్టేకు నిరాకరించింది.

# తెలంగాణ ఎంసెట్‌లో ఏపి విద్యార్థుల హవా

తొలిమెట్టుగా భావించి మంచి భవిష్యత్‌ను అందిపుచ్చుకోవాలని మంత్రి సబిత విద్యార్థులకు సూచించారు. రెండు రోజుల క్రితయం యూనియన్ పబ్లిక్ సర్వీస్(యూపీఎస్‌సీ) విడుదల చేసిన సివిల్స్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కూడా మంత్రి ఈ సందర్భంగా అభినందనలు.. శుభాకాంక్షలు తెలిపారు. రెండు, మూడు రోజుల్లో సమావేశం ఏర్పాటు చేసి ఎంసెట్ కౌన్స తేదిలను ప్రకటించాలని మంత్రి సబిత అధికారులను ఆదేశించారు. జూన్ 10 నుంచి 15 మధ్యలో కౌన్సిలింగ్‌ను ప్రారంభించే అవకాశం ఉంది. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించిన అధికారులకు, సహకరించిన వివిధ శాఖలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఎంసెట్-2023 పరీక్షలకు తెలంగాణతోపాటూ ఆంధ్రప్రదేశ్‌లోనూ 23 జోన్లను ఎంపిక చేసినట్టు చెప్పారు. పరీక్షలను మే 10 నుంచి 14 వరకు నిర్వహించారు. తెలంగాణలో 104 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఏపీలో 33 కేంద్రాలను ఎంపిక చేశారు. ఎంసెట్ ఫలితాల్లో మొదటి 10 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు.. అలాగే అర్హత సాధించిన విద్యార్థులకు మంత్రి సబిత శుభాకాంక్షలు తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థులు మంచి కోర్సులను ఎంపిక చేసుకొని మంచి భవిష్యత్‌ను పొందాలని ఆకాంక్షించారు. ఎంసెట్ ఇంజనీరింగ్‌కు 2,05,351 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1,95,275 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారిలో 1,56,879 మంది అర్హత సాధించారు. పరీక్షకు హాజరైన వారిలో 80.33 శాతం మంది అర్హత సాధించారు. అలాగే అగ్రికల్చర్, ఫార్మసీలో 1,15,332 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 1,01,544 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారిలో 91,935 మంది అర్హత సాధించారు. పరీక్షకు హాజరైన వారిలో 86.31 శాతం మంది అర్హత సాధించారు.

**ఇంజనీరింగ్ టాప్-5 ర్యాంకుల వారి వివరాలు..**

సనపాల అనిరుధ్ (విశాఖపట్నం) 158.89. ఎక్కంటి ఫణి వెంకటమణీందర్‌రెడ్డి (గుంటూరు) 158.59. చల్లా ఉమేష్ వరుణ్ (కృష్ణా) 156.94, అభినీత్ మాజెట్టి (రంగారెడ్డి) 156.58, పొన్నతోట ప్రమోద్‌కుమార్‌రెడ్డి (అనంతపూర్) 156.01.

**అగ్రికల్చర్, ఫార్మసీ టాప్-5 ర్యాంకుల వారి వివరాలు..**

బూరుగుపల్లి సత్యరాజ జశ్వంత్ (తూర్పుగోదావరి) 155.00, నాసిక వెంకట్‌తేజ (ప్రకాశం) 154.60, సఫల లక్ష్మి పసుపులేటి (రంగారెడ్డి) 154.52, దుర్గెంపూడి కార్తికేయరెడ్డి (గుంటూరు) 153.57, బోరా రాజేంద్ర నాయుడు (శ్రీకాకుళం) 152.63.



గురువారం జడ్చర్ల కాంగ్రెస్ బహిరంగసభకు హాజరైన ప్రజలు

# బిఆర్‌ఎస్‌ది కుటుంబ పాలన

నడుపుతున్నారని ఆవేదన వ్యక్త చేశారు. తన మీద 130 కేసులు పెట్టించినా భయపడలేదని పేర్కొన్నారు. ఉమ్మడి పాలమూరుల జిల్లాలోని 14 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ సీట్లు గెలిపించి మీ బిడ్డను ఆశీర్వదించాలని కోరారు. తాము అధికారంలోకి వస్తే బోయలను ఎస్టీల్లో చేర్చుతామని..పాలమూరు, నారాయణపేట- కొడంగల్ ప్రాజెక్టులు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది పూర్తి చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామాల్లో తాము ఓట్లడగమని, డబుల్ బెడ్రూం ఇల్లు లేని గ్రామాల్లో బీఆర్‌ఎస్ నేతలు ఓట్లు అడగొద్దని సవాల్ విసిరారు. ఆరోగ్య శ్రీ పునరుద్ధరించి రూ.5లక్షల పేదలకు ఉచిత వైద్యం, రూ.500 సిలిండర్, పేదలకు ఇల్లు కట్టుకోవడానికి రూ.5లక్షలు అందజేస్తామన్నారు. అంతకముందు మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ..ఆదిలాబాద్ నుంచి ప్రారంభించిన పాదయాత్ర జడ్చర్ల వరకు చేరుకున్నదన్నారు. ఎన్నికల కోసం, రాజకీయాల కోసం పాదయాత్ర నిర్వహించడం లేదని, మార్పు కోసం, రాహుల్ గాంధీ సందేశాలను గ్రామాలకు తీసుకు వెళ్లేందుకు చేపట్టినట్లు చెప్పారు. రాహుల్ గాంధీపై తప్పుడు కేసు పెట్టి, మాట్లాడే హక్కు లేకుండా, కేసులు, అరెస్టులు, చేస్తూ అప్రజాస్వామ్య ధోరణలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వెళ్తుందన్నారు. అందుకే కర్ణాటకలో కాంగ్రెస్‌ను చేరదీసి బీజేపీని రాష్ట్రం నుంచి ఖాళీ చేయించారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ హయాంలో పేదలకు పంచిన 24లక్షల ఎకరాల భూమని ధరణి పేరుతో కేసీఆర్ ప్రభుత్వ లాక్కుంటుదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బియ్యంతోపాటు నిత్యావసర సరుకులు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఎల్‌కేజీ టు పీజీ ఉచిత నిర్బధ విద్య అందజేస్తామని, 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, ఉద్యోగం వచ్చే వరకు 4వేల నిరుద్యోగ భృతి..మహిళలకు వడ్డీలేని రుణాలు ఇస్తామన్నారు. అనంతరం సభ విజయవంతానికి కృషి చేసిన జీఎంఆర్, అనిరుధ్‌రెడ్డిని వక్తలు అభినందించారు. అనంతరం ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ ఇన్‌చార్జి మాణిక్‌రావు థాక్రే మాట్లాడుతూ త్వరలోనే భట్టి,రేవంత్‌తో కలిసి బస్సు యాత్ర నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, ఎంపీ కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శులు వంశీచంద్‌రెడ్డి, సంపత్‌కుమార్, ఒబేదుల్లా కొత్వాల్, యుత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులుమల్లు రవి, ఎర్రశేఖర్, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా 'ఆవులపల్లి' నిర్మాణం

ఇచ్చి... జరిమానా విధించినప్పటికీ పనులు కొనసాగిస్తున్నారని ఆయన బోర్డు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని,రిజర్వాయర్ పనులు చేపట్టకుండా ఏపీని నిలువరించాలని కృష్ణా బోర్డును కోరారు. ఇదిలా ఉండగా, ఉమ్మడి జలాశయాల నీటి వాటాకు సంబంధించి రెండు నెలల క్రితం సైతం నీటిపారుదల శాఖ ఈఎన్సీ కెఆర్ఎంబీకి లేఖ రాశారు. ఉమ్మడి జలాశాయాల నుంచి ఏపీ ప్రభుత్వం ఇప్పటికే వాటాకు మించి నీటిని వాడుకుందని, ఇక నుంచి నీటిని వాడుకోకుండా చూడాలని ఆయన కోరారు. ప్రస్తుత సంవత్సరంలో ఫిబ్రవరి నెల చివరి వరకు ఆంధ్రప్రదేశ్ 673 టిఎంసీల కృష్ణా జలాలను ఉపయోగించుకుంటే తెలంగాణ కేవలం 211 టిఎంసీలను మాత్రమే వినియోగించుకుందని లేఖలో తెలిపారు. 971 టిఎంసీల్లో 74శాతానికి పైగా వాడుకుందని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం తన వాటాకు మించి 32 టిఎంసీలను అధికంగా వినియోగించుకుందని, ఉమ్మడి జలాశయాలైన శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో ఇంకా కేవలం 76 టిఎంసీల నీరు మాత్రమే ఉందని ఫిర్యాదు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణకు నష్టం జరిగే అవకాశం ఇక నుంచి ఏపీ ప్రభుత్వం నీటిని వినియోగించకుండా చూడాలని బోర్డును కోరారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:25/05/23

DAY - SINGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 532985
2nd Prize Rs.7000/- 79055
3rd Prize Rs.3500/-
28469 46616 65091 68681 71521
73813 81878 86666 93209 93463
4th Prize Rs.200/-
1633 2815 3611 4225 5190 6263 8131
8396 9480 9662
5th Prize Rs.100/-
2225 4285 6400 6479 6521 7214 7258
8862 9122 9864
6th Prize Rs.50/-
0078 1018 2636 3911 5252 6852 8925
0085 1250 2648 4069 5416 7196 9069
0133 1390 2701 4097 5453 7331 9126
0286 1408 2736 4122 5462 7371 9211
0522 1418 2790 4395 5476 7743 9258
0523 1665 2959 4468 5479 7957 9325
0535 1923 3017 4519 5483 8022 9403
0542 1940 3027 4605 5628 8277 9501
0580 1941 3053 4607 5924 8324 9553
0584 2010 3080 4807 6155 8368 9671
0672 2032 3670 4812 6264 8557
0711 2145 3819 4902 6331 8863
0773 2452 3848 5130 6343 8879
0798 2489 3894 5133 6685 8885
0905 2493 3906 5229 6775 8912

DAY - KUIL SERIES Dr No:188
1st Prize Rs.100000/- 229134
2nd Prize Rs.7000/- 72333
3rd Prize Rs.3500/-
07881 13748 19531 42578 43011
57637 65862 75950 78617 78644
4th Prize Rs.200/-
0344 3412 3423 3511 4028 4622 5715
8043 9566 9958
5th Prize Rs.100/-
1059 1316 2403 3898 4834 5868 6190
6472 9742 9875
6th Prize Rs.50/-
0312 2353 3933 5286 6304 7802 8816
0388 2378 4238 5287 6323 7861 8900
0735 2494 4502 5359 6411 7907 9026
0890 2520 4575 5440 6635 7912 9331
0949 2575 4594 5451 6648 7996 9511
1035 2586 4629 5494 6767 8129 9545
1189 2590 4690 5576 6827 8155 9608
1254 2601 4762 5627 7129 8162 9618
1310 2854 4791 5729 7138 8255 9971
1715 2949 4850 5918 7227 8287 9985
1812 3052 4874 6031 7240 8396
1825 3060 4941 6106 7242 8488
1852 3866 4978 6120 7424 8552
1974 3888 5110 6247 7624 8618
2086 3932 5145 6265 7631 8629

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:25/05/23

DAY - ROSA SERIES Dr No:188
1st Prize Rs.100000/- 378763
2nd Prize Rs.7000/- 41246
3rd Prize Rs.3500/-
01630 11873 18314 31230 36443
49816 52204 53462 62835 98098
4th Prize Rs.200/-
2330 3177 6010 6632 6864 7356 7728
8637 9135 9969
5th Prize Rs.100/-
0752 2279 2677 2792 4530 5910 6607
7322 7607 9295
6th Prize Rs.50/-
0062 2158 3382 5350 6800 8356 9292
0163 2233 3418 5441 6856 8456 9305
0234 2427 4080 6004 7198 8504 9357
0389 2437 4221 6026 7410 8620 9401
0567 2536 4416 6063 7447 8666 9538
0600 2545 4468 6093 7626 8675 9636
0740 2590 4580 6132 7723 8831 9681
0841 2640 4586 6156 7805 8852 9850
0896 2753 4695 6308 7854 8863 9910
1290 2805 4717 6641 7916 8868 9990
1386 2918 4833 6644 7932 8917
1641 2968 5070 6658 8063 8958
1736 3216 5175 6683 8161 9077
1850 3248 5180 6717 8195 9092
1857 3257 5234 6737 8221 9101

DAY - DEAR SERIES Dr No:188
1st Prize Rs.100000/- 974926
2nd Prize Rs.7000/- 56031
3rd Prize Rs.3500/-
00228 22645 32724 47134 63209
70235 74563 75575 79817 87377
4th Prize Rs.200/-
0052 1163 3638 3729 5376 5680 6925
7909 8296 9712
5th Prize Rs.100/-
1223 2475 3302 4993 5173 5535 5754
6345 6633 9043
6th Prize Rs.50/-
0179 2215 3494 5209 6195 8458 9422
0421 2277 3631 5411 6450 8487 9446
0622 2451 3709 5545 6721 8549 9464
0687 2457 3800 5618 6827 8608 9478
0871 2463 3829 5619 7006 8609 9481
0975 2578 3990 5644 7047 8721 9521
1197 2628 4123 5709 7077 8782 9642
1270 2700 4507 5799 7442 8797 9914
1430 2984 4614 5820 7464 8873 9960
1511 3133 4669 5876 7499 8885 9967
1839 3143 4765 5955 7559 8941
1891 3205 4809 6011 8252 9201
2175 3269 4825 6015 8269 9310
2191 3310 4972 6026 8346 9338
2202 3420 5114 6119 8446 9378

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:25/05/23

DAY - THANGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 686271
2nd Prize Rs.7000/- 32232
3rd Prize Rs.3500/-
11829 21909 25362 33858 40380
48530 49475 56852 68137 89902
4th Prize Rs.200/-
0807 1472 2012 2297 3535 4486 4632
5730 7314 9688
5th Prize Rs.100/-
0586 1363 1391 1794 3127 4563 4842
4994 7863 9588
6th Prize Rs.50/-
0051 1923 3201 4163 5954 6975 8897
0615 1944 3325 4235 5973 6983 9173
0638 2080 3488 4275 5976 7199 9268
0695 2104 3502 4404 5984 7204 9279
0701 2170 3548 4513 6039 7738 9424
0756 2202 3566 4778 6047 7836 9486
0885 2300 3576 4800 6080 7905 9495
1036 2464 3624 4863 6304 8010 9504
1059 2731 3705 4936 6333 8236 9646
1158 2895 3863 4997 6413 8270 9943
1369 2953 3901 5057 6551 8458
1640 2989 3944 5245 6709 8572
1795 3047 3984 5333 6834 8573
1848 3115 4083 5648 6928 8627
1887 3152 4106 5711 6967 8658

DAY - VAIRAM SERIES Dr No:47
1st Prize Rs.50000/- 573390
2nd Prize Rs.7000/- 26399
3rd Prize Rs.3500/-
12959 26972 31979 36085 56288
67130 68511 75976 77651 85149
4th Prize Rs.200/-
0337 1965 1994 3580 5732 6204 6381
6767 8556 9076
5th Prize Rs.100/-
0046 0670 1223 1942 2194 3360 3529
4523 5743 8713
6th Prize Rs.50/-
0196 1996 3632 4940 6188 7360 8858
0253 2089 3650 5125 6335 7694 9069
0555 2162 3712 5131 6457 7777 9093
0568 2305 3743 5171 6459 7781 9183
0630 2377 3771 5382 6562 7960 9198
0637 2433 3840 5393 6619 7987 9242
0753 2528 4036 5452 6752 7996 9297
0768 2663 4127 5526 6832 8092 9343
0974 2869 4165 5774 6836 8144 9780
1204 3222 4283 5855 6870 8250 9955
1281 3296 4290 5935 6881 8326
1323 3333 4319 5965 6919 8469
1387 3448 4353 6041 6983 8483
1574 3540 4356 6072 7186 8523
1935 3567 4927 6163 7287 8650

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:25/05/23

DAY - NALLANERAM SERIES Dr No:188
1st Prize Rs.50000/- 148875
2nd Prize Rs.7000/- 48538
3rd Prize Rs.3500/-
31017 46682 64488 70358 71062
89491 91699 91700 94227 97560
4th Prize Rs.200/-
0939 1535 2051 4169 5235 6915 7008
8058 8868 9538
5th Prize Rs.100/-
0855 1519 1881 3731 4223 7073 7586
7749 8130 8193
6th Prize Rs.50/-
0039 1596 3065 4796 6164 7414 9069
0114 1704 3092 4876 6179 7421 9097
0125 1725 3173 4943 6187 7570 9115
0183 1880 3236 4976 6382 7825 9118
0187 1887 3350 5218 6461 7905 9221
0314 1917 3369 5306 6473 8072 9375
0318 2142 3570 5466 6588 8151 9643
0515 2276 3586 5542 6813 8239 9648
0894 2323 3633 5579 6900 8363 9653
0981 2363 4004 5612 6921 8379 9720
0994 2441 4005 5676 6947 8533
1136 2481 4100 5788 7072 8692
1172 2493 4246 5980 7133 8717
1214 2526 4594 6037 7188 8823
1221 3013 4630 6088 7212 8846

DAY - MANI SERIES Dr No:47
1st Prize Rs.50000/- 395475
2nd Prize Rs.7000/- 25174
3rd Prize Rs.3500/-
00171 01500 14330 24981 47018
63036 65153 77394 85530 96961
4th Prize Rs.200/-
1356 1776 2007 2535 3222 5448 7098
7314 9411 9749
5th Prize Rs.100/-
2941 3797 4041 4440 5392 6736 7367
8590 8708 9740
6th Prize Rs.50/-
0055 1444 2911 4966 6276 7669 9416
0075 1481 3067 5004 6281 7955 9454
0248 1661 3321 5021 6307 7974 9550
0582 1709 3479 5148 6356 8012 9616
0624 1910 3613 5367 6473 8063 9645
0706 1949 3650 5419 6692 8174 9650
0709 2035 3997 5476 6754 8334 9731
0766 2096 4110 5639 6756 8472 9768
0824 2316 4162 5761 6868 8543 9858
0881 2420 4354 5811 6996 8576 9864
0968 2527 4415 5834 7013 8609
0994 2580 4437 5925 7246 8799
1138 2662 4780 6155 7258 8846
1147 2762 4801 6162 7463 9327
1434 2795 4813 6171 7604 9395

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:25/05/23

DAY - KUMARAN SERIES Dr No:188
1st Prize Rs.50000/- 534803
2nd Prize Rs.7000/- 24635
3rd Prize Rs.3500/-
02300 03492 18456 27769 38721
41286 41727 50787 64381 73339
4th Prize Rs.200/-
1760 2115 2456 4825 5014 5853 7236
7413 8077 9654
5th Prize Rs.100/-
0222 1717 3983 4171 5899 6778 6816
7102 7924 8421
6th Prize Rs.50/-
0070 1434 3054 4124 5801 7390 8846
0234 1454 3081 4216 5848 7449 8849
0280 1539 3174 4265 5939 7479 9095
0292 1576 3181 4272 6013 7484 9141
0364 1654 3187 4363 6112 7887 9187
0496 1685 3188 4375 6137 7920 9273
0538 1967 3213 4403 6177 8001 9351
0693 2064 3416 4697 6584 8073 9566
0823 2106 3472 4753 6820 8270 9600
0826 2286 3729 4999 6909 8348 9623
0970 2360 3753 5017 7098 8354
1130 2623 3782 5325 7110 8706
1173 2645 3940 5401 7135 8764
1202 2704 3949 5620 7293 8828
1402 2922 4011 5759 7316 8845

DAY - VISHNU SERIES Dr No:188
1st Prize Rs.50000/- 938114
2nd Prize Rs.7000/- 48939
3rd Prize Rs.3500/-
00566 07058 15161 37530 41304
42393 50512 60221 81234 93898
4th Prize Rs.200/-
2043 5571 5780 6180 6631 6874 7828
8373 8622 8645
5th Prize Rs.100/-
0416 0758 0790 1390 7143 7683 8312
8371 9641 9722
6th Prize Rs.50/-
0004 1851 3236 4702 6379 7304 8685
0229 2023 3271 4951 6501 7313 8735
0308 2175 3294 5108 6517 7345 8780
0339 2316 3456 5131 6556 7351 9040
0374 2508 3486 5260 6713 7357 9213
0524 2613 3629 5268 6715 7406 9318
0596 2688 3677 5357 6775 7437 9458
0720 2737 3731 5665 6885 7463 9555
1151 2750 3813 5861 6910 7635 9637
1158 2797 3935 5976 6946 7709 9879
1282 2912 4264 6021 7026 7747
1363 2991 4339 6237 7065 7892
1458 3059 4563 6253 7137 7984
1520 3126 4580 6272 7158 8112
1771 3146 4627 6276 7211 8307

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:25/05/23

SWARNALAXMI SERIES Dr No:188
1st Prize Rs.50000/- 321433
2nd Prize Rs.7000/- 76707
3rd Prize Rs.3500/-
19810 21209 32106 32643 43326
54421 65627 76210 87933 98605
4th Prize Rs.200/-
0719 2684 3380 4313 6108 6252 6370
6821 8893 9642
5th Prize Rs.100/-
1755 2585 3312 5306 5948 6553 6718
7194 9260 9347
6th Prize Rs.50/-
0103 1944 3798 5720 7390 8405 9424
0268 2077 3990 5747 7430 8512 9439
0327 2324 4354 5792 7514 8660 9517
0471 2511 4363 5841 7523 8738 9528
0526 2596 4474 5920 7590 8787 9560
0549 2658 4521 5980 7650 8915 9565
0805 2800 4575 6083 7675 8996 9671
1000 2906 4680 6161 7760 9028 9742
1135 2952 4724 6391 7881 9063 9809
1207 2984 4738 6602 7889 9167 9942
1230 3190 4799 6697 7913 9193
1305 3421 5191 7050 8026 9204
1519 3598 5215 7181 8074 9235
1598 3618 5237 7375 8087 9236
1840 3792 5477 7385 8195 9375

DAY - LION SERIES Dr No:47
1st Prize Rs.50000/- 153190
2nd Prize Rs.7000/- 75328
3rd Prize Rs.3500/-
18678 29796 31400 42403 53783
64939 75956 86420 97151 97788
4th Prize Rs.200/-
0393 3176 5649 6559 7248 7688 7953
8932 9280 9302
5th Prize Rs.100/-
0088 1284 1505 2887 3195 4481 5349
6179 6603 8902
6th Prize Rs.50/-
0017 0936 2433 4122 5833 7593 9185
0135 0971 2437 4162 5835 7656 9233
0171 1194 2542 4571 5860 7932 9476
0173 1221 2591 4642 5937 8016 9513
0198 1604 2674 4676 5984 8042 9653
0275 1635 2695 4702 6125 8087 9725
0328 1825 2708 4906 6163 8111 9731
0339 1886 2752 4986 6419 8121 9909
0355 2018 2963 5384 6483 8294 9914
0387 2029 3131 5392 6577 8526 9966
0428 2118 3241 5560 6721 8570
0491 2135 3507 5571 7054 8695
0556 2290 3994 5740 7140 8812
0708 2336 4046 5767 7258 9062
0869 2378 4082 5821 7455 9169

# సిఎం కెసిఆర్ మహారాష్ట్ర నుంచి పోటీ?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే25:** జాతీయ రాజకీయాలే లక్ష్యంగా బిఆర్‌ఎస్ పార్టీ ప్రయత్నాలు సాగిస్తోంది. దేశంలో భారత్ రాష్ట్ర సమితి విస్తరణ కోసం పెద్ద కసరత్తే చేస్తోంది. దీనిలో భాగంగా మహారాష్ట్రలో బిఆర్‌ఎస్ పార్టీ తమ సత్తా చాటాలనుకుంటున్నారు. రైతు ప్రభుత్వం పేరుతో మహారాష్ట్రలో ఇప్పటికే పలు బహిరంగ సభలను ఏర్పాటు చేసి తమ పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు తెలియజేశారు. ఈ సభలలో పలు నాయకులు బిఆర్‌ఎస్ పార్టీలోకి చేరారు. అబ్ కీ మార్ కిసాన్ సర్కార్ అనే నినాదంతో కెసిఆర్ ప్రసంగాలు మహారాష్ట్రలో సాగాయి. పలు మహారాష్ట్ర రైతులకు సైతం తెలంగాణకు వచ్చి ఇక్కడి అభివృద్ధి గురించి తెలుసుకుని వెళ్లారు. బిఆర్‌ఎస్ పార్టీ బలాన్ని పెంచేందుకు పార్టీ అధినేత కెసిఆర్ స్వయంగా రాబోయే మహారాష్ట్ర లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనున్నారనే సంకేతాలు వెలువడుతున్నాయి. స్వయంగా ఆయన ఈ విషయంపై ప్రకటన చేయనప్పటికీ ఔరంగాబాద్ లేదా నాందేడ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కెసిఆర్ పోటీ చేస్తారని పార్టీలోని కొందరు నేతలు చెబుతున్నారు. దీంతో పార్టీ బలాన్ని పెంచే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీని కోసం అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో అభ్యర్థుల కోసం వెతుకుతున్నట్లు బిఆర్‌ఎస్ పార్టీ కిసాన్ అఘాడీ రాష్ట్ర అధ్యక్షుడు మాణిక్ కదమ్ తెలిపారు.

## సిబిఐ డైరెక్టర్‌గా ప్రవీణ్‌సూద్

# బాధ్యతల స్వీకారం

హిమాచల్‌ప్రదేశ్‌లోని కాంగ్రాజిల్లాలో 1964లో జన్మించిన సూద్ ఐపిఎస్‌గా 22 ఏళ్లకే బాధ్యతలుచేపట్టారు. సివిల్ ఇంజనీరింగ్‌లోఐఐటి ఢిల్లీనుంచి పట్టభద్రులయిన వెంటనే ఐపిఎస్‌కు ఎంపికయ్యారు. బెంగళూరు ఐఐఎంనుంచి మేనేజ్‌మెంట్ డిగ్రీ, న్యూయార్క్‌లోని మాక్స్‌వెల్ స్కూల్ ఆఫ్ గవర్నెన్స్‌సంస్థ నుంచి కూడా పిజి డిగ్రీలు సాధించారు. 37 ఏళ్ల సర్వీసులో సూద్ వివిధ కెపాసిటీల్లోపనిచేసారు. బెళ్లారి, రాయచూర్ ఎస్పీగాను, బెంగళూరు అదనపు కమిషనర్‌గాను, మైసూరు కమిషనర్‌గాను, బెంగళూరు కమిషనర్, హోంశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి, డిజిపి ఇంటర్నల్ సెక్యూరిటీ, డిజిపి సిఐడి, ఆ తర్వాత కర్ణాటక డిజిపిగా పనిచేసూండగానే సిబిఐ డైరెక్టర్‌గా ఎంపికయ్యారు.

## వారం - వర్జ్యం

**26-5-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి రోహిణి
సప్తమి తె.05-00; ఆశ్లేష సా.06-50
వర్జ్యం ఉ.06-24 ల 08-10
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**వృషభం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. సామాన్య ధన లాభం.

**మిథునం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. సమస్యలు తీరుతాయి.

**కర్కాటకం:** ఉద్యోగులకు స్థాన చలనం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**సింహం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థికాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**కన్య:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. ప్రముఖులను కలుసుకుంటారు.

**తుల:** సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది. సమస్యలు తీరుతాయి.

**వృశ్చికం:** సన్మాన యోగం. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** వాహన యోగం. అనుకున్న పనులు సమయానికి పూర్తి చేస్తారు.

**మకరం:** శుభ కార్యాలకు అనుకూలం. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కుంభం:** కుటుంబంలో సమస్యలు. వ్యాపారులకు రుణాలు లభిస్తాయి.

**మీనం:** క్రయ-విక్రయాలు యథాతథం. అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించండి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు హైకోర్టు అనుమతి నిరాకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 25:** ఖమ్మంలో ఈనెల 28న నిర్వహించి తలపెట్టిన ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు తెలంగాణ హైకోర్టు అనుమతి నిరాకరించింది. విగ్రహ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేసింది. ఖమ్మంలోని లకారం చెరువు మధ్యలో కృష్ణుడి రూపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయకుండా ఉత్తర్వులివ్వాలని యాదవ సంఘాలు పిటిషన్ దాఖలు చేశాయి. బహిరంగ ప్రదేశాల్లో రాజకీయ నేతల విగ్రహాల ఏర్పాటు సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధమని వాదించాయి. ప్రభుత్వం తరఫున అదనపు ఏజీ వాదనలు వినిపిస్తూ... విగ్రహంలో పిల్లన గ్రోవి, పింఛం తొలగించినట్లు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం... పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి, నిర్వాహకులను ఆదేశిస్తూ తదుపరి విచారణను జూన్ 6కి వాయిదా వేసింది.

## నేడు, రేపు ఐ సెట్ పరీక్షలు

### తెలంగాణలో 16 రీజినల్ కేంద్రాల్లో..

### ఎపిలో 4 కేంద్రాల్లో పరీక్షలు

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్-2023 పరీక్షను నేడు(శుక్రవారం), రేపు(శనివారం) నిర్వహించనున్నారు. పరీక్షకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 75,932 మంది దరఖాస్తు చేసుకున్నారని ఐ సెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ పి వరలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజూ రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నారు. తెలంగాణలో 16 రీజినల్ కేంద్రాల్లో.. ఏపీలో 4 రీజినల్ కేంద్రాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 75 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 37,112 మంది బాలురు ఉండగా.. 38,815 మంది బాలికలు, 5 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నట్టు అధికారులు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 4450 మంది ఉర్దూ మీడియంలో పరీక్షకు హాజరు కానున్నారు. నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించేది లేదని అధికారులు స్పష్టం చేశారు. పరీక్షను రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు.. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షను నిర్వహించనున్నారు.

## నేడు పాలీసెట్-2023 ఫలితాలు

### ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్న నవీన్ మిట్టల్

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో పాలిటెక్నిక్ కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలీసెట్-2023 పరీక్ష ఫలితాలను నేడు(శుక్రవారం) విడుదల చేయనున్నారు. ఫలితాలను సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ ఉదయం 11 గంటలకు మాసబ్‌ట్యాంక్‌లోని సాంకేతిక భవన్‌లో విడుదల చేయనున్నారని సాంకేతిక విద్యా మండలి కార్యదర్శి శ్రీనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలీసెట్-2023 పరీక్షను ఈ నెల 17న నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 1,05,742 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 98,273 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష నిర్వహణ కోసం రాష్ట్రంలో 296 కేంద్రాలను ఏర్పాటు చేశారు. 3 సంవత్సరాల ఇంజినీరింగ్ కోర్సుతోపాటు.. నాన్ ఇంజనీరింగ్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాలను పాలీసెట్ ద్వారా చేపట్టనున్న సంగతి తెలిసిందే. పాలీసెట్-2023 ఫలితాలను ప్రకటించిన అనంతరం ఇందుకు సంబంధించిన కౌన్సెలింగ్ తేదీలను కూడా ప్రకటించే అవకాశం ఉంది.

## టి మేడ్ ఎరుపురంగు పాల ప్యాకెట్ల నిలిపివేత

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త :** టీ మేడ్ అనే పేరుతో మార్కెట్‌లోకి వస్తున్న ఎరుపు రంగు పాల ప్యాకెట్లను నిలిపివేయాని సంబంధిత ఆవిన్ సంస్థ నిర్ణయించింది. మార్కెట్‌లో వీటి విక్రయాలను జరపవద్దని ఇప్పటికే డీలర్లకు తెలిపింది. 6.5 శాతం వెన్న కలిగిన 500 మిల్లీ లీటర్ల టీ మేడ్ పాలు 34 రూపాయలకు మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ఈ పాల ప్యాకెట్ల విక్రయం ద్వారా లీటరుపై 8 రూపాయల వరకూ సంస్థకు ఆదాయం లభిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రయివేటు సంస్థలకు పరోక్షంగా సహాయ పడేలా ఎరుపు రంగు పాల ప్యాకెట్ల విక్రయాలు నిలుపుదల చేయాలిన ఆవిన్ సంస్థ బోర్డు డైరక్టర్లు ప్రతిపాదించారు.



మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, తలసాని సాయికిరణ్ యాదవ్ దంపతులను ఆశీర్వదిస్తున్న పండితులు

## రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

### మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మే 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ: సంతోషాలతో ఉండాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆకాంక్షించారు. గురువారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసంలో బాసర, కొమురవెల్లి, సికింద్రాబాద్ మహంకాళి ఆయలం, జబల్‌పూర్ తదితర ప్రఖ్యాత ఆలయాలకు చెందిన వేద పండితులు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సభ్యులను వేద పండితులు ఆశీర్వదించారు. లక్ష్మీ ప్రసాద శర్మ ఆధ్వర్యంలో 27 మంది పండితులు వేద మంత్రాలను పఠిస్తూ మంత్రి శ్రీనివాస్ యాదవ్, స్వర్ణ దంపతులు, కుమారుడు తలసాని సాయికిరణ్ యాదవ్, మహిత దంపతులకు ఆశీర్వచనం చేశారు. అనంతరం పండితులు ప్రసాదాలు, వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పండితులను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ దంపతులు, సాయికిరణ్ యాదవ్ దంపతులు సత్కరించారు. ఈ కార్యాక్రమంలో మహంకాళి ఆలయ ఈఓ మనోహర్‌రెడ్డి, కమిటీ సభ్యులు జగదీష్ ప్రసాద్ వర్మ, మహేందర్, అరుణ్‌భట్, లావణ్య, రాజు, కిషోర్‌లు పాల్గొన్నారు.

## మంట పెడుతున్న కూరగాయల ధరలు

### కిలో బీన్స్ రూ.100

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త :** తెలంగాణలో మండే ఎండలకు తోడు పెరిగిన కూరగాయల ధరలు సామాన్యులకు మంట పెడుతున్నాయి. బెండకాయ, క్యారెట్, బీన్స్ తదితర కూరగాయల ధరలు భారీగా పెరిగాయి. హైదరాబాద్‌లో కూరగాయల ధరలు అయితే చుక్కలు చూపిస్తున్నాయి. ఏ కూరగాయల ధర అయినా కిలోకు తక్కువలో తక్కువ 40 రూపాయల నుండి 60 రూపాయల వరకూ అమ్ముతున్నారు. అందులోనూ బీన్స్ ధర వింటే బాబోయే అనాల్సిందే. బీన్స్ కిలోకు 100 రూపాయల చొప్పున రేటు పలుకుతోంది. దీంతో సామాన్యులు ఎవరూ దీని జోలికి వెళ్లడం లేదు. బంగాళాదుంపలు 40 రూపాయలకు పైబడి అమ్ముతున్నారు. ఈ ఏడాది మార్చిలో నిమ్మకాల ఒక్కొక్కటి 3 రూపాయలకు విక్రయించగా, ప్రస్తుతం దాన్ని 5 రూపాయలకు పెంచారు. టమాటా ధర కూడా పెరిగింది. ఇటీవల వరకూ కిలో 15 రూపాయలు ఉండగా, ప్రస్తుతం 20 రూపాయల నుండి 25 రూపాయల వరకూ విక్రయిస్తున్నారు. అదేవిధంగా గత రెండు వారాల్లో కొత్తమీర, పుదీనా తదితర ఆకు కూరల ధరలు కూడా పెరిగాయి. అకాల వర్షాలు, అధిక ఉష్ణోగ్రతలతో కూరగాయల తోటలు దెబ్బతిన్నాయని, దీనికి తగినట్లుగా ప్రస్తుతం పెళ్లిళ్ల సీజను కావడంతో డిమాండ్ పెరిగి ధరలు పెరుగుదలకు దారి తీసిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

# తెలుగు భాషకు నిలువెత్తు సంతకం ఎన్టీఆర్

- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు
- ఎపి శాసనసభ మాజీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్‌కు కిన్నెర-ఎన్.టి.ఆర్ భాషా సేవాపురస్కారం ప్రదానం

**హైదరాబాద్ (నాంపల్లి), మే 25 ప్రభాతవార్త :** తెలుగుభాష ప్రాముఖ్యాన్ని, గుర్తింపును తెలుగు భాషీయులకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన మహనీయుడు నందమూరి తారక రామారావు... వేల సంవత్సరాల సంస్కృతి, చరిత్రను వెలుగులోకి తీసుకొచ్చి తెలుగుభాషకు నిలువెత్తు సంతకం-నిదర్శనంగా నిలబడి పునఃప్రతిష్టించి పూర్వవైభవం తీసుకొచ్చారని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. తెలుగునేలపై పుట్టినందుకు గర్విస్తూ తెలుగువాడికి ఆత్మగౌరవముందని చాటిచెప్పారని అందుకే ఆయన తెలుగువారి గుండెచప్పుడయ్యారని, నటుడు, రాజకీయ నాయకుడు, పరిపాలనాదక్షుడు, ప్రజాహృదయాల్లో నిలిచిపోయారని, నటించిన పాత్రల్లో ఆయనకు ఆయనేసాటైన విశ్వవిఖ్యాత నటసార్వభౌముడనడంలో అతిశయోక్తిలేదన్నారు. రాజకీయరంగానికి, భాషాపరిరక్షణకు, తెలుగుచలనచిత్రరంగానికి శకపురుషుడని, ఆయన స్పృశించని పాత్రేలేదని, హీరోలకే హీరో అని కొనియాడారు. ఇంటాబయటా తెలుగుభాషను మాట్లాడుకోవడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళన్నారు. రాజకీయాల్లో తనదైన శైలిని ప్రవేశపెట్టి మేటినేతగా దేశం, ప్రపంచం గుర్తించే నాయకుడుగా ఎదిగిన యువపురుషుడు ఎన్టీరామారావు అన్నారు.

విశ్వవిఖ్యాత నటసారస్వభౌముడు, సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ ముఖ్యమంత్రి డా. ఎన్.టి.రామారావు శతజయంతి మహోత్సవాల ముగింపును పురస్కరించుకొని నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో గురువారం రాత్రి ఆంధ్రప్రదేశ్ శాసనసభ పూర్వ ఉపసభాపతి డా. మండలి బుద్ధప్రసాద్‌కు కిన్నెర-ఎన్.టి.ఆర్ భాషా సేవాపురస్కారం ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. వెంకయ్యనాయుడు విశిష్ట అతిథులు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జి.భవాని ప్రసాద్, ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం, ఎల్.వి.సుబ్రహ్మణ్యం, మద్దాళి రఘురామ్ తదితరులతో కలిసి డా. మండలి బుద్ధప్రసాద్‌ను ఘనంగా సత్కరించి కిన్నెర- ఎన్.టి.ఆర్ భాషా సేవా పురస్కారం ప్రదానంచేసి ప్రసంగిస్తూ తెలుగుభాష కోసం నిరంతరం కృషిచేస్తూ సాహిత్య అభిలాషిగా భాషా సాహిత్యాన్ని ప్రజల్లో నిరంతరం ప్రచారం చేస్తున్న మండలి బుద్ధప్రసాద్‌కు ఈ అవార్డు ఇవ్వడం చాలాచాలా ముదావహమని, మంచిపని చేస్తున్న వారిని సత్కరించడం మంచి సమాజం యొక్క లక్షణమని, ఆయన మంచిపనిని గుర్తించి దానికి ఇతరులకు తెలియజెప్పి వారిని సత్కరించి తద్వారా రాబోయేతరానికి సత్కార్యాన్ని గురించి చెప్పాలనే ఉద్దేశంతో అవార్డు ఇవ్వడం చాలా సంతోషమని వెంకయ్యనాయుడు అన్నారు.

ముందుగా సభకు మద్దాళి రఘురామ్ స్వాగతం పలుకగా డా. కె.వి.రమణాచారి అధ్యక్షోపన్యాసంలో తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ముఖ్యమంత్రి నంద మూరి తారక రామారావు అని, సినిమాలో విభిన్నపాత్రల్లో జీవించి నటిస్తూ రాజకీయాల్లోకి ఒక ప్రభంజనం, ఝంఝూమారు తంలా వచ్చి తెలుగుదేశం పార్టీని స్థాపించి 9నెలలకాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యి ఈ సమాజమే దేవాలయం, ప్రజలే నాకు దేవుళ్లు అని చెప్పుకొన్న ఏకైక ముఖ్యమంత్రి ఎన్టీరామారావు అన్నారు. ఆయన రాజకీయాల్లోకి వచ్చాక 20మంది డాక్టర్లు, 47మంది న్యాయవాదులు, 8మంది ఇంజనీర్లు, 28మంది పోస్ట్‌గ్రాడ్యుయేట్స్, 125మంది గ్రాడ్యుయేట్స్‌గా రాష్ట్రంలోని 292 నియోజకవర్గాలుంటే 220 నియోజకవర్గాలకు విద్యావంతులకు ప్రాధాన్యతనిచ్చి నిలబెట్టి కొత్తప్రవాహాన్ని తెచ్చారని, ఈరోజు వెలిగే ఇద్దరు చంద్రులు ఈ సూర్యుని ప్రతాపం, ప్రసారం వల్లనే తెలుగునాట వెలుగుతున్నారన్న విషయం గుర్తుంచు కోవాలన్నారు. తెలుగువారంతా మదరాశీయులనుకొనే ఉత్తర భారతీయులు, ప్రపంచానికి కనువిప్పు కలిగించే సింహంలా ప్రవర్తిస్తూ మా తెలుగువాళ్లు, మా తెలుగుదేశం, మానాడు, మా తెలుగుభాష, తెలుగువారికి ఎంత ప్రతాముందో ప్రకాశ ముందో తెలిపిన మహానుభావుడు నందమూరి తారక రామారావు అని డా. కె.వి.రమణాచారి స్పష్టం చేశారు. అనంతరం జస్టిస్ భవాని ప్రసాద్, ఎల్.వి.సుబ్రహ్మణ్యం, ఓలేటి పార్వతీశం ఎన్టీఆర్ గొప్పదనాన్ని, ప్రజల సంక్షేమం పట్ల, ప్రజలతో ఆయనకున్న సాన్నిహిత్యాన్ని, మమకారాన్ని వారి అనుభవాలను వివరించారు. సభకుముందు జరిగిన డా. ఎన్.టి.ఆర్ సినీ విభావరి ఆహుతుల్ని తన్మయుల్ని చేసింది.



మండలి బుద్ధప్రసాద్‌ను కిన్నెర-ఎన్.టి.ఆర్ భాషా సేవాపురస్కారంతో సత్కరిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, కె.వి.రమణాచారి, జస్టిస్ జి.భవానిప్రసాద్, ఎల్వీ సుబ్రహ్మణ్యం తదితరులు

## ఓఆర్‌ఆర్ టెండర్లపై సిబిఐకి ఫిర్యాదు చేశాం

- కోర్టుకు పోతాం, డిఫాల్టర్ సంస్థకు ఎందుకిచ్చారు?
- ఔటర్ కోసం ఓ కార్పొరేషన్ పెట్టొచ్చు
- లీజుపై సిఎం కెసిఆర్ స్పందించాలి: ఎమ్మెల్యే రఘునందర్‌రావు



గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** ఔటర్ రింగ్ రోడ్డు టెండర్లతో చోటు చేసుకున్న అక్రమాలపై న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్లు ఎమ్మెల్యే రఘునందన్‌రావు తెలిపారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బ్యాక్‌గ్రౌండ్ సరిగా లేని ఐఆర్‌బి సంస్థకు ఎందుకు టెండర్లు ఖరారుచేశారో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ఆ సంస్థకు రకరకాల వెసులు బాటు ఎందుకు కల్పిస్తున్నారన్నారు. ఈ సంస్థపై ముంబై ఆర్‌టిఐ కింద సమాచారం అడిగిన వ్యక్తి పూణే ఎక్స్‌ప్రెస్ హైవేపై దారుణ హత్యకు గురయ్యారన్నారు. అలాంటి సంస్థకు టెండర్లు కేటాయించడం ఎంత వరకు సమంజసం అన్నారు. ఏదైనా ఇష్యూ జరిగితే ట్విట్టర్‌లో క్షణాల్లో స్పందించే కెటిఆర్ దీనిని ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. మంత్రి తీరుపై తమకు అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. 2018 జూన్ 15వ తేదిన ఒక వ్యక్తి టోల్ ప్లాజాలో తన వద్ద 16 రూపాయలు తీసుకుని మ్యాన్యువల్ రిసిప్ట్ ఇచ్చారని ట్వీట్ చేస్తే నిమిషాల వ్యవధిలో స్పందించిన మంత్రి కెటిఆర్,విచారణ జరిపి అధికారులు హెచ్‌ఎండిఏ అధికారుకారులను ఆదేశించారు. ప్రస్తుతం లక్ష కోట్లతో ముడిపడిన ఈ వ్యవహారంపై ఎందుకు మాట్లాడటం లేదన్నారు. సచివాలయానికి వచ్చి రోజూ సమీక్షలు నిర్వహిస్తున్న సిఎం కెసిఆర్‌కు ఓఆర్‌ఆర్ విషయాన్ని ఎందుకు పక్కన పెట్టారన్నారు. ఐఆర్‌బి సంస్థకు ఇచ్చిన టెండర్లను రద్దు చేయడంలో ఏర్పడే ఇబ్బంది ఏమిటలన్నారు. ఈ విషయంలో సిబిఐ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేవారు. ఓఆర్‌ఆర్ టోల్‌గేట్ అంశంపై చాలా రోజులుగా ప్రశ్నిస్తున్నామన్నారు. ఓఆర్‌ఆర్ అంశంపై బిజెపి ఎందుకు ప్రశ్నించడం లేదని కొందరు ప్రశ్నిస్తున్నారని, తమకెవరూ సుద్దులు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. రూ.7200 కోట్ల నుంచి రూ.7380కోట్లకు ఓఆర్‌ఆర్ టెండరు విలువ పెంచిందెవరని మండిపడ్డారు. దీనిపై సిఎం కెసిఆర్ మంత్రి కెటిఆర్‌ను ప్రశ్నించారు. వేసవి సెలవుల తరువాత దీనిపై న్యాయస్థానాన్ని స్పష్టం చేశారు. అంతర్జాతీయ టెండర్ అని నిబంధనలు ఎందుకుమార్చారన్నారు.

## మూవీ అసోసియేషన్ నుండి కరాటే కల్యాణి సస్పెన్షన్

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త :** లేడీ కమెడియన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా తెలుగు చలనచిత్ర పరిశ్రమ (టాలీవుడ్) లో గుర్తింపు తెచ్చుకున్న కరాటే కళ్యాణిని మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) నుండి సస్పెండ్ చేసింది. ఎన్టీఆర్ విగ్రహం విషయమై అభ్యంతర వ్యాఖ్యలు చేశారనే కారణంతో ఈ చర్య తీసుకుంది. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో జరిగే కార్యక్రమాల్లో కరాటే కళ్యాణి చురుకుగా పాల్గొంటారు. అలాగే టివీ సీరియల్స్‌లో కూడా కరాటే కళ్యాణి నటించింది. అయితే ఎన్జీఆర్ విగ్రహం ఏర్పాటు విషయమై సినీ నటి కరాటే కల్యాణి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిందనే కారణంతో మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణువర్ధన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎన్టీఆర్ శత జయంతిని పురస్కరించుకుని ఖమ్మంలో ఆయన భారీ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ఆయన అభిమానులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఎన్టీఆర్ విగ్రహాన్ని శ్రీకృష్ణుడి గెటప్‌లో ఆవిష్కరించనుండటం వివాదంగా మారింది. ఒక వ్యక్తి విగ్రహాన్ని హిందువలు పవిత్రంగా కొలిచే శ్రీకృష్ణుడి గెటప్‌లో ఎలా ఆవిష్కరిస్తారంటూ యాదవ సంఘాలు ఇప్పటికే కోర్టుని ఆశ్రయించాయి. కోర్టు కూడా స్టే విధించింది. కాగా ఎన్టీఆర్ విగ్రహాన్ని శ్రీకృష్ణుడి గెటప్‌లో ఏర్పాటు చేయడాన్ని నటి కరాటే కల్యాణి కూడా తప్పు పడుతూ వ్యాఖ్యలు చేసింది. దీనిపై మా అసోసియేషన్ చర్యలకు ఉపక్రమించింది. తాను చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇవ్వాలని మా అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణువర్ధన్ ఇటీవల షోకాజ్ నోటీసులు కూడా జారీ చేశారు. కానీ ఆ నోటీసులకు కల్యాణి స్పందించకపోవడతో మా అసోసియేషన్ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## సఫాయీ కార్మికులు భగవంతుడంతటి వారు: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 25:** గ్రామ పట్టణ స్థాయిలో పారిశుద్య కార్మికుల సేవలు వెలకట్టలేమని వారిని దశాబ్ది వేడుకల సందర్భంగా సఫాయన్న నీకు సలామన్నా అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా గౌరవించుకుంటుందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తెలిపారు. మనుషులు పరిసరాలు పరిశుభ్రంగా వుంచుతూ తోటి మానవుల కోసం వారి జీవితాలను త్యాగం చేస్తున్న పారిశుద్య కార్మికులు భగవంతుని అంతటి వారు, వారు చేస్తున్న పనికి ఏ మాత్రం వెలకట్టలేం. వారికి ప్రభుత్వం సాయం చేయడమంటే పరోక్షంగా సమాజానికి సాయం చేయడం వంటిదే, సఫాయి కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

వారు ఎటువంటి డిమాండ్ చేయకున్నా జీతాలు పెంచుతున్న కారణం వారి మీద గౌరవంతోనే సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. పారిశుద్య కార్మికులు లేని సమాజాన్ని ఊహించుకోవడం కూడా కష్టమేనన్నారు. ఈ సందర్భంగా కొన్ని ఉదాహరణలు చెప్పి కలెక్టర్ల సదస్సులో ఆలోచనతో పాటు సిఎం కెసిఆర్ నవ్వులు పూయించారు.

'ఉదాహరణకు మనకు క్షవరం చేసేవారు లేరనుకుందాం, అప్పుడు మనుషులు ఎట్లా వుంటారో వూహించుకోండి, నెత్తి పెరిగి గడ్డం పెరిగి గుడ్డేలుగులు లెక్క తిరుగుతుంటారు' అనగానే నవ్వులు విరియడంతో పాటుమ ఈ దేశంలో సేవలు చేసే మనుషుల త్యాగాలు ఎంత గొప్పవో సిఎం గుర్తు చేశారు. దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో ఉత్తమ సఫాయీ కార్మికులను గుర్తించి మహిళా,పురుష కార్మికులకు అవార్డులు అందజేస్తామని సిఎం తెలిపారు.

## హెచ్‌ఎండిఎకు ప్లాట్ల అమ్మకాల ద్వారా రూ.260.29కోట్ల ఆదాయం

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** హెచ్‌ఎండిఏకు సంబంధించిన ప్లాట్ల అమ్మకాల ద్వారా భారీగా ఆదాయం సమకూరింది. బాచుపల్లి, మేడిపల్లి గ్రామంలో ఉన్న ప్లాట్లను ఈ ఆక్షన్ ద్వారా అమ్మకాలు ఉంచింది. దని ద్వారా రూ.260.29కోట్ల ఆదాయం వచ్చింది. 133 బాచుపల్లిలో, 85 ప్లాట్లను మేడిపల్లిలో మొత్తం 68,894.23 స్కైర్ యార్డులను ఆక్షన్ ద్వారా అమ్మకాలు చేపట్టింది. బాచుపల్లిలో 141 ప్లాట్లకు సంబంధించిన ఏరియా 37,497.41 స్కైర్‌యార్డులకు రూ.95.24కోట్ల ఆదాయం రాగా మొత్తం రెవెన్యూ రూ.148.77కోట్లు, మేడిపల్లి 78 ప్లాట్లు ఉండగా, 27,421 స్కైర్‌యార్డులు 94.63 కోట్లు ఉండగా, మొత్తం రూ.111.52కోట్లు ఉండగా, మొత్తం రూ.260.29కోట్లు ఆదాయం రానుంది.

## తిరుపతివెళ్లే డౌన్‌ఘాట్ లోనూ కాంక్రీట్ రీటైనింగ్ వాల్ : చైర్మన్ సుబ్బారెడ్డి

**తిరుమల,మే 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుంచి తిరుపతికెళ్ళే మొదటిఘాట్ (డౌన్‌ఘాట్) రోడ్డులో ఆర్టీసి విద్యుత్ బస్సు అదుపుతప్పి ప్రమాదానికి గురైన ప్రాంతాన్ని గురువారం ఉదయం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పరిశీలించారు. ఈ ప్రమాదం జరగడానికి ముఖ్యంగా పటిష్టమైన రక్షణ గోడ లేకపోవడమే కారణమని గుర్తించారు. రెండో ఘాట్‌రోడ్డు తరహాలో మొదటిఘాట్‌రోడ్డులోనూ కాంక్రీట్‌తో రీటైనింగ్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ బస్సులో సాంకేతిక ఇబ్బందులు ఏమీ లేవని, అతివేగం, డ్రైవర్ నిర్లక్ష్యం ప్రమాదానికి కారణంగా ఆర్టీసి అధికారులు గుర్తించారన్నారు. తిరుమలకు వచ్చిన భక్తులను, తిరుమలకు చేరుకునే భక్తులను సురక్షితంగా ప్రయాణించేలా ఆర్టీసి అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు.

## ఉద్యోగాల పేరుతో సామాజిక మాధ్యమాల్లో అసత్యప్రచారం!

### కేసులునమోదు చేయించిన టిటిడి

**తిరుమల, మే 25ప్రభాతవార్తప్రతినిధి:** రౌతుమెతుకైతే గుర్రం మూడుకాళ్ళపై నడించిందనే చందంగా ఏడుకొండలస్వామి భక్తులనేగాక చివరకు నిరుద్యోగులను ఉద్యోగాల పేరుతో బురిడీ కొట్టించే టిటిడి నకిలీ వెబ్‌సైట్‌లు ఎక్కువయ్యాయి. ఎంతోమంది నిరుద్యోగులు టిటిడి ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చిందనే నమ్మకంతో వేలాదిరూపాయలు చెల్లించి నష్టపోతున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో పలు విభాగాల్లో ఉద్యోగాల భర్తీచేస్తామని నకిలీ సామాజిక మాధ్యమాల్లో నోటిఫికేషన్‌లు ఇచ్చి ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులను మోసం చేస్తున్న 8 సామాజిక మాధ్యమాలపై గురువారం టిటిడి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

టిటిడి ఐటి జిఎం ఎల్.సందీప్‌రెడ్డి నకిలీ సామాజిక మాధ్యమాలపై తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిరుద్యోగులు నిజంగానే మోసపోయామనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టిటిడిలో ఉద్యోగాల పేరుతో నకిలీ సామాజిక మాధ్యమాలు ప్రకటనలు చేసే వాటిని గుర్తించి వాటిపై చర్యలకు ఉపక్రమించారు. ఇలాంటి నకిలీ ప్రకటనలు చూసి మోసపోవద్దని, టిటిడి నిజంగా ప్రకటనచేస్తే అధికారిక వెబ్‌సైట్ "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల.ఓఆర్‌జి"లోనే ,పత్రికల్లో ప్రకటనలు చేస్తుందని పేర్కొన్నారు.

# ప్రతిపక్షాలు తమ నిర్ణయాన్ని పునరాలోచించాలి

### రాజదండం అధికార బదలీకి చిహ్నం

### కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్

**చెన్నై, మే 25:** కొత్తపార్లమెంటు భవనం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బాయ్‌కాట్‌చేయాలన్న నిర్ణయాన్ని మరోసారి ఆలోచించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపక్షాలకు విజ్ఞప్తిచేసారు. 19 విపక్షాలు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బాయ్‌కాట్ చేయాలనినిర్ణయించిన సంగతి తెలిసిందే. పార్లమెంటుభవనాన్ని దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించాలని, ప్రధానితో కాదని, ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయం రాష్ట్రపతి ముర్మును అవమానించడమేనని విపక్షాలు మండిపడుతున్నసంగతి తెలిసిందే. 28న పార్లమెంటు భవనాన్ని ప్రారంభించడంతో పాటు చారిత్రక రాజదండాన్ని లోక్‌సభ స్పీకర్ పోడియం ముందు ప్రదర్శనకు ఉంచే కార్యక్రమం కూడా అదేరోజు ఉంటుంది. కొత్త పార్లమెంటు భవనం రానున్న వందనుంచి 200 ఏళ్లపాటు కొనసాగుతుందని, ప్రజాప్రతినిదులు ఇక్కడే అనేక అంశాలపై చర్చలు చేయాల్సిన పవిత్ర దేవాలయమనికేంద్ర ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. ఇలాంటి భవనం ప్రారంభోత్సవాన్ని మనం బాయ్‌కాట్‌చేస్తామా? ప్రజాస్వామ్య వ్యవస్థకు దేవాలయం లాంటిది పార్లమెంటు అని ఆమె చెప్పారు. ప్రతిపక్షాలు తమ నిర్ణయాన్ని మరోసారి పునరాలోచించాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. పార్లమెంటు భవనం ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం ఒక అత్యున్నతపదవిలోని మహిళను అవమానించడ మేనన్న ప్రతిపక్షాల వ్యాఖ్యలపై ఆమె స్పందిస్తూ ఆమె ఎన్నికల సమయంలో ఆమెపై పోటీకి పెట్టినపుడు ఈ ఆత్మగౌరవం ఏమయిందని ఆమెప్రశ్నించారు. ఎన్నికల్లో ఆమెపట్ల వినియోగించిన పదాలు ఇప్పటికీ తనకు గుర్తున్నాయని, ఎన్‌డిఏ ప్రభుత్వ రబ్బర్‌స్టాంప్ అవుతుందని కూడా వ్యాఖ్యలుచేసారని, అవి మరిచిపోయారా అని నిర్మలాసీతారామన్‌ప్రశ్నించారు. తననుసైతం వారు దుష్టశక్తులప్రతినిధిగా ఉన్నట్లు చెప్పారని, అంటే బహుశా ఆర్‌ఎస్‌ఎస్‌ను పరోక్షంగా విమర్శించారని ఆమె చెపుతూ ప్రధానమంత్రి రాజ్యాంగ ఉన్నత పదవిలో ఉన్న రాష్ట్రపతికి నిరంతరం ఎనలేని గౌరవం ఇస్తారని ఆమె స్పష్టంచేసారు. రాజదండంపై నంది గుర్తు ఉండటంపై ఆమె మాట్లాడుతూ ఇదొక మతానికి చెందిన చిహ్నంగా కనిపించడంలేదా అన్న మీడియా ప్రశ్నలపై ఆమె స్పందిస్తూ అనేక దేశాల్లో ఇప్పటికీ అధికారాల బదలీ సమయంలో ఇలాంటివి కొనసాగుతున్నాయని, 1947లో రాజదండాన్ని నెహ్రూకు ఇచ్చారని, అధికార బదలీసందర్భంగా కేవలం రాజదండాన్ని మాత్రమే ఇచ్చారని, ఆరాజదండం ఎవరి వద్ద ఉంటుందో వారే అధికార హక్కులు కలిగి ఉంటారన్నది చరిత్ర చెపుతోందని, అదే చరిత్ర ఈ రాజదండానికి ఇప్పటికీ కొనసాగుతోందని అన్నారు. కాంగ్రెస్‌సహా మొత్తం 21 విపక్ష పార్టీలు పార్లమెంటు భవనం ప్రారంభోత్సవాన్ని బాయ్‌కాట్‌చేయాలనినిర్ణయించాయి. ప్రధాని నరేంద్రమోడీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాలు కొత్తభవనాన్ని ఈనెల 28వ తేదీ జాతికి అంకితం చేయనున్నారు.




GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Visakhapatnam, Telephone No.9966333342, e-mail id:eeakp2015@gmail.com

Short Tender Notice No.13/2023-24/SE(W-IV)/EE-VII/DB/Dt: 25.05.2023

01. Number of works : 1 No
02. Value of works (ECV) : Rs.56.72 Lakhs

| Tender Notice | | | |
|---|---|---|---|
| 01. | Down Loading Starting Date | : | 25.05.2023. @5.00 p.m |
| 02. | Down Loading End Date | : | 01.06.2023. @2.30 p.m |
| 03. | Last date of submission of Bid | : | 01.06.2023. @3.00 p.m |
| 04. | Date of opening Tenders (Technical Bid) | : | 01.06.2023. @4.00 p.m |
| 05. | Date of opening Tenders (Price Bid) | : | 03.06.2023. @4.00 p.m |

E - Tender Website : https://tender.apeprocurement.gov.in/
E-Mail ID for Clarifications / Communication : ee2gvmc@gmail.com
Note : Any addendum / corrigendum / bid clarifications / time extension shall be issued on the website only. No separate press notification shall be issued.
Sd/- For COMMISSIONER


వార్త

మాటలతో నీ శక్తిని వృథా చేయక,
కార్యరూపంలో సాధించి చూపెట్టు.
-స్వామి వివేకానంద

# పటిష్టమైన చట్టమే పరిష్కారం!

'అ'రిచి,అరిచి వాళ్లుపోతే, అమ్ముకుతిని మనం పోదాం అన్నట్లుగా ఉంది నకిలీ, నాసిరకం విత్తన వ్యాపారుల వ్యవహారశైలి. నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసి రైతులను నిలువున మోసంచేసేవారిని ఏ పరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని పిడిచట్టాన్ని ప్రయోగించి కటకటాల వెనుకకు పంపేందుకు వెనుకాడబోమని పాలకులు అరిచి, కేకలు పెడుతున్నా, హెచ్చరికలు చేస్తున్నా ఆ నకిలీ విత్తన వ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితుల్లోలేరు. యేడాదియేడాదికి ఈవ్యాపారం పెరిగిపోతున్నట్లు వార్తలుఅందుతున్నాయి.యేటా పట్టుబడుతున్న వేలాది క్వింటాళ్ల నకిలీ, నాసిరకం విత్తనాలు ఏలినవారి నిర్వాకాన్ని ఎత్తిచూపుతున్నాయి. గురువారం రోహిణికార్తె ఆరంభంతో ఖరీఫ్ సాగుకు అన్నదాతలు శ్రీకారం చుట్టబోతున్నారు. ఈసారి వాతావరణ పరిస్థితులు కూడా అనుకూలంగా ఉండే అవకాశాలున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే నైరుతిరుతుపవనాల రాకగూర్చి శాస్త్రజ్ఞులు వెల్లడిస్తున్నారు.రెండు,మూడువారాలు ఆలస్యమైనా అవసరం మేరకు వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నకిలీ వ్యాపారులు ఇప్పటికే వ్యూహం ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో ఈ నాసిరకం, నకిలీ విత్తనాలను అమ్మకానికి సిద్ధం చేసినట్లు సమాచారం. పొరుగు రాష్ట్రాల నుండి ఈవిత్తనాలను రహస్యమార్గాల ద్వారా ఆయా ప్రాంతాలకు చేర్చుకున్నట్లు చెప్తున్నారు. కొందరి రైతులను సంప్రదించి రైతుల ద్వారానే అమ్మించే కార్యక్రమం కూడా చేస్తున్నట్లు చెప్తున్నారు. ఇక ఈ నకిలీవ్యాపారం బాహాటంగా జరుగుతున్నా అధికారులకు తెలిసినా చర్యలు తీసుకోలేకపోతున్నారు. రైతులు ఎవరైనా ఫిర్యాదు చేసినప్పుడు కూడా కొన్ని ప్రాంతాల్లో రైతులను సముదాయించి రాజీమార్గాలను అన్వేషిస్తున్నారే తప్పనిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు.ఎక్కడో మారుమూలగ్రామాల్లో ఈ వ్యాపారం జరగడం లేదు. హైదరాబాద్‌తోసహా తెలంగాణలోని కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్,వరంగల్, అటు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, ఒక ప్రాంతమేమిటి అన్నిచోట్ల ఈ నకిలీ,నాసిరకం విత్తనాల వ్యాపారం జరుగుతున్నది.పాలకులు చర్యలు తీసుకొని విత్తనం ఎంతసరఫరా చేస్తున్నా కొరతఅనేక జిల్లాల్లో స్పష్టంగా కనపడుతున్నది. దీన్ని ఆసరాగా చేసుకొని ఈ నకిలీ, నాసిరకం వ్యాపారులు విజృంభిస్తున్నారు. ప్రతియేడాది జరుగుతున్నదే ఇది. ఈ వ్యాపారాన్ని అడ్డుకునేందుకు గత రెండు దశాబ్దాలుగా పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదనే చెప్పొచ్చు. పోలీసులన్నా, చట్టాలన్నా, వ్యవసాయ అధికారులన్నా, పాలకులు చేసే హెచ్చరికలన్నా భయభక్తులు లేకుండా పోయాయి. అన్నింటికంటే ముఖ్యంగా విత్తన చట్టమే పటిష్టంగా లేకపోవడమే ఈ పరిస్థితికి కారణం. ఈచట్టం రైతుల కంటే నల్లబజారు వ్యాపారులకే ఉపయోగకరంగా ఉందని,అందువల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయనే రైతుల ఆవేదన అర్థంచేసుకునేవారే లేకుండాపోయారు. కొత్తచట్టం రావాలని రైతులు ఏనాటి నుంచో కోరుతున్నా కార్యరూపం దాల్చడం లేదు. అందుకే పట్టుబడినవారు కొద్దిపాటి జరిమానాలతో, శిక్షలతో బయటకు వచ్చిమళ్లీ మారుపేర్లతో అదే వ్యాపారంలో కొనసాగుతూ రైతులను బురిడీకొట్టిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో విత్తన నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. అందుకే మన విత్తనాలు అక్కడ అంతగాఆమోదం పొందలేకపోతున్నాయి. భారతదేశంలో విత్తనవ్యాపారం దాదాపు ఇరవైఎనిమిది వేల కోట్లకుపైగా ఉంటుందని అంచనా. ఇందులో ఏడువేల కోట్లవరకు కూరగాయల విత్తనాలు కాగా,మరో నాలుగువేల కోట్లకుపైగా పత్తి, రూ.2,500 కోట్లకుపైగా వరి,రూ.900కోట్లకుపైగా మిర్చి తదితర విత్తనాల వ్యాపారాలు జరుగుతున్నట్లు అధికారరికార్డులే వెల్లడిస్తున్నాయి. అదీకాక మరో ఐదు,పదివేల కోట్లవ్యాపారం నల్లబజారులో జరు గుతున్నట్లు అంచనావేస్తున్నారు.ఇంత పెద్దఎత్తున వ్యాపారం జరుగుతున్నా పటిష్టమైన నిఘాలేకపోవడంతో నకిలీ, నాసిరకం విత్తనాలు రైతులను నిలువునా ముంచేస్తున్నాయి.అసలు విత్తనాలు ఎలాతయారు చేస్తున్నారు? వారికి ఉన్నవన రులు ఏమిటి? సిబ్బంది ఎంత? తదితర వివరాలు ఏమీప్రభుత్వాలు పటిష్టమైన నిఘాతో పట్టించుకోకపోవడానికి ఎన్నో కారణాలున్నాయి. తనిఖీలుకూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి. విదేశాల్లో విత్తనాల మోసాలను పకడ్బందీగా అరికట్టడమేకాకుండా పట్టుబడితే తీవ్రమైన శిక్షలు అమలు చేస్తున్నారు. మనదేశంలో ఆ పరిస్థితులులేవు. పెట్టుబడి అంతాపెట్టి తీరా పంట చేతికి వచ్చే సమయంలో నాసిరకం అనితేలి దిగుబడులు గణనీయంగా తగ్గిపోతే రైతు కుప్పకూలిపోతున్నాడు. దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో అధికశాతంవిత్తనాలతో మోసపోయినవారే. దిగుబడులు కూడా ఈ నాసిరకం విత్తనాలతో తీవ్రంగాప్రభావాన్ని చూపుతున్నాయి. మన దేశం మొత్తం భూభాగంలో 46శాతం సాగుయోగ్యమైందని అంచనా. చైనా వంటి దేశాల్లో 11 శాతంకూడా లేదు. సాఫ్ట్‌వేర్ వంటి సేవలపరంగా ఎంతో అభివృద్ధి సాధించినప్పటికీ ఈనాటికీ భారతదేశంలో 65 శాతం గ్రామాల్లో వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. కానీ పాలకులు మాత్రం మాటల్లో రైతుల పట్ల ఎంతో వాత్సల్యం చూపుతున్నా చేతల్లోకన్పించడం లేదు.నిజమైన భారతదేశం గ్రామాల్లోనే ఉందని, గ్రామస్వరాజ్యం సాధించిన రోజే నిజంగా స్వాతంత్ర్యఫలాలు అందినట్లు మహాత్ముడు చేసిన ప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే. మనదేశానికి సేద్యమే జీవనాధారమన్న వాస్తవాన్ని గ్రహించి ఆ మేరకు పాలకులు అడుగులు వేయాలి. అన్నింటికంటే ముందుగా రైతులను దగా చేస్తున్న నకిలీ వ్యాపారులపై ఉక్కుపాదం మోపడం మాటల్లోకాకుండా చేతల్లో చూపాలి.

వ్యర్థమైన మాటలు వేలాదిగా చెప్పడం కన్నా శాంతిని, కాంతిని ప్రసాదించే ప్రయోజనకరమైన మాట ఒక్కటి చాలు.



గౌతమ బుద్ధుడు

మాటల ద్వారా నీ శత్రువుని మిత్రునిగా మార్చుకోలేకపోవచ్చు. కానీ మిత్రుని శత్రువుగా మార్చుకోవచ్చు.



బెంజమిన్ ఫ్రాంక్లిన్

# చైనా సరిహద్దులలో ఇండియాపై దురాక్రమణలు!

చైనా అరుణాచల్ మాదేనని క్లెయిమ్‌చేస్తుంది. అంతకుముందు సరిహద్దుల్లోనున్న గ్రామాల పేర్లకు చైనీస్ పేర్లు పెట్టింది. అదేవిధంగా చైనాలోని నదుల మీద పెద్ద ప్రాజెక్టులు కట్టి ఇండియా నది బ్రహ్మపుత్రకు నీరురాకుండా చేస్తుంది. అంతేకాక ఇండియాలోని అరుణాచల్‌ప్రదేశ్ పర్వత ప్రాంతంలో యురేనియం నిక్షేపాలుఉన్నాయి. బొగ్గు,అల్యూమినియం ఖనిజ లవణాలు లభ్యమవుతున్నాయి. దానిపై చైనా ఆశ పెంచుకొని అరుణాచల్ ప్రాంతమే తమదని పదేపదే చెబుతుంది. సరిహద్దులలో అలజడులు సృష్టించుటకు ప్రయత్నిస్తుంది.

డా.కె.ఆసయ్య,ఐఐఎస్

ఇండియా, చైనాల మధ్య సరిహద్దుల సమస్యలు అరుణాచల్‌ప్రదేశ్ చేరాయి. 2020మేలో లడక్ తూర్పు ప్రాంతంలో నెం.7, నెం.9, ఏరియాలపై సైనిక ఘర్షణలకు దిగిన చైనా భారీగా నష్టపోయింది. ఇండియా తరపున 21 మంది సైనికులు ఘర్షణలో చనిపోయారు. అంటే ఇండియా చైనాకు దీటైన సమాధానం చెప్పగలిగింది. అందుకే మన విదేశాంగశాఖ నానుడి ఏమంటే 2023 ఇండియా1962లో ఉన్నట్లులేదు. చైనా ఎలాంటి చర్చలకు పాల్పడినా ధీటైన సమాధానం చెప్పగలదు. ఇండియా పదాదిదళం, తుపాకీదళం, సరిహద్దుదళాలు ఆనాటి నుండి సరిహద్దులలో మోహరించి ఉన్నాయి. ఎప్పుడు చైనా దొంగతనంగా తూర్పులడక్ ప్రాంతం మీద దండయాత్ర చేస్తుందోనని త్రివిధ దళాలను అప్రమత్తంగా ఉంచింది. ఇండియా, రష్యా నుంచి ఖరీదు చేసిన ఆయుధ సామాగ్రి కాకుండా జర్మనీ నుండి గన్స్, ఫ్రాన్సు నుండి రాఫేల్ యుద్ధ విమానాలు 12టిని కొనుగోలు చేసింది.. ఇండియా మిస్సైళ్ల ఉత్పత్తులలో స్వయం సమృద్ధి సాధించుటేకాక మనదేఃం విదేశాలకు వెయ్యి కోట్లకుపైగా ఆయుధాలను ఎగుమతులు చేస్తుంది. ఎన్నో దేశాలకు ఆయుధాలను సరఫరా చేయడమేకాక వారిపై సైనికులకు యుద్ధ శిక్షణ ఇవ్వడంతో ఆరితేరింది. అంతర్జాతీయంగా న్యూక్లియర్ ఎనర్జీని కలిగి ఉంది. బాంబు తయారు చేసే కెపాసిటీని భారత్ కలిగి ఉంది. అయినా ఇండియా ఎప్పుడూ తనకు తాను ఏ దేశం మీద యుద్ధానికి ఎగబడలేదు. కాని చైనా, పాకిస్థాన్‌లు ఇండియా మీద దండెత్తినప్పుడు తగిన సమాధానాలు చెప్పగలిగింది. 1962లో చైనా హఠాత్తుగా ఇండియాపై దండెత్తడంతో ఉన్న సరిహద్దు దళాలతో సమాధానం చెప్పింది. ఇండియాకు చైనాతో 3,900కి.మీ సరిహద్దు కలిగి ఉంది. దాన్నే మాక్ మోహన్‌లైన్‌తో బ్రిటిషువారు డిమార్క్ చేశారు. కాని చట్టబద్ధం చేయలేదు. అంతేగాక చైనా టిబెట్‌ను ఆక్రమించుకొనప్పుడు దలైలామా పాలకుడు ఇండియాకు పారిపోయి వచ్చి రాజకీయ ఆశ్రయం పొందుట వలన చైనా ఇండియాపై సంప్రదాయంగా విరోధం కలిగి ఉంది. టిబెట్, భూటాన్, నేపాల్‌లు బఫర్ రాజ్యాలుగా ఇండియా, చైనాల మధ్య ఉన్నాయి. ఇండియా సరిహద్దులు అప్పర్ హిమాలయాల దగ్గర నుండి ఈశాన్య అరుణాచల్ వరకు సరిహద్దు ఉంది. ఇందులో చాలా ప్రాంతం మంచుతో కప్పి ఉంటుంది. చైనా ఇండియా తటస్థంగా 1964 మధ్యకాలంలో ఈ రెండు దేశాల మధ్య ప్రధాని రాజీవ్ గాంధీ దౌత్య సంబంధాలు నెలకొల్పారు. ఆ తరువాత నేటి విదేశాంగ మంత్రి జయశంకర్ దౌత్యవేత్తగా పనిచేశారు. 2020కు ముందు నెపాల్ సరిహద్దు ప్రాంతంలో డోక్లాం ఏరియాలో ఇళ్లు, రోడ్లు నిర్మాణాలు చేయడం ఇండియా దాన్ని వ్యతిరేకించి నిలిపివేయగలిగింది. చైనా ఇండియా పట్ల తరచూ సరిహద్దు ఉల్లంఘనలకు పాల్పడుటకు కారణం ఇండియా ప్రచ్ఛన్న యుద్ధానంతరం, అలీన విధానాన్ని వదలివేసి అమెరికా అండతో 2వ న్యూక్లియర్ పరీక్షను జరిపింది. 2016 కాలంలో మిస్సైళ్ల ఉత్పత్తిని ప్రారంభించింది. ఇండియా ఏకైక అగ్రరాజ్యమైన అమెరికాకు ఫేవరేట్ నేషన్‌గా మారింది. చైనాను అమెరికా నియంత్రించే భాగంగా ఇండియాకు చేయూతనిచ్చి, ఇండియాను మధ్యవర్తిగా వ్యవహరించుటకు నియమించింది. హాంకాంగ్, ఆస్ట్రేలియా, జపాన్, ఇండియా, దక్షిణ పసిఫిక్ సముద్రంలోని దేశాల మీద చైనా దురాక్రమణకు పాల్పడకుండా అమెరికా ఒప్పందంలో చేరింది. ఇండియాను అభివృద్ధి పథంలో వదిలేస్తే చైనాకు ఆసియా దేశాలలో పోటీకి నిలబడుతుందని, ఈపై కారణాల వలన ప్రతిసారి సరిహద్దు సమస్యను లేపి తరచూ అరక్షణను చైనా సృష్టించుతుంది. ఐక్యరాజ్యసమితిలో సెక్యూరిటీ కౌన్సిల్‌లో



శాశ్వత సభ్యత్వాన్ని చైనా గట్టిగా వ్యతిరేకిస్తుంది. ఇప్పుడు ఇండియా చైనాతో వాణిజ్యం మీద షరతులు విధించింది. బిఆర్‌సి రోడ్డు నిర్మాణాన్ని చైనా మొదలుపెట్టలేదు. దానితో చికాకుతో ఇండియాపై సరిహద్దుల ఉల్లంఘనకు పాల్పడుతుంది. మొన్న ఏప్రిల్ నెలలో భారత హోంమంత్రి అమిత్‌షా అరుణాచల్‌ప్రదేశ్ సందర్శించినప్పుడు చైనా అరుణాచల్ మాదేనని క్లెయిమ్‌చేస్తుంది. అంతకుముందు సరిహద్దుల్లోనున్న గ్రామాల పేర్లకు చైనీస్ పేర్లు పెట్టింది. అదేవిధంగా చైనాలోని నదుల మీద పెద్ద ప్రాజెక్టులు కట్టి ఇండియా నది బ్రహ్మపుత్రకు నీరురాకుండా చేస్తుంది. అంతేకాక ఇండియాలోని అరుణాచల్‌ప్రదేశ్ పర్వత ప్రాంతంలో యురేనియం నిక్షేపాలుఉన్నాయి. బొగ్గు,అల్యూమినియం ఖనిజ లవణాలు లభ్యమవుతున్నాయి. దానిపై చైనా ఆశ పెంచుకొని అరుణాచల్ ప్రాంతమే తమదని పదేపదే చెబుతుంది. సరిహద్దులలో అలజడులు సృష్టించుటకు ప్రయత్నిస్తుంది. కాని ఇండియా హోం మంత్రి అరుణాచల్‌ను సందర్శించి సైనికస్థావరాలను కూడా సందర్శించి ఇండియా భూభాగం నుండి కొంచెం స్థలాన్ని కూడా ఇతరులు ఆక్రమించుటకు ఒప్పుకోమని ప్రకటించారు. ఇందుకు చైనా తన నిరసన తెలుపుతూ అరుణాచల్‌ప్రదేశ్‌లోని గ్రామాలు దక్షిణ టిబెట్‌లో భాగం అని ప్రకటించింది. చైనా ఇండియాలో తన సైన్యాన్ని యుద్ధసామాగ్రిని సరిహద్దులలో అప్రమత్తంగా ఉంచాయి. ఎప్పుడైనా రెండు దేశాల మధ్య ఘర్షణలు మొదల వ్వొచ్చుననే అనుమానం నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మూడు సంవత్సరాలలో రెండు, మూడు సార్లు తలపడ్డాయి కదా! సరిహద్దుల్లో ఘర్షణలు రాకుండా రెండు దేశాల మధ్య యుద్ధానికి తలపడకుండా 16సార్లు సైనికాధికారులు అంటే లెఫ్టినెంట్ జనరళ్ల మధ్య చర్చలుజరిగాయి. కాని రెండు దేశాల సైన్యం మధ్య అను మానాలు, పొరపొచ్చాలు వైదొల గలేదు. అమెరికా చైనానుండి ఇండియాకు ప్రమాదం వాటిల్లకుండా దక్షిణ పసిఫిక్ సముద్రాన్ని రక్షించుటకు స్క్వాడ్ ఒప్పందం కుదిర్చింది. అంతేగాక జి20 దేశాల గ్రూపుకు ఇండియాను అధ్యక్షత వహించుట వలన ఇండియాకు రక్షణ మద్దతు దొరుకుతుంది. చైనా అమెరికాను తైవాన్ విష యంలో పదేపదే ఛాలెంజ్ చేస్తుంది. తైవాన్ చుట్టుపక్కల సైనిక నౌకవిన్యాసాలు జరిపి తైవాన్ మీద యుద్ధానికి తలపడుతుంది. అమెరికా తైవాన్‌ను కాపాడుతుంది. 6వ దలైలామాను నిర్ణయిం చడంలో టిబెట్‌కు అవకాశం, చైనా ప్రభావం చూపుతుంది. అదే విధంగా ఇండియా మీద కూడా ఏదో ఒక సరిహద్దు ప్రాంతంలో అలజడులు సృష్టించి శాంతికి భంగం కలిగించనున్నది. చైనా, అమెరికా మధ్యనున్న శత్రుత్వంలో ఇండియానుపావుగా అమెరికా వాడుకుంటున్నది. చైనాను ఎదుర్కొనుటకు ఇండియా ప్రభుత్వం సరిహద్దులలో గ్రామాల అభివృద్ధి చేసి కావలసిన అవసరాలను, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేస్తుంది. ఇండియా తరువాతి దలైలా మాను నిర్ణయించడంలో నిశ్శబ్దాన్ని పాటిస్తుంది. కేంద్రంలోని మితవాదపార్టీ తన సోషల్ వ్యవస్థలు, మహాసభలు సరిహద్దు రాష్ట్రాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజల విద్య, ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించుతుంది.ముఖ్యంగా ఏదిఏమైనా నేటి పాలకులు సరిహద్దు రాష్ట్రాల అభివృద్ధికి, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించుతున్నాయి. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కౌన్సిల్ ఆరు రాష్ట్రాలలో కేపిటల్ హబ్‌లు ఏర్పాటు చేసి పలు అభివృద్ధికి ముఖ్యంగా సాంకేతిక సమాచార రంగాలలో చాలాకృషి సల్పుతుంది. ప్రధాని మోడీ ఈశాన్య రాష్ట్రాలు పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గౌహతి కేంద్రంగా ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి జరుగుతుంది. ఏదిఏమైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధతో పనిచేస్తూ అటు బర్మా, బంగ్లాదేశ్‌ల నుండిఇన్‌ఫిల్ట్రేషన్‌ను ఆపడానికి ప్రయత్నం జరుగుతూనే ఉంది. అందుకుగాను ఈశాన్య రాష్ట్రాలలో ప్రత్యేక పోలీసు చట్టాలను సస్పెండ్ చేసింది. దానితో అభివృద్ధి మరింత జరుగుతుందన్నారు. ●

# రాజధాని ప్రాంతంలో పేదలు ఉండకూడదా!

బొల్లిముంత సాంబశివరావు

మూడు రాజధానుల అంశం, అమరావతి ప్రాంతంలో పేదలకు ఇళ్లస్థలాల కేటాయింపుపై వైసీపీ, టిడిపి మధ్య విబేధాలు, విమర్శలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ఇందులో ఎవరి రాజకీయాల, ఆర్థికప్రయోజనాలు వారికి ఉన్నాయి. చివరికి పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వవద్దనే స్థాయికి ఈ విబేధాలు చేరాయి. అమరావతి రాజధాని ప్రాంతంలో పేదలకు ఇళ్లస్థలాల కోసం భూములు కేటాయింపుపై టిడిపి నాయకత్వంలోని కొందరు రైతులు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. రాజధాని ప్రాంతంలో పేదలకు భూములు ఇస్తే సమతుల్యత దెబ్బతింటుందని, అభివృద్ధి కుంటుపడుతుందని వింతగా చెబుతున్నారు. 2021లో రాజధాని అమరావతి ప్రాంతంలో పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చే చర్యలు వైసీపీ ప్రభుత్వం చేపట్టిన సందర్భంలో రైతులు హైకోర్టు నుంచి స్టే తెచ్చుకోవడంతో ఆ ప్రక్రియ మధ్యలోనే ఆగిపోయింది. 2022 అక్టోబర్‌లో వైసీపీ ప్రభుత్వం సిఆర్‌డిఏ చట్టం-2014కి మార్పులు చేసింది. చట్టంలోని సెక్షన్ 53(డి) ప్రకారం ల్యాండ్ పూలింగ్ కింద సేకరించిన మొత్తం భూమిలో ఐదు శాతం భూమిని గృహ నిర్మాణాలకు కేటాయించవచ్చన్న అంశాన్ని ఆధారం చేసుకుని రాష్ట్రప్రభుత్వం చట్టంలోని సెక్షన్ 41లో మార్పులు చేసింది. దీన్నే ఆర్5జోన్ అంటారు. సవరణలపై గవర్నర్ కూడా ఆమోదం తెలిపారు. గుంటూరుజిల్లా మంగళగిరి మండలంలోని కురగల్లు, నిడమర్రు, కృష్ణాయపాలెం, తుల్లూరు మండలంలోని మందడ, ఐనవోలు గ్రామాల పరిధిలోని భూములు 11 వందల ఎకరాలను ఇళ్ల నిర్మాణం కోసం కేటాయిస్తున్నట్లు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రకటించింది. గత సంవత్సరం చేసిన చట్టాలకు అనుగుణంగా 2023మార్చి 31న జీవోనెం.45 విడుదల చేసింది. గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో 50వేల మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వబోతున్నట్లు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వ జీవోపై స్టే ఇవ్వాలని రైతులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్ విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ అంశంపై హైకోర్టులోనే తేల్చుకోవాలని స్పష్టం చేసింది.ఈతీర్పు సందర్భంగా రైతులనుద్దేశించి ఇలా అన్నది. మీకిచ్చిన 35 సెంట్ల భూమి నుంచి పేదలకు స్థలం ఇస్తున్నారా! పేదలకు ఇళ్ల స్థలం ఇవ్వటం వలన మీకు వచ్చే నష్టం ఏమిటి? అని పిటిషనర్లను సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించినట్లు వార్తలు వచ్చాయి. మీకు ప్లాట్లు ఇస్తున్నప్పుడు పేదలకు ఇచ్చేస్థలాలను ఎందుకు అడ్డుకుంటు



న్నారని ప్రశ్నించినట్లు తెలుస్తున్నది. దీంతో తమ పిటిషన్లను, పిటిషన్‌దార్లు ఉపసంహారించుకున్నారు. స్టే కోసం రైతులు హైకోర్టును ఆశ్రయించారు.అందుకు హైకోర్టు కూడా నిరాకరించింది. రాజధానిలో పేదలకు భూములు ఇస్తే అది అభివృద్ధేనని, అన్ని వర్గాల ప్రజలు రాజధానిలో ఉండాలని చెప్పింది. తుది తీర్పుకు లోబడి పేదలకు పట్టాలు ఇవ్వాలని చెప్పింది. హైకోర్టు తీర్పుపై రైతులు సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఈ నేపథ్యంలో రాజధాని రైతుల తరపున న్యాయవాది సూరపనేని హైకోర్టు సిజెకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చేందుకు సన్నహాలు చేస్తున్నదని లేఖరూపంలో అనుబంధ పిటిషన్ వేశారు. విచారించిన హైకోర్టు దాన్ని కొట్టివేసింది. సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా ఇళ్ల స్థలాల పంపిణీపై స్టే ఇవ్వడానికి నిరాకరించడమే కాకుండా తుది తీర్పుకు లోబడి ఇళ్లస్థలాల ఇవ్వవచ్చని తీర్పుఇచ్చింది.వైసీపీప్రభుత్వం అందుకు లోబడి ఇళ్లపట్టాలు ఇస్తున్నట్లు ప్రకటించింది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాజధాని ప్రాంతంలోని అర్హులైన పేదలకు ఇళ్ల స్థలం ఇస్తానంటున్నది. అందుకు రాజకీయ కారణాలు ఏమైనా కావచ్చు. పాలక పార్టీల మధ్య వైరుధ్యాల మూలంగా వాటి వర్గ స్వభావానికి భిన్నంగా కొన్ని సందర్భాల్లో ప్రజలకు కొంత మేరకు ఉపయోగపడే కార్యక్రమాలు ప్రకటిస్తారు. జగన్మోహన రెడ్డి ప్రభుత్వంచేపట్టిన ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం అందులో భాగమే. వాస్తవంగా ఇళ్లస్థలానికి ఒకసెంట్ చాలదు. కనీసం రెండు సెంట్లుకావాలి. టిడిపిని దెబ్బకొట్టి రాజకీయ ప్రయోజనం పొందడం వైసీపీప్రభుత్వం ప్రధాన లక్ష్యంకాబట్టి సెంట్‌భూమిని ఇంటికి పరిమితం చేయడంలో వర్గ స్వభావం ఇమిడి ఉంది. ఇళ్లస్థలాల పంపిణీపై జరుగుతున్న విమర్శల్లోభాగంగా పేదలకు, ధనికులకు మధ్య జరుగుతున్న పోరాటంగా ముఖ్యమంత్రి చెప్పడం వర్గపోరాటాన్ని అవహేళన చేయటమే. ఏ దేశమైనా, ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందడానికి శ్రామికులే మూలం. శ్రామిక శక్తే ఫ్యాక్టరీల నిర్మాణానికి,ఉత్పత్తులకు మూలమై ప్రజల అవసరాలను తీరుస్తుంది. శ్రామికుల శక్తినిదోచుకునే బడా పెట్టుబడిదారులు వేలాది కోట్లకు అధిపతులైనారు.పేదలు దుర్భర జీవితాలు గడుపుతున్నారు. శ్రామికులు లేకపోతే ఉత్పత్తి ఆగిపోయి మానవ మనుగడే స్తంభించిపోతుంది.అంతటి శక్తి కలిగినశ్రామిక పేదలు రాజధాని ప్రాంతంలోఉంటే సమతుల్యత దెబ్బతింటుందనడం పేదల ఎడలవారి స్వభావాన్ని తెలియచేస్తున్నది. రాజధానికి వెయ్యి ఎకరాల కన్నా ఎక్కువ అవసరం లేదని ఆనాడు చంద్రబాబు భూసేకరణకువ్యతిరేకంగా ఆందోళనలు చేసినసిపిఐ, సిపిఎం పార్టీలు నేడు టిడిపి కొమ్ముకాస్తున్నాయి. మూడు రాజధానుల ప్రతిపాదనకు వ్యతిరేకంగా టిడిపిని మించి ఆందోళనలు చేస్తున్నఈ పార్టీలు పేదలకు ఇస్తామన్న ఇళ్ల స్థలాలను అడ్డుకునే వారికి వ్యతిరేకంగా ఎందుకు ఆందోళనలు చేయడం లేదు. ●

# ప్రజావాక్కు



## పెద్దనోట్ల రద్దు కల్లోలం సృష్టించనుందా?

ఆరేళ్లక్రిందట పెద్దనోట్లరద్దుతో ప్రజల్ని తిరిగి తీవ్ర ఇబ్బందులకు గురిచేసి, దేశవ్యాపారాన్ని అస్తవ్యస్తం చేయడంతో ఆర్థిక వ్యవస్థకు తగిలిన దెబ్బ సామాన్యమైంది కాదు. 2015-16 ఆర్థిక సంవత్సరంలో నమోదైన జిడిపిలో 8.2 శాతం వృద్ధి రేటును మళ్లీ ఇప్పటి వరకు సాధించలేకపోయింది. మనదేశంలో నోటు రద్దయిన వెంటనే 2018-19 అంటే మూడేళ్లలోనే 6.1 శాతానికిదిగజారిపోయింది.అప్పట్లోపూర్తిగా మూతపడిన చిన్న, మధ్యతరహావ్యాపారాలుమళ్లీ తెరుచుకోలేదు.పెద్దనోట్లు ఇబ్బడిముబ్బడిగా డిపాజిట్ కావడంతో బ్యాంకులు రుణవితరణను పెంచింది. దీనితో మొండి బకాయిల్ని 2016 మార్చిలో 7.6 శాతం,2017 మార్చిలో 9.6 శాతం, 2018 మార్చిలో 11.2 శాతం పోగు చేసుకున్నాయి.దేశంలోనే మొత్తం వాణిజ్య బ్యాంకుల స్థూల ఎన్‌పిఏలు రెండేళ్లలో 7.5 శాతం నుంచి 11.2 శాతానికి రికార్డు స్థాయికి పెరిగిపోయాయి.

-డాక్టర్ కోలావాలం రామ్ కిశోర్, వరంగల్

## అధికార మార్పిడి జరిగేనా?

వరుస ఓటములతో కృంగికృశించిపోయిన కాంగ్రెస్ పార్టీకి కర్ణాటక గెలుపువెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చి ఉంటుంది. ఆ పార్టీ నాయకులలో కొండంత విశ్వాసాన్ని నింపి ఉంటుంది. అయితే ఈ విజయం ఆ పార్టీకి అంత సులభంగా దక్కలేదు. నాయకులు, కార్యకర్తలు ఏకమై ఐకమత్యంతో పనిచేయడం వల్లనే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయంసాధించగలిగింది.కర్ణాటకఅనే కాదు గత సంవత్సరం చివరిలో జరిగిన హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికల్లోనూ గెలచి కాంగ్రెస్ పార్టీ ఆ రాష్ట్రంలోనే అధికారంలోకి రాగలిగింది. రెండురాష్ట్రాలలో అధికారంలో ఉన్న బిజెపిని మట్టికరిపించగలిగింది.అధికార టిఆర్ఎస్‌కి చెక్‌పెట్టిఇంటికిపంప గలుగుతుందా? ఆపార్టీ హ్యాట్రిక్ ఆశలపై నీళ్ల చల్లగలుగుతుందా? బిజెపిని మరోమారు మూడోస్థానానికి పరిమితం చేయగలుగుతుందా? తెలంగాణలో ఏం జరగబోతోంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## రీకాల్ చేసే చట్టం చేయాలి

ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి నాయకులను రీకాల్ చేసేవిధానాన్నిఅమలుచేయాలి.నాయకున్ని రాజ్యాంగ బద్ధంగా ఎన్నుకున్నాక ఆ వ్యక్తి ఐదు సంవత్సరాల పాటు ఏం చేసినా చెల్లుతుంది అనేలాఉంది.ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించే నాయకుని అడిగే హక్కు ఉన్న చోట మాత్రమే దోపిడీ వ్యవస్థ తగ్గుతుంది.

-గడ్డం వేణు, భూపాలపల్లిజిల్లా

## మానవ చర్యలతో జీవుల అంతర్ధానం

భూమ్మీద మనిషితో సహజీవనం చేసేజీవులు శరవేగంతో అంతరిస్తున్నాయి. గత 50ఏళ్ల నుంచి వెన్నెముక గల ప్రాణులు సగటున 68 శాతం మేరకు తగ్గిపోయాయి. ప్రస్తుతం 35వేల జాతులుఅంతరించే దశలోఉన్నాయి.ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ చెబుతున్న మాట ఇది. ఒక్క 20వ శతాబ్దంలోనే దాదాపు543సకశేరుకాలు అంతర్ధానమైనట్టు పరిశోధన పత్రాలు పేర్కొంటున్నాయి. దీనికి ఒకరకంగా మనల్నే నిందించుకోవాల్సి ఉంటుంది.భూగోళం ప్రస్తుతం ఎదుర్కొంటున్న పర్యావరణ సంక్షోభానికి మనిషే ప్రధాన కారణమన్నది కాదనలేని సత్యం.పారిశ్రామిక విప్లవం ఆరంభమైనప్పటి నుంచే ఇది మొదలైంది. గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలు,ఓజోన్‌పొర తగ్గటం దగ్గర్నుంచి అడవులనరికివేత, ప్లాస్టిక్ వ్యర్థాలు, అన్నీ పర్యావరణానికి హాని చేస్తూనే వస్తున్నాయి.జీవుల మనుగడను ప్రమాదకర పరిస్థితుల్లోకి నెట్టేస్తూనే ఉన్నాయి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

## ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

నిత్యవసర, విద్యుత్, రవాణా, గ్యాస్ వంటి మానవ వినియోగ వస్తువుల ధరలు గత రెండేళ్లలో విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వ ఉద్యోగ, పింఛన్‌దారులకు చెల్లించవలసిన కరవు భత్యం (డిఏ) చెల్లించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది. వేతన సవరణ బకాయిలు, సరెండర్ లీవ్, జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ రుణాలు,రవాణాఛార్జీలు,అలాగే మరణించిన ఉద్యోగులకు చెల్లించవలసిన రాయితీలు గత మూడేళ్లగా చెల్లించకపోవడంతోతీసుకునే వేతనానికి ఖర్చులకు పొంతన లేక దర్జాగా బతికిన ఉద్యోగులు అప్పులపాలై అవహేళనకు గురై మానసిక వేదనను అనుభవిస్తున్నారు. పెరుగుతున్న ధరలననుసరించి కేంద్రప్రభుత్వంప్రకటించినట్లు రాష్ట్రప్రభుత్వ, విశ్రాంత ఉద్యోగులకు వెంటనే డిఏ, ఇతర బకాయిలు,రాయితీలు చెల్లించాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

## కలుషితం అవుతున్న జలాలు

దేశంలో చాలా ప్రాంతాల్లో మానవ వ్యర్థాలను మురుగు కాలువల్లోకి వదులుతున్నారు.దానివల్ల అనేక ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇప్పుడు అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికతతో వ్యర్థాల తొలగింపునకు మెరుగైన యంత్రాలను వాడేలా ప్రణాళికలను సిద్ధంచేయాలి.మురుగునీరు, ఇతర వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రదేశంలోనే వాటిని సురక్షితంగా భూమిలోకి పంపించే పద్ధతులను ప్రోత్సహించాలి. అందుకోసం ప్రత్యేక గుంతలు, ఏర్పాటు చేసుకునేలా చూడాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

# తొమ్మిదేళ్లలో రైతు ఆదాయం రెట్టింపయిందా?

నీరుకొండ ప్రసాద్

మే 26వ తేదీకి ప్రధాని నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు పూర్తిఅవుతుంది. దేశ ప్రజలకుఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ అసమర్థ, అసంబద్ధ పాలనా విధానాల ద్వారా దేశ ఆర్థిక, సామాజిక జనజీవనాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టారు. 2014 ఎన్నికల్లో అభివృద్ధి అజెండాతో కొత్తతరం నేతగా మోడీ తెరపైకి రావడంతో దేశ ప్రజలు బ్రహ్మరథం పట్టారు.తమ జీవితాల్లో ఏదో అద్భుతమైన మార్పు జరగబోతుందని ప్రజలు ఆశపడ్డారు. రాజకీయ వ్యవస్థను మెరుగుపరచి, ఆర్థికవ్యవస్థను పటిష్టపరిచి అందరి శ్రేయస్సు కోసం నిర్ణయాలు తీసుకునే సమర్థవంతమైన నేత మన ముందుకువచ్చారని సంబరపడ్డారు. అద్భుత ప్రసంగాలు, అమోఘమైన వాగ్దానాలు, హావభావ విన్యాసాలు, ఆచరణ ఎరుగని ఆదర్శాలతో దేశ ప్రజలను బురిడీ కొట్టించి అధికారంలోకి వచ్చిన మోడీ దేశాన్ని అన్నివిధాలా అధోగతిపాలు చేశారు.2014 ఎన్నికలకు ముందు ప్రజలు తీవ్రంగా ఎదుర్కొంటున్న వ్యవసాయ సంక్షోభం, నిరుద్యోగం, అవినీతి అంశాలను మోడీ ఎన్నికల అస్త్రాలుగా మలుచుకున్నారు. దేశంలోని అవినీతిపరులు దేశ సంపదను లూటీ చేసి స్విస్ బ్యాంకుల్లో లక్షల కోట్లు దాచుకున్నారని, దానిని దేశ ప్రజలకు పంచితే ఒక్కొక్కరికి 15లక్షల రూపాయలు వస్తాయని ప్రతిఒక్కరి అకౌంట్‌లో వేస్తామని మోడీ వాగ్దానం చేశారు. ప్రతి సంవత్సరం వేలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.ఆత్మహత్యలు నివారించడానికి రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెట్టింపు ఆదాయం పెరిగే విధంగా చేస్తామన్నారు. రెట్టింపు మాట దేవుడెరుగు పెట్టుబడి వ్యయాన్ని రెట్టింపు చేశారు. ఉపాధి అవకాశాలు లేక యువత శక్తి వృథా అవుతున్నది. అందువల్ల ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఈ హామీలను సాధించగలిగే శక్తి, యుక్తి, దేశాన్ని ముందుకు తీసుకుపోయే సామర్థ్యం నరేంద్రమోడీకి మాత్రమే ఉందని ఊదరగొట్టారు కమలనాథులు. దేశంలో అత్యధిక మంది ఆధారపడి ఉన్న వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు మోడీ ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదు. ప్రభుత్వ విధానాల వల్ల విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల ధరలు భారీగా పెరిగిపోయాయి. రైతుపండించిన పంటలకు గిట్టుబాటుధరలు లేక రైతులు వ్యవసాయాన్నే మానేసే పరిస్థితి తెచ్చారు. వ్యవసాయ సంక్షోభం తీవ్ర రూపందాల్చింది. వ్యవసాయ కూలీలకు జీవనాధారంగా ఉన్న జాతీయ గ్రామీణఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచారు. వ్యవసాయరంగం స్థితిగతులు మార్చే ప్రయత్నం జరగలేదు. వ్యవసాయాన్ని సంక్షోభం నుండి గట్టెక్కించే రైతుల ఆత్మహత్యలు నివారించే చర్యలు చేపట్టలేదు. ప్రధాన వ్యవసాయరంగం తిరోగమనంలోకి నెట్టారు. మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఒక్కసారి కూడా మీడియా సమావేశం జరుపలేదు.ఎన్నికలముందు చెప్పింది వేరు, నేడు చేస్తున్నది వేరు. తొమ్మిదేళ్లనాడు చెప్పిన దానికి, చేసిన దానికి ఎక్కడా పొంతన లేదు. తొమ్మిదేళ్లుగా వాగ్దానాల వరద పారించారు తప్ప అవి వాస్తవ రూపం దాల్చలేదు. ఆకలి, ఆవిద్య,అనారోగ్యం, మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధి వంటి ప్రాథమిక సమస్యలు పరిష్కరించలేకపోయారు. సమాఖ్య భావనకు తూట్లు, రాజ్యాంగ వ్యవస్థలపై దాడులు, ప్రశ్నించే గళాలకు సంకెళ్లు నిత్యకృత్యమయ్యాయి. దేశాన్ని తిరోగమన బాటపట్టించారు. కాంగ్రెస్ పార్టీకి 60 ఏళ్లు అధికారం ఇచ్చారు. నాకు 60రోజులు చాలు అచ్చేదిన్ తెస్తాను అని దేశ ప్రజలను నమ్మిం చారు.నేడు అచ్చేదిన్ అంటూ ఆశలు పెట్టి ఆవిష్కరించిన సుందర స్వప్నం కరిగిపోయింది. అక్షరాల మోడీ పాలన మేడిపండును తలపిస్తున్నది. మేక్ ఇన్ ఇండియా ఫెయిల్, డిజిటల్ ఇండియా ఫ్లాప్,స్మార్ట్‌సిటీస్ ఫ్లాప్, స్టార్టప్ ఇండియా ఫెయిల్,స్కిల్ఇండియా ఫెయిల్,ఫసల్ బీమా ఫెయిల్, బ్యాంకుల లూటీ, నల్లధనం వెనక్కి తేవడంపై తెల్లమొహం, పేదల ఖాతాల్లో 15లక్షలువేయడంమోసం, యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పన దగా, ఆర్థిక నేరగాళ్లపై చర్యలు అంటూ ఆర్థిక నేరగాళ్లను అక్కున చేర్చుకోవడం, చట్టాలను చుట్టాలుగా మార్చుకోవడం తప్ప గతాన్ని తవ్వడం తప్ప దేశానికి తానుఏం చేశారో చెప్పలేని దుస్థితి. ఒక సామాన్యుడు దేశ ప్రధాని అయితే సామాన్యుల కష్టాలు తెలిసిన వాడుగా దేశాన్ని పాలిస్తారని ప్రజలు భావించారు. ప్రభుత్వాలు ఉన్నది ప్రజల ఆర్థిక జీవన ప్రమాణాలు పెంచడానికా? లేక వారి జీవన ప్రమాణాలు పణంగా పెట్టి ఆదాయం సమకూర్చుకోవడానికా? నిత్యావసర వస్తువుల ధరలు, వంటగ్యాస్ ధరలు, వంటనూనెల ధరలు మంటలు మండుతున్నాయి.ఆ మంటల్లో సామాన్య,మధ్య తరగతి ప్రజల జీవితాలు మగ్గిపోతున్నాయి. ఒకవైపు పడిపోతున్న నిజ ఆదాయాలు, మరోవైపు ఆకాశాన్ని అంటుతున్న ధరలతో అసంఖ్యాక అభాగ్యుల పరిస్థితి దారుణంగా తయారైంది. మోడీపాలనకు ముందు వంటగ్యాస్ ధర రూ.450 ఉంటే నేడు రూ.1175 అయింది. పెట్రోలు రూ.70 నుండి రూ.110కి, డీజిల్ రూ.55 నుండి రూ.97కు, వంటనూనె రూ.83 నుండి రూ. 175కు పెరిగి పోయాయి.ఈ ధరాభారం మోయలేక సామాన్యుల నడ్డి విరుగుతున్నది. డీజిలు,పెట్రోల్ ధరలు పెరగడంతో వ్యవ సాయ అనుబంధరంగాలు పూర్తిగా దివాలా తీశాయి. రైతులకు ఏం చేయాలో దిక్కుతోచడం లేదు. కాంగ్రెస్ కన్నా తాము విలక్షణమైన రాజకీయ పక్షంగా ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన మోడీ కాంగ్రెస్ కంటే ఎక్కువగా రాజకీయాల్లో మునిగితేలారు. దేశ ప్రజాస్వామ్యానికి చీకట్లు కమ్ముకొన్నాయి.నాసిరకం నాయకత్వం దేశానికి పెనుప్రమాదంగా పరిణమించింది. కావునా ఇటువంటి పరిస్థితుల్లో దేశాన్ని ముక్త్ భారత్ చేయడం తప్ప మరో మార్గం లేదు. అప్పుడే దేశ సమగ్రాభివృద్ధికి బాటలు పడగలవు. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గుజరాత్‌నుంచి ఢిల్లీ మండోలి జైలుకు గ్యాంగ్‌స్టర్ లారెన్స్ తరలింపు



**న్యూఢిల్లీ, మే 25:** డ్రగ్స్ స్మగ్లింగ్‌కేసులో గుజరాత్ ఏటిఎస్ పోలీసులు అరెస్టు చేసిన గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయిని ఢిల్లీలోని మండోలి జైలుకు తరలించారు. గురువారం తెల్లవారు రూమునే లారెన్స్‌ను పూర్తి బందోబస్తుమధ్య జైలుకు తీసుకువచ్చారు. ఈ గ్యాంగ్‌స్టర్‌ను గుజరాత్ ఏటిఎస్ సిబ్బంది ఏప్రిల్‌లో డ్రగ్స్ స్మగ్లింగ్ కేసులో అరెస్టుచేసారు. భద్రతా కారణాల రీత్యా అతడిని తీహార్‌జైలుకు కాకుండా మండోలి జైలుకు తరలించినట్లు అధికారులు తెలిపారు. తీహార్‌జైలులోనే ఈనెల 2వ తేదీ గ్యాంగ్‌స్టర్ టిల్లూ తాజ్‌పూరియాను హత్యచేసినందున భద్రత రీత్యా తీహార్ జైలుకుకాకుండా మండోలి జైలుకు తరలించినట్లు చెప్పారు. ఎన్ఐఎ నమోదుచేసిన కేసులో దర్యాప్తునిమిత్తం లారెన్స్‌ను గుజరాత్‌జైలునుంచి ఢిల్లీకి తీసుకువచ్చారు. దేశీయ విమానంలోనే బిష్ణోయిని తీసుకువచ్చినట్లు జైళ్లశాఖ డిజి సంజయ్ బనివాల్‌తెలిపారు. సరిహద్దులమీదుగా అక్రమ డ్రగ్స్ స్మగ్లింగ్‌చేస్తున్నాడన్న అభియోగాలపై బిష్ణోయిని తీసుకువచ్చారు. 40 కిలోల హెరాయిన్‌ను పాకిస్తాన్ వేపలపట్టే పడవలో అరేబియా తీరానికి రావడంపై నిఘా ఉంచిన గుజరాత్ ఏటిఎస్ సిబ్బంది పట్టుకున్నారు. ఈ గంజాయి విలువ 200 కోట్లుగా ఉంటుందని అంచనా. అలాగే పంజాబ్ గాయకుడు సిద్ధూ మూసేవాలా హత్యకేసులో కూడా లారెన్స్ ప్రధాన నిందితుడు. గత ఏడాదే పంజాబ్‌పోలీసులు లారెన్స్‌ను అరెస్టుచేసారు. బిష్ణోయి గ్యాంగ్‌సభ్యుని బ్రిటానియా చౌక్ ఫ్లై ఓవర్‌వద్ద ఎన్‌కౌంటర్‌లోమట్టుబెట్టారు. హతుడు యోగేష్ అలియాస్ హిమాంశు అని తేల్చారు. ఒక హత్యాయత్నంకేసులో అరెస్టు అయి గడచిన మూడేళ్లుగా తాత్కాలిక బెయిల్‌పై కొనసాగుతున్నాడు.

# పార్లమెంట్ ప్రారంభోత్సవ వివాదం



## విపక్షాలకు మోడీ స్ట్రాంగ్ కౌంటర్

**న్యూఢిల్లీ, మే 25:** పార్లమెంట్ నూతన భవనం ప్రారంభోత్సవంపై అధికార, విపక్ష పార్టీల మధ్య రాజకీయ దుమారం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఈ వేడుకను బహిష్కరిస్తూ విపక్ష పార్టీలు తీసుకున్న నిర్ణయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పరోక్షంగా తప్పుపట్టారు. ఆస్ట్రేలియాలోని ప్రతిపక్ష పార్టీలతో పోలుస్తూ ఘాటు విమర్శలు చేశారు. ఆరు రోజుల విదేశీ పర్యటనను ముగించుకొని మోడీ గురువారం ఉదయం భారత్ చేరుకున్నారు. ఈ క్రమంలో ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ప్రవాస భారతీయులతో జరిగిన సభను ప్రధాని ప్రస్తావిస్తూ, అందులో 20 వేల మంది పాల్గొన్నారు. ఆ దేశ ప్రధాని ఆంథోనీ అల్బనీస్, మాజీ ప్రధాని, ఇతర విపక్ష ఎంపీలు, నేతలు వచ్చారు. అధికార, ప్రతిపక్ష నేతలు తమ దేశానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ అందులో పాల్గొన్నారు. ఒక కమ్యూనిటీ ఈవెంట్‌కు వారంతా కలిసికట్టుగా హాజరయ్యారు. వారు ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రదర్శించారు అని మోడీ వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ప్రారంభోత్సవాన్ని విపక్షాలు బహిష్కరిస్తున్న నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీల తీరును ప్రధాని ఇలా పరోక్షంగా దుయ్యబట్టారు. ఇక కరోనా వైరస్ వ్యాప్తి తీవ్రస్థాయిలో ఉన్న సమయంలో భారత్ విదేశాలకు టీకాలు సరఫరా చేయడాన్ని అప్పట్లో విపక్ష పార్టీలు తప్పుపట్టాయి. ప్రధాని దాని గురించి కూడా ప్రస్తావిస్తూ, సంక్షోభ సమయంలో మోడీ ప్రపంచ దేశాలకు టీకాలు ఎందుకు ఇస్తున్నారని వారు ప్రశ్నించారు. ఇది బుద్ధుడు, గాంధీ తిరిగిన నేల. మనం మన శత్రువుల గురించి కూడా ఆలోచిస్తాం. మనం కరుణతో ప్రేరేపితమైన వ్యక్తులం అని ప్రధాని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, రాష్ట్రపతి లేకుండా పార్లమెంట్ కొత్త భవనాన్ని ఎలా ప్రారంభిస్తారని విపక్షాలు నిలదీస్తుండగా, గతంలో పార్లమెంటులోని అనుబంధ భవనాలకు అప్పటి ప్రధానులు ఇందిర, రాజీవ్ గాంధీలే ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారని బిజెపి విమర్శలను తిప్పికొడుతోంది. ఈ నెల 28న ప్రధాని మోడీ పార్లమెంటు కొత్త భవనాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి తాము హాజరుకాబోమంటూ 19 ప్రతిపక్ష పార్టీలు బుధవారం సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. దీనికి ప్రతిగా బిజెపి సహా 14 ఎన్‌డిఎ పక్షాలు స్పందించాయి. ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలకు విపక్షాలు తిలోదకాలిస్తున్నాయంటూ ప్రకటన విడుదల చేశాయి. ఇదిలా ఉండగా, శిరోమణ అకాలీదళ్, వైకాపా, బిజూ జనతాదళ్ హాజరవుతామని తెలిపాయి.

# తీవ్ర అనారోగ్యంతో వాష్‌రూంలో కుప్పకూలిన సత్యేంద్రజైన్

**న్యూఢిల్లీ, మే 26:** దేశ రాజధాని ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యేంద్ర జైన్ మరోసారి అస్వస్థతకు గురయ్యారు. ఆయన గురువారం ఉదయం తీహార్ జైలులోని బాత్రూమ్‌లో కళ్లు తిరిగి పడిపోయారు. దీంతో జైలు అధికారులు సత్యేంద్ర జైన్‌ను వెంటనే పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆసుపత్రికి తరలించారు. కాగా జైన్ గడచిన వారం రోజుల్లో అనారోగ్యంతో రెండుసార్లు ఆసుపత్రిలో చేరారు.



తీహార్ జైలు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, బుధ వారం రాత్రి సత్యేంద్ర జైన్ తన వార్డులోని బాత్రూమ్‌లో పడిపోయారు. దీనికి ముందు మే 22న అనారోగ్యం కారణంగా సత్యేంద్ర జైన్‌ను ఢిల్లీ పోలీసులు సఫ్దర్ జంగ్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం తిరిగి జైలుకు తీసుకు వచ్చారు. అయితే బాత్‌రూమ్‌లో పడిపోవడంతో ఆయన వెన్నముకకు గాయమైనట్లు తెలుస్తోంది. కాగా మాజా మంత్రి జైన్ మనీ లాండరింగ్ కేసులో నిందుతునిగా ఉన్నారు. అందులో భాగంగానే జైలు శిక్ష అనుభ విస్తున్నారు. కొంత కాలంగా వెన్నెముక సమస్యతో బాధపడుతున్న జైన్ పలుమార్లు బెయిల్‌కు ప్రయత్నించి నప్పటికీ, న్యాయస్థానాల్లో ఆయనకు ఊరట లభించడంలేదు. ఈ క్రమంలో తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. ఆయన తరపున పిటిషన్ వేసిన సీనియర్ అడ్వకేట్ అభిషేక్ మను సింఘ్వీ, జైల్లో ఉన్న సమయంలో జైన్ 35 కిలోల బరువు తగ్గారని ధర్మాసనం ముందు విన్నవించారు. పరిగణనలోకి తీసుకున్న సుప్రీం ధర్మాసనం, పిటిషన్ అత్యవసర విచారణ కోసం వెకేషన్ బెంచ్‌ను ఆశ్రయించేందుకు అవకాశం కల్పించింది.

# ప్రపంచంలోనే అతిపెద్ద హైవే

## దీనిపై ప్రయాణిస్తూ 14 దేశాలు చుట్టేయొచ్చు

**న్యూఢిల్లీ, మే 25:** ఏ దేశంలోని రోడ్లయినా వివిధ ప్రాంతాలను కలుపుతాయనే విషయం మనకు తెలిసిందే. వివిధ రోడ్లపై ప్రయాణించడం ద్వారా మనం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చేరుకోవచ్చు. అయితే కొన్ని రోడ్లు చిన్నవిగా, మరికొన్ని రోడ్లు పెద్దవిగా ఉండటాన్ని మనం గమనించే ఉంటాం. మనదేశంలోని అతిపెద్ద రోడ్డు వషయానికివస్తే అది నేషనల్ హైవే 44. ఇది 3,745 కిలోమీటర్ల దూరం కలిగి ఉంది. ఇది కన్యాకుమారితో మొదలై శ్రీనగర్ వరకు ఉంటుంది. అయితే ప్రపంచంలో దీనికి మించిన అతిపెద్ద హైవే ఉందని, దానిపై



ప్రయాణిస్తే ఏకంగా 14 దేశాలు చుట్టేయవచ్చనే సంగతి తెలుసా? ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికాలను కలిపే పాన్ అమెరికా హైవే ప్రపంచంలోనే అతి పెద్ద రహదారి. అలస్కాలో మొదలై అర్జెంటీనా వరకూ ఈ రహదారి కొనసాగుతుంది. రెండు మహా ద్వీపాలను అనుసంధానించే ఈ సింగిల్ రూట్ నిర్మాణానికి 1923లో తొలి అడుగు పడింది. ఈ హైవేను మొత్తం 14 దేశాలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. కాగా ఈ రహదారిలోని 110 కిలోమీటర్ల ఒక భాగం నిర్మాణం ఇప్పటివరకు పూర్తి కాలేదు. ఈ భాగాన్ని డారియన్ గ్యాప్ అని అంటారు. ఇది పనామా, కొలంబియాల మధ్య ఉంది. కాగా ఈ డారియన్ గ్యాప్ ప్రాంతం కిడ్నాప్‌లు, డ్రగ్ ట్రాఫికింగ్, స్మగ్లింగ్ తదితర అక్రమ కార్యకలాపాలకు నిలయంగా మారింది. దీంతో జనం ఈ మార్గాన్ని దాటేందుకు బోటు లేదా ఫ్లైట్ మాధ్యమంలో బైపాస్ చేస్తారు.

# హింసతో అట్టుడికే మణిపూర్‌లో 3రోజులు బసచేస్తా

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**ఇంఫాల్, మే 25:** హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్‌ను సందర్శించనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించారు. అయితే ఈశాన్యరాష్ట్రంలోప్రజలు శాంతిభద్రతల నిర్వహణకు సహకరించాలనికోరారు. కోర్టు తీర్పుపై మణిపూర్‌లో రెండు జాతులమధ్యవైరం పెరిగింది. ప్రతి ఒక్కరికీ న్యాయంజరుగుతుందని, శాంతియుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. సత్వరమే మణిపూర్‌వెళ్లి చర్చలుజరుపుతామని, అక్కడే మూడురోజులపాటు బసచేసి మణిపూర్ ప్రజలు ఆందోళన చేస్తున్న గ్రూపులతో చర్చలు జరిపి శాంతిని నెలకొల్పేందుకు తనవంతు కృషిచేస్తానని గువాహతికి వచ్చిన అమిత్‌షా చెప్పారు. ఒక వ్యక్తి చనిపోగా నాలుగు ఇళ్లు దగ్ధంచేసారనిఅధికారులు వెల్లడించారు. ఇప్పటివరకూ జరిగిన అల్లర్లలో 70 మంది చనిపోగా రెండువేలకుపైగా ఇళ్లు ధ్వంసం అయినట్లు తేలింది. వేలాదిమంది ఇళ్లనువీడి సరిహద్దు రాష్ట్రాలకు వలసపోతున్నారు. రాష్ట్రంలోని కుకీ, మైటీ తెగలమధ్యనే ఈ పోరునడుస్తోంది. తమకు రిజర్వుచేసిన ప్రాంతాల్లో భూములు సేకరించుకునేందుకు అనుమతించాలని ఇతర ట్రైబల్‌గ్రూపులనుంచి తమకు కేటాయించిన భూములను సేకరించేందుకు అనుమతించాలని మైటీ ప్రజలుకోరుతున్నారు. రాష్ట్రంలో మిలిటరీ బృందాలు తిరుగుతున్నాయి. కొన్ని వారాలనుంచి కర్ఫ్యూ కూడా అమలవుతోంది. రాష్ట్రమంత్రి గోవిదాస్ కొంతౌజామ్ ఇంటిని సైతం ఆందోళనకారులు ధ్వంసంచేసారు. మిలిటెంట్లు, కొన్ని తెగలమధ్య కొన్ని దశాబ్దాలుగా ఈశాన్యప్రాంతంలో పోరు జరుగుతోంది. మరింతగా తమకు స్వయంప్రతిపత్తిని కల్పించాలని వారంతా డిమాండ్‌చేస్తున్నారు. 1950నుంచి చూస్తే మణిపూర్‌లో కనీసం 50వేలమందికిపైగా హతులయినట్లు చరిత్ర చెపుతోంది.

# ఎయిర్‌పోర్టులో అధికారి పట్ల మోడీ తీవ్ర అసహనం



**న్యూఢిల్లీ, మే 25:** ప్రధాని మోడీ విదేశీ పర్యటన ముగించుకుని ఢిల్లీ చేరుకున్న సంగతి తెలిసిందే. అయితే విమానం దిగి వస్తుండగా ఓ అధికారి పట్ల ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేయడం వీడియోలో రికార్డయింది. మోడీ నడుచుకుంటూ వస్తుండగా ఆ అధికారి నమస్కారం చేస్తూ మోడీ సమీపానికి వెళ్లారు. దాంతో ఆగిపోయిన మోడీ వెనక్కి వెళ్లాలని ఆ అధికారికి సూచించారు. మోడీ ఏం చెబుతున్నారో ఆ అధికారికి అర్థం కాకపోవడంతో కాసేపు గందరగోళం నెలకొంది. దాంతో మోడీ మరింత అసహనానికి లోనయ్యారు. బాగా వెనక్కి వెళ్లు అంటూ చేతులు ఊపుతూ సంజ్ఞలు చేశారు. అక్కడున్న ఇతరులు ఆ అధికారిని వెనక్కి వచ్చి నిలుచోవాలని సూచించారు. ఆ వ్యక్తి వెనక్కి వచ్చి నిలుచోవడంతో అప్పుడు మోడీ అందరికీ నమస్కారం చేసుకుంటూ ముందుకు కదిలారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. కాంగ్రెస్ ఎంపి, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఈ వీడియోపై విమర్శనాత్మకంగా స్పందించారు. కొరియోగ్రఫీకి గురువు అన్నదగ్గ వ్యక్తి ఏం చేశాడో చూడండి అంటూ ఆ వీడియోను రిట్వీట్ చేశారు. ప్రతి చోట అందరి దృష్టి తనపై ఉండేలా చూసుకోవడంలో మోడీ దిట్ట అని, తాను తప్ప ఇంకెవరూ కనిపించకూడదని భావిస్తుంటారని విపక్ష నేతలు ప్రధానిపై విమర్శలు చేస్తుండటం తెలిసిందే.

# ప్రపంచ దేశాల్లో 68.92 కోట్లకు పెరిగిన బాధితులు

## 68.82 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మే 25:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గురువారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.92 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 68.82 లక్షలమంది చనిపోయారు. మరో 38,216 మందిపరిస్థితి ఆందోళనంగా ఉంది. రికవరీలు 66.16 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమందివరకూ ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.93 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 20.60 లక్షలమంది చనిపోయారు. మరో 5798 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.52 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.66 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.68 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.33 లక్షలమందిచనిపోయారు. మరో 6244 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.09లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.73 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.46 లక్షలమంది చనిపోయారు. మరో 15,416 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమందిచనిపోయారు. మరో 10,124 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,84,285 మందిపరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,765 చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,79,296 మంది పరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో 1.43 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 27,858 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.41కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,45,344 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు వెలువరించాయి.

# ఆర్థికమాంద్యంవైపు దూసుకెళుతున్న జర్మనీ!

**బెర్లిన్, మే 25:** ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా కొనసాగుతున్న యూరోప్‌లోని అతిపెద్ద దేశం జర్మనీ ఆర్థిక మాంద్యం దిశగా వెళుతోంది. ఆదేశ కరెనీ యూరో గురువారం భారీగా క్షీణించింది. అదే సమయంలో అమెరికా డాలర్ రెండునెలల గరిష్టానికి చేరింది.జర్మనీ ఆర్థికవ్యవస్థ మొదటి త్రైమాసికంలో స్వల్పంగా తగ్గింది. 2022 నాలుగోత్రైమాసికంలో ప్రతికూల వృద్ధిరేటుతో ఆర్థిక మాంద్యంలోకి ప్రవేశించిందని రేటింగ్ సంస్థలు పేర్కొంటున్నాయి. అంతర్జాతీయ రేటింగ్స్ ఏజెన్సీ ఫిట్చ్ అమెరికాకు ట్రిపుల్‌ఎ డెట్‌రేటింగ్స్ ఇచ్చింది. ప్రతికూల రేటింగ్‌లోనే కొనసాగించింది. ప్రజాప్రతినిధులు ప్రత్యేకించి రిపబ్లికన్లు రుణపరిమితి సీలింగ్‌ను పెంచకపోతే ఆదేశం కూడా అభివృద్ధికి బదులు తిరోగమనంలో ఉంటుందని అంచనావేసింది. యూరోప్ దేశాల్లోనెలకొన్న అనిశ్చితుల కారణంగా యూరో కరెన్సీ కొన్నినెలల కనిష్టానికి చేరింది. తాజాగా ఈ ఆర్థిక క్షీణత మొదట యూరోప్‌లోని జర్మనీనుంచే వచ్చింది. మొదటి త్రైమాసికంలో స్వల్పంగా క్షీణించిన ఆర్థికవ్యవస్థ రానురాను ప్రతికూల వృద్ధితో 2022 నాలుగోత్రైమాసికంలో మాంద్యంలోకి దిగిపోయింది. యూరో కరెన్సీ 0.2శాతం క్షీణించి రెండునెలల కనిష్టాన్ని నమోదుచేసింది. డాలరుతోపోలిస్తే 1.0715గా నమోదయింది. స్టెర్లింగ్ 0.1శాతం క్షీణించింది. ఏప్రిల్ మూడునాటిక్షీణత నమోదుచేసింది. డాలరుతో పోలిస్తే 1.2332గా నమోదయింది. ఇక డాలరుతో




యెన్ చెలామణి 139.705గా నమోదయింది. 0.1శాతం క్షీణించి 139.345గా ఉన్నట్లు రేటింగ్ సంస్థలు అంచనావేసాయి. చైనా కరెన్సీ యువాన్‌కూడా ఆరునెలల కనిష్టానికి చేరింది. డాలరుతోపోలిస్తే 7.0903గా నమోదయింది. ఆస్ట్రేలియా డాలరు కూడా ఆరున్నరనెలల కనిష్టాన్ని నమోదుచేసింది. అమెరికా డాలరుతోపోలిస్తే 0.6523గా చెలామణి అయింది. ఇక న్యూజిలాండ్ డాలర్‌నుచూస్తే అమెరికా డాలరుతోపోలిస్తే 2.2శాతం క్షీణించింది. మరింతగా 0.4శాతం క్షీణిస్తుందని నవంబరు మధ్యస్తంనాటికి దారుకు 0.6077గా ఉంటుందని వెల్లడించారు.

# అమూల్‌పై తమిళనాడులో ఆందోళన

## కేంద్రం జోక్యం కోరిన సిఎం స్టాలిన్


**గాంధీనగర్, మే 25:** గుజరాత్‌కు చెందిన పాల ఉత్పత్తుల సంస్థ అమూల్‌పై ఇటీవలే కర్ణాటకలో ఎన్నికల ముందు పెద్ద దుమారం లేవడం చూశాం. కర్ణాటక ఎన్నికలు ముగిశాయి. ఇప్పుడు పొరుగురాష్ట్రం తమిళనాడులోనూ అమూల్ పట్ల స్థానికుల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది. ఏకంగా ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కేంద్రం జోక్యం కోరుతూ హోంశాఖ మంత్రి అమిత్ షాకు లేఖ




రాశారు. తక్షణమే తమిళనాడు నుంచి అమూల్ పాలు సేకరించకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమిళనాడులో పాడి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అమూల్ తరఫున కైరా డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ పాలు సేకరిస్తున్న విషయాన్ని స్టాలిన్ ప్రస్తావించారు. అమూల్ తనకున్న మల్టీ స్టేట్ కోఆపరేటివ్ లైసెన్స్ ఆధారంగా తమిళనాడులోని కృష్ణగిరి జిల్లాలో పాల ప్రాసెసింగ్, చిల్లింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చినట్లు స్టాలిన్ పేర్కొన్నారు. కృష్ణగిరి, ధర్మపురి, వెల్లోర్, రాణీపేట్, తిరుపత్తూర్, కాంచీపురం, తిరవళ్లూర్ జిల్లాల్లో అమూల్ పాలు సేకరించనున్నట్లు వివరించారు. కోపరేటివ్ సంస్థలు వేటికవే వాటి పరిధిలో పాల సేకరణకు పరిమితం కావాలన్నది సాధారణ నిబంధన అని, ఇలా ఇతర ప్రాంతాల్లో పాల సేకరణ అన్నది క్షీర విప్లవ స్ఫూర్తికి వ్యతిరేకమన్నారు. దీనివల్ల కొన్ని ప్రాంతాల్లో పాలకు కొరత ఏర్పడుతుందన్న ఆందోళన వ్యక్తం చేశారు. పాలను సేకరించి మార్కెటింగ్ చేసే కోఆపరేటివ్ సంస్థల మధ్య అనారోగ్యకర పోటీకి అమూల్ తీసుకున్న నిర్ణయం వీలు కల్పిస్తుందన్నారు. కనుక వెంటనే జోక్యం చేసుకుని తమిళనాడులో పాలు సేకరించకుండా అమూల్‌ను నిరోధించాలని స్టాలిన్ కోరారు.

# అజ్ఞాత వ్యక్తికి రూ.12 కోట్ల లాటరీ

**తిరువనంతపురం, మే 25:** కేరళలో ఓ వ్యక్తికి రూ.12 కోట్ల లాటరీ తగిలింది. విషు బంపర్ లాటరీ పేరుతో తిరువనంతపురం జిల్లాలో ఈ టికెట్లను కేరళ లాటరీ డిపార్ట్‌మెంట్ అమ్మింది. విషు బంపర్ లాటరీ డ్రా జరిగింది. మలప్పురం జిల్లా తిరూర్‌లోని ఎం 5087 ఏజెన్సీకి చెందిన ఆదర్శ్ అనే వ్యక్తి ఈ రూ.12 కోట్ల విన్నింగ్ టికెట్‌ను విక్రయించాడు. విజేత లాటరీ టికెట్ నంబర్ విఇ 475588. దీన్ని కొన్నది ఎవరన్నది ఇంకా తెలియలేదు. 10శాతం ఏజెన్సీ



కమిషన్, 30 శాతం ఇతర పన్నులు మినహాయించుకుని మిగిలిన మొత్తం రూ.7.20 కోట్లు అతడు అందుకోనున్నాడు. ఇదే డ్రాలో మరో ఆరుగురికి రెండో బహుమతి లభించింది. వీరికి ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పున అందచేస్తారు.

# బాయ్‌కాట్‌చేయడం మంచి సాంప్రదాయం కాదు


## బిఎస్‌పి అధినేత్రి మాయావతి

లక్నో,మే 25: కొత్తపార్లమెంటు భవనం ప్రారంభోత్సవానికి 19 విపక్ష పార్టీలు హాజరుకాకూడదన్న నిర్ణయాన్ని పునరాలోచన చేయాలని బహుజన్‌సమాజ్‌పార్టీ అధినేత్రి మాయావతి పిలుపునిచ్చారు. ఈ ప్రారంభోత్సవాన్ని బాయ్‌కాట్‌చేయడం సహేతుకం కాదని ఆమె పేర్కొన్నారు. కొత్తభవనం ప్రారంభోత్సవం కేంద్ర ప్రభుత్వానికి హక్కు ఉంటుందని, ప్రభుత్వమే ఆ భవనాన్ని నిర్మించిందని అందువల్ల కేంద్ర ప్రభుత్వానికే ప్రారంభోత్సవంచేసే హక్కు ఉంటుందని ఆమె గురువారం ఒక ట్వీట్ పోస్టుచేసారు. కేంద్రంలో ఒకవేళ కాంగ్రెస్ పార్టీ ఉన్నా, ఇప్పటి బిజెపి ప్రభుత్వం ఉన్నా బిఎస్‌పి ఇదేవిధానం కొనసాగిస్తుందని, ప్రజాప్రయోజన అంశాలకు సంబంధించి తప్పకుండా మద్దతు ఇస్తుందని ఆమె వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా స్పందిస్తామన్నారు. ఇపుడు పార్లమెంటు భవనం ప్రారంబోత్సవం కూడా అదే కోణంనుంచి చూస్తామన్నారు. కొత్తపార్లమెంటు భవనం ప్రారంభోత్సవాన్ని గిరిజన మహిళ గౌరవానికి ముడిపెట్టడం మంచి సాంప్రదాయం కాదని ఆమె హితవు పలికారు. ఈ మాటను అదే గిరిజన మహిళకు వ్యతిరేకంగా అభ్యర్థిని పోటీకి దించినపుడు ఉండాలని మాయావతి సూచించారు. కొత్తపార్లమెంటు భవనం ప్రారంబోత్సవానికి తనకు ఆహ్వానం అందడంపై ఆమె సంతోషం వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు. 19 విపక్ష పార్టీలు ఈ ప్రారంభోత్సవాన్ని బాయ్‌కాట్‌చేయాలని ఇచ్చిన పిలుపు తర్వాత మాయావతి ప్రకటన ఇపుడు అధికారపక్షానికి మద్దతు పెరిగినట్లయింది.

# అమెరికా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లక్ష్యంగా

## చైనా హ్యాకింగ్ మిసైల్

**బోస్టన్, మే 25:** ప్రభుత్వ మద్దతు ఉన్న చైనా హ్యాకర్లు అమెరికా కీలక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకున్నారని టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఆరోపించింది. భవిష్యత్తులో సంక్షోభ సమయాల్లో దీన్ని అస్త్రంగా వాడుకొని అమెరికా, ఆసియా మధ్య కీలక కమ్యూనికేషన్‌లకు అంతరాయం కలిగించే అవకాశం ఉందని తెలిపింది. గువామ్‌లో ఉన్న అమెరికా మిలిటరీ స్థావరానికి చెందిన వెబ్‌సైట్ సహా పలు కీలక



సైట్లు చైనా హ్యాకర్లు లక్ష్యంగా చేసుకున్న వాటిలో ఉన్నాయని మైక్రోసాఫ్ట్ తెలిపింది. ఈ హ్యాకర్లను టెక్ దిగ్గజం వోల్ట్ టైఫూన్'గా పేర్కొంది. వీరు 2021 మధ్య నుంచి యాక్టివ్‌గా ఉన్నట్లు వెల్లడించింది. కమ్యూనికేషన్స్, తయారీ, యుటిలిటీ, రవాణా, నిర్మాణం, మేరీటైమ్, విద్య, ఐటి రంగాల్లోని సంస్థలపై హ్యాకర్లు దాడి చేసే అవకాశం ఉందని పేర్కొంది. మరోవైపు ఇదే విషయంపై అమెరికా జాతీయ భద్రతా ఏజెన్సీ, ఎఫ్‌బిఐ, సైబర్ సెక్యూరిటీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెక్యూరిటీ ఏజెన్సీ సహా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, కెనడా, బ్రిటన్‌లోని సంబంధిత సంస్థలు కూడా సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. ఇటీవల హ్యాకర్ల కార్యకలాపాలకు సంబంధించిన సాంకేతిక వివరాలను వెల్లడించాయి. బహుళా హ్యాకింగ్‌కు సంబంధించి కీలక అప్‌డేట్‌ను కనుగొని ఉంటారని గూగుల్‌లో సైబర్ సెక్యూరిటీ నిపుణుడొకరు తెలిపారు. సాధారణంగా ఇలాంటి హ్యాకింగ్ ఉత్తర కొరియా, ఇరాన్, రష్యా నుంచి జరుగుతుంటుందని పేర్కొన్నారు. చైనా నుంచి చాలా అరుదుగా ఇలాంటి కార్యకలాపాటు ఉంటాయన్నారు. ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ ప్రకటనకు చాలా ప్రాధాన్యం ఉందని వివరించారు. అమెరికా, చైనా మధ్య సంబంధాలు గత కొన్నేళ్లుగా క్షీణించిన విషయం విదితమే. గతకొన్ని నెలల్లో అవి మరింత దిగజారాయి. అప్పటి అమెరికా స్పీకర్ నార్సీ పెలోసీ, తైవాన్‌లో పర్యటించారు.

# రూ. 2000 నోట్ల ఉపసంహారణ ప్రకటనలో మళ్లీ 2016 నాటి డీమానిటైజేషన్ పరిస్థితులు

## పంజాబ్ పెట్రోలియం డీలర్ల అసోసియేషన్ ఆందోళన

**చండీగఢ్, మే 25:** 'క్లీన్ నోట్ పాలసీ' కింద రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) రూ. 2000 నోట్లను చెలామణి నుంచి ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో పంజాబ్‌లోని ఇంధన డీలర్లు గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల 2016 డిమానిటైజేషన్ అమలు సందర్భంగా ఎదురైన క్లిష్ట పరిస్థితిని మళ్లీ తాము ఇప్పుడు ఎదుర్కొంటు న్నామని వారు అన్నారు. ఈ మేరకే పంజాబ్ రాష్ట్రంలోని పంజాబ్ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ఓ ప్రకటన విడుదల చేసింది. ఆర్‌బిఐ రెండు వేల రూపాయల నోటును చెలామణి నుంచి ఉపసంహరిస్తూ తీసుకున్న నిర్ణయం వల్ల మళ్లీ పెట్రోల్ బంకుల్లో 2016లో ఎదుర్కొన్నటువంటి పరిస్థితి వస్తుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రెండువేల రూపాయల నోటును చెలామణి నుంచి ఉపసంహరిస్తున్న నేపథ్యంలో పెట్రోల్ పంపుల్లో వందా, రెండు రూపాయల పెట్రోల్ పోయించుకునే వినియోగదారుల్లో చాలా మంది 2 వేల రూపాయల నోట్లను ఉపయోగించేందుకు యత్నిస్తున్నారని, దాంతో పెట్రోల్‌పంపుల్లో చిల్లర సమస్య తలెత్తున్నదని పంజాబ్ పెట్రోలియం డీలర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజేశ్‌కుమార్ అన్నారు. రూ. 2000 నోట్లను ఉపసంహా రించ డానికి ముందే తాము నగదు అమ్మకాల్లో రూ. 2000 నోట్లు పది శాతం మా త్రమే వచ్చేవని, ప్రస్తుతం దాదాపు 90 శాతం మంది వినియోగదారుల నుంచి పెట్రోల్ పంపుల్లో రెండువేల రూపాయల నోట్లే వస్తున్నాయని ఆయన అన్నారు. అయితే తాము రోజువారీ పద్ధతుల్లో సదరు నగదును బ్యాంకుల్లో జమ చేయాల్సి ఉంటుందని, ప్రస్తుత పరిస్థితి ఇలాగే కొనసాగితే 2016 డిమానిటైజేషన్ సంద ర్భంగా దాదాపు చాలామంది డీలర్లకు వారి తప్పేమీ లేకున్నా ఇన్‌కంట్యాక్సు డిపార్టు మెంట్ నుంచి నోటీసులు వచ్చాయని, కొని న్నిసార్లు ఆదాయపు పన్ను అధికారుల దాడుల కూడా జరిగాయని రాజేశ్ కుమార్ అన్నారు. అలాగే ఇంతకుముందు డిజిటల్ పేమెంట్స్ దాదాపు 40 శాతం ఉండగా ఆర్‌బిఐ నిర్ణయంతో పది శాతానికి పడిపోయిందని ఆయన అన్నారు. వినియోగదారులు కూడా 2000 రూపాయల నోట్లనే ఉపయోగించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని దాంతో నాటకీయంగా నగదు అమ్మకాల లావా దేవీలు పెరిగాయని, తద్వారా తమకు ఆదాయ పన్ను అధి కారుల నుంచి మళ్లీ సమస్యలు, ఇబ్బందులు ఎదురవు తాయని కుమార్ అన్నారు. ఈ నేపథ్యంలో చిన్న డినామినేషన్ నోట్ల ను ఎక్కువగా అందుబాటులో ఉంచేలా బ్యాంకులకు ఆర్‌బిఐ మార్గ దర్శకాలు ఇవ్వాల్సిందిగా తాము విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 532, మృతులు ఇద్దరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,88,426

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 532 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,88,426కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,50,404మంది కోలుకోగా 6168మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,854చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,016కి చేరగా,80,20,034మంది వరకు కోలుకున్నారు.1,48,550మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,05,488కి చేరింది.అందులో 68,31,212మంది కోలుకున్నారు.71,923మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,200కి చేరింది. అందులో 40,47,664మంది కోలుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన లాసెట్, పిజి లాసెట్ పరీక్ష

### 29న ప్రాథమిక కీ విడుదల

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే లాసెట్-2023, పీజీలాసెట్-2023 పరీక్షలు గురువారం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రశాంతంగా ముగిశాయి. పరీక్షలకు రెండు రాష్ట్రాల్లో కలిపి 83 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ నెల 29న ప్రాథమిక కీని విడుదల చేయనున్నట్లు లాసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ బి విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తమ అభ్యంతరాలను ఈ నెల 31 సాయంత్రం 5 గంటల వరకు సమర్పించడానికి అవకాశం కల్పించారు. 3, 5 సంవత్సరాల లా కోర్సుల్లో ప్రవేశాల కోసం లాసెట్-2023 పరీక్షను, పీజీ లా కోర్సుల్లో ప్రవేశాల కోసం పీజీలాసెట్-2023 పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. లా కోర్సుల్లో ప్రవేశాల కోసం 43,692 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 36,218 మంది పరీక్షకు హాజరయ్యారు. గురువారం ఒకే రోజు మూడు సెషన్లలో పరీక్షలను నిర్వహించారు. పరీక్షల నిర్వహణ కోసం తెలంగాణలో 60 పరీక్షా కేంద్రాలు, ఏపీలో 4 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం, మధ్యాహ్నం సెషన్స్‌లో 3 సంవత్సరాల కోర్సు వారికి పరీక్షను నిర్వహించారు.. ఈ పరీక్షకు 31,485 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 25,747 మంది పరీక్షకు హాజరయ్యారు. మూడో సెషన్‌ను సాయంత్రం 4 గంటల నుంచి 5.30 గంటల వరకు 5 సంవత్సరాల లా కోర్సుతోపాటు పీజీలా కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షకు 11,793 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 10,137 మంది పరీక్షకు హాజరయ్యారు.

## టిఎస్‌పిఎస్సీ ప్రశ్నపత్రం లీకేజీ కేసులో

### మరో ముగ్గురి అరెస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 25:** టిఎస్‌పిఎస్సీ ప్రశ్నపత్రం లీకేజీ కేసులో మరో ముగ్గురు నిందితులను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. భరత్‌నాయక్, పసికంటి రోహిత్‌కుమార్, గాదె సాయిమధులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. భరత్‌నాయక్ ఉప్పల్‌లో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నట్లు వెల్లడించారు. భరత్, రోహిత్, సాయిమధు ఈ ముగ్గురూ.. రవికిషోర్ నుంచి రూ.లక్షలు ఏఈ ప్రశ్నపత్రాలను కొనుగోలు చేసినట్లు సిట్ దర్యాప్తులో తేలింది. టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీ కేసులో ఇప్పటివరకు అరెస్టయిన వారి సంఖ్య 42కు చేరింది.

## అమెరికాలో గుండెపోటుతో భర్త మృతి

### ఇండియాలో అంత్యక్రియలు ముగిసాక భార్య ఆత్మహత్య

### అంబర్‌పేట్ డిడికాలనీలో ఘటన

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** ఏడాదిన్నర క్రితమే ఆ జంటకు వివాహమైంది. పెళ్లి అనంతరం భర్తతో కలిసిన అమెరికా వెళ్లిన భార్య.. ఇటీవలే పుట్టింటికి వచ్చింది. భార్య హైదరాబాద్‌లో ఉండగానే భర్త అమెరికాలో గుండెపోటుకు గురై ప్రాణాలు కోల్పోయాడు. హైదరాబాద్‌లో భర్త అంత్యక్రియలు ముగిసిన కొద్ది గంటలకే భార్య ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. వనస్థలిపురం వాసి మనోజ్ (31) వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. అమెరికా డల్లాస్‌లో స్థిరపడిన మనోజ్ .. ఏడాదిన్నర క్రితం అంబర్‌పేట్ డిడికాలనీకి చెందిన సాహితీ (29)ని వివాహం చేసుకున్నాడు. పెళ్లైన వెంటనే భార్యను తీసుకుని మనోజ్ అమెరికా వెళ్లాడు. అయితే ఈ నెల 2న తల్లిదండ్రులను చూసేందుకు సాహితీ హైదరాబాద్‌కు వచ్చింది. ఇదిలా ఉండగా.. ఈ నెల 20న మనోజ్ గుండెపోటుకు గురికాగా.. స్నేహితులు ఆసుపత్రిలో చేర్పించారు. అయితే చికిత్స పొందుతూ మనోజ్ ప్రాణాలు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న సాహితీ గుండెలవిసేలా రోదించింది. ఈ నెల 23న రాత్రి మనోజ్ మృతదేహం వనస్థలిపురం చేరుకోగా 24న అంత్య క్రియలు నిర్వహించారు. ఆ తర్వాత సాహితీ తన తల్లిదండ్రులతో కలిసి డీడీ కాల నీకి చేరుకుంది. భర్త మరణం తట్టుకోలేని ఆమె గురువారం ఉదయం ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరు కుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.

## తగ్గనున్న యాసంగి ధాన్యం దిగుబడి

### కోత పడనున్న 20 లక్షల టన్నులు!

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** అకాల వర్షాలు, వడగండ్ల వానల ధాటికి తెలంగాణలో వివిధ యాసంగి పంటలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా అత్యధికంగా వరి పంటకు భారీగా నష్టం వాటిల్లింది. ఫలితంగా దీని ప్రభావం దిగుబడిపై తీవ్రంగా చూపుతోంది. యాసంగి సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 56 లక్షల 44 వేల 850 ఎకరాల్లో వరి సాగైంది. తద్వారా మొత్తం 1 కోటి 40 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని లెక్కకట్టారు. రాష్ట్రంలో అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 5 లక్షల 53 వేల 800 ఎకరాల్లో వరి సాగైంది. అలాగే సూర్యాపేట్ జిల్లాలో 4 లక్షల 76 వేల 930 ఎకరాలు, నిజామాబాద్ జిల్లాలో 3 లక్షల98 వేల 347 ఎకరాలు, సిద్దిపేట్ జిల్లాలో 3 లక్షల 42 వేల 972 ఎకరాలు, జగిత్యాల జిల్లాలో 2 లక్షల 97 వేల 683 ఎకరాల్లో వరి సాగైంది. అయితే యాసంగిలో వరి పంటకు దోమపోటు సోకడంతో పాటు, అకాల వర్షాలు, వడగళ్లతో పంట నష్టం ఎక్కువగా జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో దిగుబడి అయ్యే మొత్తం ధాన్యంలో దాదాపు 20 లక్షల టన్నుల వరకూ ముందుగా వేసిన అంచనాల్లో కోత పడనున్నాయి. ఈ లెక్కన 1కోటి 20 లక్షల టన్నుల వరకూ దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారవర్గాల అంచనా. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు వ్యాపారులు దాదాపు 30 లక్షల టన్నుల వరకూ ధాన్యం కొనుగోలు చేసినట్లు అంచనా. ప్రభుత్వం దాదాపు 81 లక్షల టన్నుల వరకూ కొనుగోలు చేయనుంది.

ఇంజనీరింగ్ ర్యాంకర్లు



అగ్రికల్చరల్ ర్యాంకర్లు



## ఇంజినీరింగ్‌లో స్టేట్ 1వ ర్యాంక్

### టాప్ ర్యాంకుల్లో 70 శాతం శ్రీచైతన్య విద్యార్థులవే

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** గురువారం విడుదలైన తెలంగాణ ఎంసెట్-2023 ఫలితాల్లో చరిత్ర సృష్టించింది శ్రీచైతన్య. ఇంజినీరింగ్‌లో స్టేట్ మొదటి ర్యాంక్‌తోపాటు టాప్-10 లోపు 6, అగ్రి, మెడికల్‌లో టాప్-10లో 8 ర్యాంకుల శ్రీచైతన్యయే సాధించి రికార్డు సృష్టించింది. ఇంజినీరింగ్‌లో స్టేట్ మొదటి ర్యాంక్‌ను ఎస్ అనిరుధ్, 5వ ర్యాంక్‌ను పి ప్రమోద్ కుమార్‌రెడ్డి, 7వ ర్యాంక్‌ను వి శాన్వితారెడ్డి, 8వ ర్యాంక్‌ను ఎమ్ ప్రణతి శ్రీజ, అగ్రి, మెడికల్‌లో స్టేట్ 2వ ర్యాంక్‌ను ఎన్ వెంకట్‌తేజ, 3వ ర్యాంక్‌ను పి సఫల్ లక్ష్మీ, 4వ ర్యాంక్‌ను డి కార్తికేయరెడ్డి, 5వ ర్యాంక్‌ను బి వరుణ్ చక్రవర్తి, 6వ ర్యాంక్‌ను గురు శశిధర్, 7వ ర్యాంక్‌ను వి హర్షిల్ సాయి, 8వ ర్యాంక్‌ను డి సాయి చిద్విలీస్ రెడ్డి, 10వ ర్యాంక్‌ను కె ప్రీతమ్ సిద్ధార్థ్ శ్రీచైతన్య విద్యార్థులే సాధించారు. ఇంజనీరింగ్‌లో టాప్10లోపు 6 ర్యాంకులు, 100 లోపు 60 ర్యాంకులు, అగ్రి, మెడికల్‌లో టాప్10లోపు 8 ర్యాంకులు, 100లోపు 70 ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులు సాధించి అటు ఇంజనీరింగ్‌లోనూనా, ఇటు అగ్రి, మెడికల్‌లోనైనా తమకు తిరుగులేదని చాటారు. వీరిలో శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులే 67 శాతం మంది ఉండటం విశేషం. గత 19 సంవత్సరాలుగా అత్యధిక టాప్ ర్యాంకులు, మార్కులు ఇంజనీరింగ్ మరియు అగ్రి, మెడికల్ రెండు విభాగాల్లోనూ సాధించిన ఏకైక విద్యా సంస్థ శ్రీచైతన్యయే. ఇంతటి ఫలితాలు తమకే సాధ్యమవ్వటానికి ప్రధాన కారణం అనితర సాధ్యమైన ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లు, ఇంటర్నల్ టెస్ట్ పేపర్లు, స్టూడెంట్ టీచర్ వన్ టు వన్ అడాప్షన్ సిస్టమ్‌తో తాము అందిస్తున్న రాజీలేని శిక్షణేనని శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ తెలిపారు. పోటీ పరీక్ష ఏదైనా, విధానాలు ఎలా మారినా నంబర్-1గా నిలిచేది తమ విద్యార్థులేనని రాబోయే జేఈఈ అడ్వాన్స్‌డ్ మరియు నీట్‌లో కూడా తమ విజయ పరంపర ఇదే విధంగా కొనసాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. విజేతలను, వారి తల్లిదండ్రులను మరియు అధ్యాపక బృందాన్ని శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ బిఎస్‌రావు అభినందించారు.

# ప్రభుత్వానికి మిల్లర్లు సహకరించాలి

### నూక శాతంపై అందరికి ఆమోదయోగ్యమైన నిర్ణయం

### సిఎంఆర్ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

### మిల్లర్లతో మంత్రి గంగుల కమలాకర్ భేటీ

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** నిరంతరం రైతు సంక్షేమ కోసం కృషి చేసే ప్రభుత్వం కెసిఆర్‌దని, విపరీతమైన ప్రకృతి పరిస్థితుల్లోనూ తెలంగాణ రైతాంగం కోసం నిరంతరాయంగా దేశంలో ఎక్కడా లేదని విధంగా కనీస మద్దతు ధరతో ధాన్యం సేకరణ చేయడమే ఇందుకు నిదర్శనం అని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం సచివాలయంలో మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో యాసంగి ధాన్యం సేకరణ, సిఎంఆర్ నూక శాతం ఇతంత్రా సమస్యలపై ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు ఇబ్బందులు కలుగకూడదని, మిలర్లు ప్రభుత్వానికి ఖచ్చితంగా సహకరించాలన్నారు. ఎఫ్ఏ క్యూ ధాన్యంలో ఒక్క గింజ కోత పెట్టిన ఉపేక్షించమన్న మంత్రి ధాన్యం అన్‌లోడింగ్‌లో వెంట వెంటనే చేపట్టాలన్నారు. సిఎంఆర్ నిర్ణీత గడువులోగా ముగించాలన్నారు. యాసంగి ధాన్యంలో నూక శాతంపై గతంలో నిపుణుల కమిటీ మద్యంతర నివేదిక సమర్పించిన నేపథ్యంలో ప్రస్తుత యాసంగి వరి రకాలు, పరిస్థితులకు ఎలా అన్వయించాలో త్వరలోనే సిఎంగారి దృష్టికి తీసుకెళ్లి నిర్ణయిస్తామన్నారు. ప్రభుత్వంతో పాటు మిల్లర్లు నష్టపోకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా మిల్లరు తాము ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు. తెలంగాణ యాసంగి ఉష్ణోగ్రతలకు పొట్టదశలోనే గింజ విరిగిపోతుందని, దనినన పరిగణలోకి తీసుకోకుండా చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కేంద్ర ప్రభుత్వం యాసంగిలో ముడిబియ్యాన్ని ఇవ్వమని కోరడం వల్ల రైతులతో పాటు మిల్లింగ్ ఇండస్ట్రీ ఇబ్బందులు పాలవుతుందని, ఈ నిర్ణయంపై పునరాలోచన చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. వ్యవసాయంలో మిల్లర్లు సైతం భాగస్వాములమని, రైతు పండించిన పంట వినియోగానికి చేర్చే గురుతర బాధ్యతనుమోస్తున్నామన్న మిల్లర్లు, తమను రైతులకు శతృవులుగా ప్రచారం చేయడం బాధకలిగిస్తుందన్నారు. ఎఫ్ఏ క్యూతో ఉన్న ధాన్యంలో కోతలు పెట్టడం లేదన్న మిల్లర్లు ప్రస్తుతం యాసంగిలో అకాల వర్షాలతో వచ్చిన ధాన్యం ముక్కడంతో పాటు రంగుమారుతుందని, దనికి తోడు ముడి బియ్యంగా సగం ఔటర్స్ కూడా రాదని, ప్రభుత్వం త్వరితంగా నూకశాతాన్ని తేల్చాలని విజ్ఞప్తిచేశారు. ఈ సమావేశంలో మంత్రితో పాటు పౌరసరఫరాల కమిషనర్ అనిల్‌కుమార్, జిఎం శ్రీనివాసరావు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రసిడెంట్ గంపా నాగేందర్, జనరల్ సెక్రటరీ సుధాకర్‌రావు, వర్కింగ్ ప్రసడిఎంట్ ప్రభాకర్‌రావు, ట్రెజరర్ చంద్రపాల్‌లు పాల్గొన్నారు.



గురువారం సచివాలయంలో మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

# రైతన్నకు విత్తన సంస్థల టోకరా

### సాధారణ పంటలే విత్తనాలుగా ప్యాకింగ్

### పట్టించుకోని వ్యవసాయ అధికారులు

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** తెలంగాణలో పలు విత్తన సంస్థలు రైతులను మోసం చేస్తున్నాయి. రాష్ట్రంలో విత్తన కంపెనీల మాయాజాలనికి, మోసాలు రైతులు బలవుతున్నారు. ప్రతీ ఏటా వానాకాలం సీజను దగ్గరపడుతున్న సమయంలో విత్తన సంస్థలు రైతులను నమ్మకంగా ముంచేస్తున్నా వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అమాయకులైన రైతులకు ఎరవేసి నకిలీ, నాసి రకం విత్తనాలు అంటగడుతున్నాయి. మరోపక్క ఏజెన్సీలే లక్ష్యంగా విత్తన కంపెనీలు మోసాలకు తెగిస్తున్నాయి. అమాయక రైతులను లక్కీ డ్రాల పేరుతో కొన్ని సంస్థలకు చెందిన ప్రతినిధులు వంచనకు గురి చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అడ్వాన్ బుకింగ్ చేయడంతోపాటు, బహుమతులు అంటూ బురిడీ కొట్టిస్తున్నారు. అందమైన బ్రోచర్లు, ఆకట్టుకునే విధంగా కరపత్రాలు చూపించి నకిలీ, నాసిరకం విత్తనాలును అంటగడుతున్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విత్తన కంపెనీల ప్రతినిధులు రైతులను నమ్మించి బుట్టలో వేసుకుంటున్నారు. ఆషామాషీ కాదంటూ బంపర్ ఆఫ్ ప్రకటిస్తూ బోల్తా కొట్టిస్తున్నారు. కేవం తమ కంపెనీల విత్తన ప్యాకెట్లు మూడు కొంటే చాలు ఎద్దుల జత లేదంటే నగదు, ఇంకా రకరకాల గిఫ్టు ప్యాక్‌లంటూ గ్రమాగల్లో ఊరగొడుతున్నారు. గతంలో కూడా కొన్ని కంపెనీలు అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవడం, గిఫ్టుల పేరుతో 5 వేల మంది రైతుల వద్ద నుండి ఒక్కొక్కర ఇవద్ద 200 నుండి 400 రూపాయల వరకూ లక్కీ డ్రా పేరిట వసూలు చేశారు. గిఫ్ట్ మాత్రం ఎవరికి రాలేదు సరికదా, ఇచ్చిన మిరప, పత్తి తదితర విత్తనాలు సైతం కాత, పూత లేక పెట్టుబడి సైతం నష్టపోవాల్సి వచ్చింది. ఇప్పుడు కూడా అదే విధంగా మూడు విత్తన కంపెనీలకు చెందిన ప్రతినిధులు విత్తనాలు, గిఫ్టల పేరుతో మళ్లీ వసూలు చేస్తున్నట్లు పలువురు బహిరంగంగా చెబుతున్నారు. కాగా వివిధ విత్తన కంపెనీలు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నాయి. తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం వద్ద తక్కువ ధరలకు కొనుగోలు చేసి, వాటిలో నకిలీ, నాసికరం విత్తనాలను కలిపి బ్యాగ్‌లను మార్చి హైబ్రీడ్ సీడ్ పేరుతో అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ముఖ్యంగా వరికి సంబం ధించి కిలో విత్తనాలు 15 రూపాయలకు కొనుగోలు చేసి నాసికరం విత్తనాలను కలిపి వాటిని 100 రూపాయలకు అమ్ముతున్నారు. 30 కిలోల విత్తన బస్తాలను రైతుల పేర్లతో వివిధ సంస్థలు కొనుగోలు చేసి వాటిని 8 కిలోల బ్యాగ్‌లలో ప్యాకింగ్ చేసి ఇతర బ్రాండ్ల పేరు మీద హైబ్రీడ్ సీడ్ పేరుతో విక్రయిస్తున్నారు. 8 కిలోల బస్తాను 800 రూపాయలకు పైగా వీలును బట్టి అమ్ముతున్నారు. ఈ విధంగా బీపీటీ, ఆర్ఎస్ఆర్, 1001, 1010 రకాలతోపాటు, నోటిఫైడ్ వరి విత్తనాలను రైతులకు అమ్ముతున్నట్లు తెలియవచ్చింది. మరికొన్ని సంస్థలు అనామక కంపెనీల పేరుతో లైసెన్సులు తీసుకుని గడువు తీరిన, నాసిరకం విత్తనాలు అమ్ముతున్నారు. సాధారణ పంటనే ప్రముఖ సంస్థల పేర్లతో ప్యాకింగ్ చేసి విక్రయిస్తున్నారు. మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల నుండి సాధారణ పంటలను తెచ్చి ఇక్కడ ప్యాకింగ్ చేసి అధిక రేట్లకు అమ్ముతున్నారు. వానాకాలంలో విత్తనాలు విక్రయించాలంటే వాటిని గత ఏడాది విత్తన పంటగా పండించాలిన సుంది. చాలా కంపెనీలు అసలు విత్తన పంటలు పండించకుండానే నేరుగా వ్యవసాయ మార్కెట్లలో పంటలను కొని విత్తనాల పేరుతో ప్యాక్ చేసి అమ్ముతున్నట్లు విమర్శలు ఉన్నాయి.

## రాష్ట్రంలో మూడు రోజులపాటు వర్షాలు

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. నైరుతి రుతుపవనాలు తదుపరి 24 గంటల్లో దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రం, అండమాన్ మరియు నికోబార్ దీవులలో మరికొన్ని ప్రాంతాలకు మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని తెలిపింది. ఉత్తర -దక్షిణ ద్రోణి ఇప్పుడు ఆగ్నేయ మధ్యప్రదేశ్ నుండి దక్షిణ అంతర్గత కర్ణాక వరకూ విదర్భ మరియు ఉత్తర అంతర్గత కర్నాటక మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కిలో మీటర్ల ఎత్తులో ఉందని పేర్కొంది. యానం, ఆంధ్రప్రదేశ్‌లలో దిగువ ట్రోపోస్పిరిక్ స్థాయిలలో పశ్చిమ, నైరుతి గాలులు వీస్తున్నాయని వెల్లడించింది. వీటి ప్రభావంతో మూడు రోజుల పాటు రాష్ట్రంలో వాతావరణ పరిస్థితుల్లో మార్పు చోటు చేసుకుని వర్షాలకు అవకాశం ఉంటుందని తెలియచేసింది.

## దివ్యాంగులకు దొరకని సదరం స్లాట్

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త :** దివ్యాంకులకు సదరం స్లాట్ బుకింగ్ చేసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సదరం స్లాట్‌లు దొరక్క వారు మీ సేవా కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. దివ్యాంగుల పింఛన్ కోసం తప్పనిసరిగా సదరం సర్టిఫికెట్ ఉండాల్సి రావడంతో వాటి క్యాంప్ కోసం ఎదురు చూస్తున్నారు. శిబిరాల సంఖ్య తక్కువగా ఉండడం, దివ్యాంగుల సంఖ్య ఎక్కువ ఉడటంతో స్లాట్ ఎప్పుడు ఖరారవుతుందో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. స్లాట్ బుకింగ్ చేసుకునేందుకు దివ్యాంగులు నెలల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది.

చివరి నుముషంలో కేంద్రాల నిర్వహకులు బుకింగ్ పరిమితి అయిపోయిందని చెబుతుండటంతో తీవ్ర నిరాశ, నిశృహాలో కొట్టుమిట్టాడు తున్నారు. వైకల్య ధృవీకరణ పత్రాలు పొందేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుంది. ప్రతీ నెల గ్రామీణాభివృద్ధి శాఖ కొత్త దరఖాస్తుల కోసం శారీరక లోపం వారీగా ఒక్కో స్లాట్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అయితే నిత్యం సర్వర్ బిజీ కావడం, చివరకు ఎప్పుడైనా దొరికా స్లాట్ బుకింగ్ అయిపోయిందని రావడంతో వికాలాంగులు ఇక్కట్లకు గురవుతున్నారు.

## మెరుగైన పాలన కోసం నగరవ్యాప్తంగా వార్డు వ్యవస్థ

### ● వార్డు అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** ప్రజలకు మెరుగైన పరిపాలన అందించేందుకు జిహెచ్‌ఎంసి నగర వ్యాప్తంగా వార్డు వ్యవస్థ అమల్లోకి తెచ్చిందని మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. గురువారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, జిహెచ్‌ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్, జలమండలి ఎండి దానకిషోర్‌లతో కలిసి వార్డు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మంత్రి కెటిఆర్ విజన్‌ను అనుసరించి 50వేల జనాభాకు ఒక వార్డును ఏర్పాటు చేస్తున్నట్లు అన్నారు. వార్డు కార్యాలయాలను పది మంది వివిధ విభాగాలకు చెందిన అధికారుల బృందంతో వార్డు పరిపాలన వ్యవస్థను త్వరలో ప్రారంభిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రజల నుంచి అందించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు సత్వరమే చర్యలు తీసుకుని తిరిగి ఫిర్యాదు దారుడికి సమాచారాన్ని అందించడం లక్ష్యంగా వార్డు వ్యవస్థ పనిచేస్తున్నారు. వార్డు స్థాయిలో వచ్చే తాగునటి సమస్యలు, సివరేజి, శానిటేషన్, టౌన్‌ప్లానింగ్ తదితర సమస్యలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సిటిజన్ చార్ట్ ఆధారంగా నిర్ణీత సమయంలో సమస్యల పరిష్కారానికి కృషిచేస్తారని తెలిపారు. అధికారులు పౌరుల సమస్యలనుసావధానంగా విని దరఖాస్తులు సేకరించి అట్టి సమస్యల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు.

జిహెచ్‌ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్ వార్డు వ్యవస్థను నెలకొల్పడం ద్వారా నలుమూలల నుంచి వస్తున్న ప్రజా సమస్యలను అత్యంత సులువుగా, వేగవంతంగా పరిష్కరించడానికి వీలు పడుతుందన్నారు. వార్డు కార్యాలయాల జిహెచ్‌ఎంసి విభాగాలైన బయోడైవర్సిటీ, హెల్త్, శానిటేషన్, టౌన్‌ప్లానింగ్, వార్డు ఇంజనీరింగ్, ఎంటమాలజీ, వాటర్‌వర్క్స్, విద్యుత్ కమ్యునిటీ పని చేస్తాయన్నారు. మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు తప్పనిసరిగా అందరూ వార్డు కార్యాలయంలో ఉండాలన్నారు. ఉదయం తసుకున్న విన్నపాలు, ఫిర్యాదులను డేటా ఎంట్రీ చేసి సంబంధిత అధికారి ఫార్వర్డ్ చేసిన సమస్యల పరిష్కారం అయిన తరువాత ఫిర్యాదు దారుడికి విషయాన్ని తెలిపారు. వార్డు కార్యాలయాల్లో కావాల్సిన మౌలిక సదుపాయాలు, పరిపాలనపై ఎప్పటికప్పుడు జోనల్, డిప్యూటీ కమిషనర్లు రోజువారీగా సమీక్షించాలన్నారు.

## సన్‌ఫ్లవర్ కొనుగోళ్లకు మార్క్‌ఫెడ్ సిద్ధం

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త :** తెలంగాణ మార్కెటింగ్ ఫెడరేషన్ (మార్క్‌ఫెడ్) ద్వారా పొద్దుతిరుగుడు పంటను కొనుగోలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించి మార్క్‌ఫెడ్ అధికారులు ఏర్పాట్లు దాదాపు పూర్తి చేశారు. ఇందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను సిద్ధమవుచేస్తున్నారు.

రాష్ట్రంలోని కామారెడ్డి, సంగారెడ్డి, సిద్దపేట్ తదితర జిల్లాల్లో 18,500 ఎకరాల్లో పొద్దుతిరుగుడు పంటను రైతులు సాగు చేశారు. తద్వారా ఎకరానికి సుమారు 8.40 క్వింటాళ్ల చొప్పున మొత్తంగా 1.55 లక్షల టన్నుల పొద్దుతిరుగుడు దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది.

## అభ్యుదయ చిత్రాలతో మాదాల చైతన్యస్ఫూర్తి

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 25, ప్రభాతవార్త:** అభ్యుదయ, విప్లవ చిత్రాలతో చైతన్య స్ఫూర్తిని కలిగించిన నటుడు, దర్శకుడు, నిర్మాత మాదాల రంగారావు అని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. ప్రజా కళాకారుడు, విప్లవ సినీనటుడు, నిర్మాత, రెడ్‌స్టార్ మాదాల రంగారావు 75వ జయంతి ఉత్సవాలు గురువారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ప్రముఖ సినీనటుడు మాదాల రవి అధ్యక్షత వహించగా ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసో సియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు కందిమళ్ల ప్రతాప్‌రెడ్డి ఇప్టా పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నారాయణ మాట్లాడుతూ సమాజంలో వేళ్లూనుకున్న అవినీతి, అన్యాయం, దౌర్జన్యాలు, అణచివేతలు, రాజకీయ దుర్వినియోగాలు వంటివి మాదాల రంగారావు 1980-90 దశకంలో సామాజిక విప్లవ సినిమాలతో తెరపై సంచలనం సృష్టించారన్నారు. మారుతున్న పరిస్థితుల్లో కూడా నమ్ముకున్న సిద్ధాంతాలను తుదిశ్వాస వరకు విడవకుండా ఉన్న గొప్ప వ్యక్తి మాదాల రంగారావు అని కొనియాడారు.

దేశంలో అతిపెద్ద నటుడు ఎవరైనా ఉంటే అది ప్రధానమంత్రి నరేంద్రమోడీ అని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ ఎద్దేవా చేశారు. జీవితమే పోరాట ఊపిరిగా, కళ తనకు కోసం కాదు, ప్రజల కోసమనే సిద్ధాంతంతో ముందుకు వెళ్లిన వ్యక్తి మాదాల రంగారావు అని అన్నారు. కళ, కళాకారులకు నేడు గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, కళను పట్టించుకునే నాధుడు నేడు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మాదాల రంగారావు అంటే జ్వలించే నిప్పు కణిక అని కీర్తించారు. మాదాల రంగారావు ఆకాంక్షకు అనుగుణంగా ఏదో ఒక రోజు ఎర్ర జెండాలు ఒక్కటవడం ఖాయమన్నారు. ఎన్టీఆర్‌తో సమానంగా నటనలో తనదైన ముద్ర వేసుకున్న గొప్ప నటులు మాదాల రంగారావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాదాల రంగారావు నటించిన ప్రసిద్ధమైన చిత్రం 'ఎర్ర మల్లెలు' చిత్ర ప్రదర్శన జరిగింది.

## అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలి

### ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సిపిఐ కూనంనేని లేఖ

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు వెంటనే వెంటనే నష్టపరిహారం అందించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. దాంతోపాటు రాష్ట్రంలో ధాన్యం సేకరణలో మిల్లర్ల దోపిడీని అరికట్టాలని కోరుతూ ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు కూనంనేని గురువారం లేఖ రాశారు. అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలోని వరి, మొక్క జొన్న, మిర్చి, మామిడి వంటి పంటలు అధిక శాతంలో నష్టపోయాయని సీఎంకు రాసిన లేఖలో కూనంనేని పేర్కొన్నారు. నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందిస్తామని, రైతులు అధైర్యపడవద్దని ముఖ్యమంత్రిగా ప్రకటన చేశారని గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు పంటలకు పరిహారం అందించకపోవడంతో రైతులు తీవ్రమైన మానసిక వేధనకు గురవుతున్నారని అన్నారు. తేమశాతం 16 కంటే ఎక్కువగా ఉన్నదని చెప్పి క్వింటాల్ వరి ధాన్యంలో 5 నుంచి 6 కిలోల తరుగును తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరుగు తీస్తున్న విధానంపై ప్రశ్నించిన రైతులపై కొంతమంది మిల్లర్ల యజమానులు దాడులకు పాల్పడుతున్నారని లేఖలో కూనంనేని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ధాన్యం సేకరణ మేనేజ్‌మెంట్ పద్ధతికి భిన్నంగా కొనుగోలు కేంద్రాలు ధాన్యం కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో 17 శాతం తేమ ఉన్నా ధాన్యం కొనసాల్సి ఉండగా.. 16 శాతం తేమతో తూకం వేస్తున్నారని అన్నారు. వర్షంతో దెబ్బతిన్న ధాన్యంలో తాలు, నూకల పేరుతో క్వింటాల్ వరికి 10 నుంచి 15 కిలోలు కోత పెడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. వర్షాల కారణంగా నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ. 10వేలు ఇస్తామని ప్రకటించారని.. కౌలురైతులకు కూడా ఇస్తా మని ప్రకటించి.. డబ్బులు విడుదల చేసినప్పటికీ ఇప్పటికీ రైతుల ఖాతాల్లో జమ కాలేదని గుర్తు చేశారు. పైన పేర్కొన్న సమస్యలను పరిష్కరించి రైతులను ఆదు కోవాలని కూనంనేని సాంబశివరావు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను లేఖలో కోరారు.

## తెలంగాణ ఎంసెట్ ఫలితాల్లో నారాయణ విజయభేరి

### 100లోపు 35 ర్యాంకులు నారాయణ విద్యార్థులకే

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** గురువారం ప్రకటించిన తెలంగాణ ఎంసెట్-2023 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు సంచనాలు ఆవిష్కరించారు. తెలంగాణ ఎంసెట్‌లో స్టేట్ 6, 9 వంటి అత్యుత్తమ ర్యాంకులతో పాటు 15, 18, 19, 22, 30, 35, 36, 37, 43, 45, 46, 48, 51, 52, 53, 54, 60, 61, 64, 66, 67, 69, 72, 78, 82, 85, 86, 87, 89, 94 టాప్ 100లోపు 35 ర్యాంకులు నారాయణ విద్యార్థులే చేజిక్కించుకున్నారు. మొత్తంగా 10లోపు 2, 100 లోపు 35, 500లోపు 232, 1000లోపు 453 ర్యాంకులు సాధించి విద్యార్థుల మరియు తల్లిదండ్రుల ఆశయాల సాదనకు ఒక్క నారాయణ మాత్రమే సాధ్యమని మరోసారి నిరూపించామని నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి సింధూర నారాయణ, డైరెక్టర్ పి శరణి నారాయణ పేర్కొన్నారు. మొన్న ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లోనూ ఏ విద్యా సంస్థ సాధించలేనటువంటి ఫలితాలను సాధించి పోటీ పరీక్షల్లో తనకు తానే సాటి అని మరోసారి నిరూపించుకున్నారు. గత సంవత్సరంతో పోల్చితే సీటు సాధించే ర్యాంకుల సంఖ్య అత్యధికంగా ఉండటం గమనించాల్సిన విషయమన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ పి సింధూర నారాయణ మాట్లాడుతూ గత 44 సంవత్సరాలుగా కేవలం టాప్ ర్యాంకులను పరమావధిగా చేసుకొని రూపొందించిన నారాయణ విశిష్ట విద్యా ప్రణాళిక ద్వారానే ఈ ఘన విజయాలను సాధించగలిగామని తెలిపారు. అదేవిధంగా ఎంసెట్‌లోనూ నారాయణ విజయప్రస్థానం నిరంతరాయంగా కొనసాగుతోందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎంసెట్ ఫలితాల్లో టాప్ ర్యాంకులు సాధిస్తూ తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తూనే ఉన్నామని మరియు పోటీ పరీక్షల్లో తమకు పోటీ అనేది లేకుండా నిరంతరంగా శ్రమిస్తూనే ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. తమ రెగ్యులర్‌విద్యా ప్రణాళికలో ప్రతి వారం ఎన్-లెర్న్ సాఫ్ట్‌వేర్ ద్వారా ఛాప్టర్ వైజ్ ప్రాక్టీస్ టెస్టులు మరియు ఆన్‌లైన్ మాక్ టెస్టులు నిర్వహించడం వల్లనే నారాయణ విద్యార్థులు ఇంతటి ప్రతిభా పాఠవాలను ప్రదర్శించగలిగారని తెలిపారు. మరో డైరెక్టర్ పి శరణి నారాయణ మాట్లాడుతూ ఇంతటి ఘన విజయాలను సాధించగడానికి కారణాలను విశ్లేషిస్తూ ఇంటిగ్రేటెడ్ సిలబస్‌తో, ప్రణాళికను అనుసరించి రూపుదిద్దిన మైక్రోషెడ్యూల్, ఎక్స్‌పర్ట్స్‌చే రూపొందించిన స్టడీ మెటీరియల్, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన, రోజువారి టెస్టులు, వాటిపై సమగ్ర విశ్లేషణతో బలహీనతలను అధిగమిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకుపోయేలా ప్రతి విద్యార్థిని తయారు చేస్తున్నట్టు తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ పునీత్ అభినందనలు తెలిపారు.

## డ్రమ్ములో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**మహేశ్వరం, మే 25, ప్రభాత వార్త:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కు గూడ మునిసిపాలిటీ పరిధిలోని అయ్యప్ప స్వామి ఆలయం వెనకాల ఉన్న సూరం చెరువులో ఒక డ్రమ్ములో గుర్తుతెలియని మృతదేహాన్ని గురువారం సాయంత్రం పోలీసులు గుర్తించారు. ఈ సంఘటనకు సంబంధించిన పహాడీషరీష్ పోలీసుల కథనం ప్రకారం.. సూరారం చెరువునీటిలో నీలిరంగు డ్రమ్ములో గుర్తుతెలియని మృతదేహం (40) గుర్తించారు. మూడు రోజుల క్రితం హత్యచేసి డ్రమ్ములో వేసి నీటిలో పడవేసినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పహాడీ షరీఫ్ సిఐ కాశీవిశ్వనాథ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



డ్రమ్ములో గుర్తుతెలియని మృతదేహం

# ముందస్తు వరిసాగుపై అవగాహన కల్పించాలి

## ● కలెక్టర్ల సదస్సులో సీఎం కెసిఆర్ దిశానిర్దేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 25:** రాష్ట్రంలో అకాల వర్షాల ప్రభావంతో రైతాంగం నష్టపోతున్న నేపథ్యంలో ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. వానాకాలం పంట సన్నద్ధతతో పాటు, వానాకాలం, యాసంగి పంట కాలాలు కుదించేందుకు సిద్ధమైంది. నూతన సచివాలయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ అధ్యక్షతన జరిగిన కలెక్టర్ల సమావేశంలో ప్రధానంగా వ్యవసాయ శాఖపై విస్తృత చర్చ సాగింది. వరి పంట ముందస్తు సాగుపై చర్చలు జరిపారు. వరి పంటను నెల రోజుల ముందే సాగు చేసేలా రైతుల్లో అవగాహన కల్పించాలని సిఎం కెసిఆర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. యాసంగి వరి నాట్లు నవంబర్ 15 నుంచి 20 వరకు సిద్ధం చేసుకునేలా చూడాలని సూచించారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పంట కాల పరిమితి కుదింపుపై అన్నదాతలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ముందస్తు వరి సాగుపై నిపుణులు, శాస్త్రవేత్తలు ప్రతి మంగళవారం, శుక్రవారం రైతు వేదికల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని కెసిఆర్ సూచించారు. ముందస్తు వారి సాగుపై గ్రామ గ్రామాన రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు ప్రచారం కల్పించాలని కెసిఆర్ ఆదేశించారు. ప్రతి నెల జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు సమీక్ష చేయాలని స్పష్టం చేశారు. నవంబర్ 15 నుంచి 20కల్లా నాట్లు వేసుకోవాలని ఇలా అయితే మార్చి మూడో వారం నుంచి ఏప్రిల్ వారానికల్లా కోతలు కోసుకోవచ్చని వివరించారు.

ఫలితంగా భారీ వర్షాలు, అకాల వానల నుంచి అన్నదాతలు బయట పడవచ్చని కెసిఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ముందస్తు వరి సాగుపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కెసిఆర్ పేర్కొన్నారు. మరి యాసంగి ముందుగాల నాట్లు పడాలంటే వానాకాలం వరినాటును కూడా ముందుకు జరుపుకోవాల్సి ఉంటుందని, అందుకోసం రోహిణి కార్తె ప్రారంభంలోనే వానాకాలం వరినాట్లు మొదలు కావాలె. మే 25 నుంచి 25 జూన్ వరకు వానాకాలం వరినాట్ల ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంది. ఈ దిశగా జిల్లా కలెక్టర్లు రాష్ట్ర రైతాంగాన్ని వ్యవసాయ శాఖ సహకారంతో చైతన్యం చేయాల్సి ఉంటుందన్నారు. యాసంగిలో వరినాడు నవంబర్ నెలలో అలికితే తీవ్రమైన చిలికి నాడు పెరగదనే అపోహ రైతుల్లో ఉందని అది వాస్తవం కాదని, వరి ఈనే సమయంలో చలి వుండొద్దని, ఈన్తానప్పుడు చలి వుంటే తాలు ఎక్కువయిదని, ఎండలు ముదరక ముందే వరికోసుకుంటే గింజ గట్టిగ ఉండి తూకం కూడా బాగుంటదన్నారు. రాబోయే వానాకాలంలో ప్రధానంగా కంది పంట, పత్తి సాగు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ క్రమంలోనే వరిసాగు, వానాకాలం పంటల సన్నద్ధతపై సోమవారం జిల్లా కలెక్టర్లు, జిల్లా వ్యవసాయశాఖ అధికారులతో మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

జూన్ 2న కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో

## రాష్ట్ర అవతరణ దినోత్సవాలు

### వేడుకలకు హాజరుకానున్న కేంద్ర మంత్రులు

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహించే రాష్ట్ర అవతరణ వేడుకలకు బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను కేంద్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించేందుకు ప్లాన్ చేస్తుందన్నారు. జూన్ 2న రాష్ట్ర ప్రభుత్వానికి దీటుగా గోల్కొండ కోటలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వేడుకలు జరపనుంది. ఈ సందర్భంగా మువ్వెన్నెల జెండా ఆవిష్కరణ, పారా మిలటరీ దళాలు కవాతు చేయ నున్నాయి. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పలువురు కేంద్ర మంత్రులు హాజరు కానున్నారు.

# ఇంగ్లాండ్, అమెరికాలో మంత్రి కెటిఆర్ పర్యటన సక్సెస్



## ప్రతిష్టాత్మక కంపెనీల భారీ పెట్టుబడి ప్రకటనలతో తెలంగాణలో 42వేల మందికి ఉద్యోగావకాశాలు

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** తెలంగాణకు పెట్టుబడులు తెచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలననన సంకల్పంతో మంత్రి కెటిఆర్ చేపట్టిన ఇంగ్లాండ్, అమెరికా దేశాల పర్యటన విజయవంతంగా ముగిసింది. రెండు వారాల ఈ పర్యటనలో వివిధ కంపెనీ యాజమాన్యాలతో 80కిపైగా సమావేశాలు, ఐదు రౌండ్ టేబుల్ సమావేశాలతో పాటు రెండు కాన్ఫరెన్సులలోన మంత్రి కెటిఆర్ పాల్గొన్నారు. స్టార్టప్ స్టేట్‌గా తొమ్మిదేళ్లలోనే ప్రగతి పథంలో తూసుకుపోతున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు దిగ్గజ అంతర్జాతీయ కంపెనీలు ఆసక్తి చూపించాయి. తెలంగాణ అభివృద్ధి ప్రస్తానంలో భాగం అయ్యేందుకు సంతోషంగా ముందుకు వచ్చాయి. మంత్రి కెటిఆర్‌తో సమావేశ్వాల తరువాత తెలంగాణలో తమ పెట్టుబడి, విస్తరణ ప్రణాళికలను ప్రకటించాయి. వివిధ రంగాల్లో రాబోయే పెట్టుబడులతో రానున్న కాలంలో తెలంగాణలో 42వేల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఏర్పడుతాయి. ఈ పర్యటన సందర్భంగా ఇంగ్లాడులోని లండన్, అమెరికాలోని న్యూయార్క్, వాషిగ్టంన్, హ్యూస్టర్, హెండర్సన్, బోస్టర్‌లలో 80కిపైగా సమావేశాలకు మంత్రి కెటిఆర్ హాజరు అయ్యారు. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సురెన్సు, ఐటి, ఐటి ఆధారిత రంగాలు, మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్, ఏరోస్పేస్, రక్షణ, లైఫ్‌సైన్సెస్, మెడికల్ డివైజెస్, డిజిటల్ సొల్యూషన్స్, ఇన్నోవేషన్, డేటా సెంటర్, ఆటోమేటీవ్, ఈవి రంగాల్లో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ప్రఖ్యాత అంతర్జాతీయ కంపెనీలను మంత్రి కెటిఆర్ ఒప్పించారు. తెలంగాణ సాధించిన అసాధారణ వృద్ధిని కంపెనీల వివరించారు. అమెరికన్ ఏరోస్పేస్, డిఫెన్స్ కార్పోరేషన్‌లకు పెట్టుబడి గమ్యస్థానం హైదరాబాద్ ఎలా మారిందో చెప్పారు. అమెరికన్ హెల్త్ అసోసియేషన్, సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశాల్లో మంత్రికెటిఆర్ పాల్గొన్నారు. హైదరాబాద్ ఆవల ఐటిని విస్తరించాలనుకుంటున్న తెలంగాణ ప్రభుత్వ విజన్‌కు పలుప్రఖ్యాత కంపెనీలు మద్దతున ప్రకటించడం ఈ పర్యటనలో హైలెట్‌గా నిలిచింది. కెటిఆర్‌తో సమావేశం తరువాత తెలంగాణలోని టైర్ 2 నగరాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అనేక కంపెనీలు ముందుకు వచ్చాయి. 2015 నాటి అమెరికా టూర్ అనుభవనాలను ఈ పర్యటనలో కెటిఆర్ గుర్తుచేసుకున్నారు. తెలంగాణ ఏర్పడిన కొత్తలో రాష్ట్రానికి పెట్టుబడుల తేవడంలో చూపిన ఉత్సాహాన్ని ఈ పర్యటనలోనూ కెటిఆర్ కొనసాగిస్తూ మరిన్ని కంపెనీలను తెలంగాణాకు రప్పించడంలో విజయవంతం అయ్యారు. యాత్రను విజయవంతం చేసిన ఎన్నారైలు, భారతీయ ప్రవాసులకు మంత్రి కెటిఆర్ దన్యావాదలు తెలిపారు. మంత్రితో పాటు ఐటి, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్‌రంజన్, ఇన్వెస్‌మెంట్ ప్రమోషన్, ఎన్ఆర్ఐ వ్యవహారాల ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, తెలంగాణ డిజిటల్ మీడియా వింగ్ డైరక్టర్ దిలీప్ కొణంతం, లైఫ్ సైన్సెన్ సిఈఓ శక్తి ఎం నాగప్పన్, ఏరోస్పేస్ డిఫెన్స్ డైరక్టర్ ప్రవీణ్, తో పాటు అధికారులు అమర్‌నాథ్‌రెడ్డి, వెంకటశేఖర్‌లు ఉన్నారు.

## నూతన సచివాలయం అద్భుతం.. కానీ ఆహ్వాన పత్రికైనా పంపలేదు

### మరోసారి రాష్ట్ర ప్రభుత్వంపై గవర్నర్ తమిళిసై వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 25:** గవర్నర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య రగడ ఇంకా కొనసాగుతూనే ఉంది. చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో హాజరైన గవర్నర్ తమిళిసై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో నూతన సచివాలయం అద్భుతంగా నిర్మించారని కితాబు ఇచ్చారు. కానీ సచివాలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానించలేదని, కనీసం ఆహ్వాన పత్రిక పంపలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ సాగర్ తీరాన అంబేద్కర్ జయంతి రోజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కూడా తనను ఆహ్వానించలేదని గవర్నర్ అన్నారు. రాజ్‌భవన్‌లోనే ఉండి అంబేద్కర్‌కు నివాళులు అర్పించానన్నారు. కొత్త పార్లమెంట్ ప్రారంభోత్సవం వివాదాస్పదం అవుతోందని, ప్రధాని చేతుల మీదుగా కాకుండా రాష్ట్రపతే ప్రారంభించానలి విపక్షాలు అంటున్నాయని పేర్కొనానరు. రాష్ట్రపతికి రాజకీయాలతో సంబంధం లేదని అంటున్నారన్నారు. గవర్నర్లు, రాష్ట్రపతి మాదిరిగానే రాజకీయేతర వ్యక్తులే కదా అని తమిళిసై అన్నారు. ప్రత్యేకించి తమిళనాడు, తెలంగాణలో రాజ్యాంగబద్ధ వ్యక్తులను ఎలా అవమానిస్తున్నారో చూస్తున్నామని, అన్ని విషయాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.

## 1.50 కోట్ల ఎకరాల్లో సాగు

≫ సరిపడా 22.50 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొంది. వీటిలో 135 రోజుల మధ్యస్థలం, 125 రోజుల తక్కువ కాలపరిమితి కలిగిన వరి వంగడాలను వేసుకునేలా చర్యలు తీసుకుంది. ప్రధానంగా ఐదు రకాల మధ్యస్థ కాలపరిమితి కలిగిన వరి వంగడాలు, స్వల్పకాలిక వ్యవధి కలిగిన 10 రకాల వరి వంగడాలను వేసుకోవాలని చెబుతోంది. అంతేకాకుండా జూన్ 10 నుండ 20వ తేదీల మధ్య వరి నారుమళ్లు వేయాలని, వెదజల్లే పద్ధతిని సాగు చేపట్టాల ప్రతిపాదించింది. మార్చి చివరి నాటికి యాసంగి కోతలు పూర్తి చేస్తే వడగళ్ల నష్టాన్ని నివారించవచ్చని అంచనా వేసింది. అలాగే నానో యూరియా, డీఏపీ ఎరువుల వాడకాన్ని విస్తృతం చేయనుంది. అయితే తెలంగాణలో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే వానాకాలం సీజనులో దాదాపు 60 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయనున్నారు. ఇందుకు గాను ఎకరానికి రెండు నుండి మూడు ప్యాకెట్ల విత్తనాలు వినియోగిస్తారు. ఈ లెక్కన సుమారు 1.50 కోట్ల ప్యాకెట్ల విత్తనాలు అవసరం ఉంటుంది. మరోపక్క వచ్చే వానాకాలం సీజనులోనూ విత్తనాలపై సబ్సిడీ ఇవ్వకుండా చేతులెత్తేసింది. గత మూడేళ్లుగా విత్తనాలపై సబ్సిడీని ఎత్తేసింది. వరి, జొన్న తదితర ఆహార ధాన్యాలు, కంది, పెసర, మినుము తదితర పప్పు ధాన్యాలు, వేరుశెనగ, నువ్వులు, పొద్దుతిరుగుడు, సోయా వంటి నూనెగింజల విత్తనాలపై 2019 సంవత్సరం వరకూ రైతులకు 33 శాతం సబ్సిడీ ఇచ్చేది. అయితే తదుపరి 2020 నుండి విత్తనాలన్నింటిపైనా సబ్సిడీని ఎత్తివేసింది. అప్పటి నుండి రాష్ట్రంలోని అన్ని పంటల విత్తనాలకూ సబ్సిడీలు అమలు చేయకపోవడంతో రైతులపై పెట్టుబడి భారం భారీగా పెరిగింది. కానీ పంట పొలాలను సారవంతం చేసేందుకు రైతులు వేసే పచ్చి రొట్టకు సంబంధించి జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలకు కేంద్ర ప్రభుత్వం 65 శాతం సబ్సిడీని అమలు చేస్తోంది. ఇదే పచ్చిరొట్ట విత్తనాలను వానాకాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. మిగిలిన విత్తనాలకు వ్యవసాయ శాఖ ఎటువంటి సబ్సిడీని వానాకాలం ప్రణాళికలో ప్రతిపాదించలేదు.



గురువారం కొత్త సచివాలయం వద్ద కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి కెసిఆర్

## తిరుపతి పాసింజర్ రైలు ఆలస్యంపై ప్రయాణికుల ఫిర్యాదు

**గుంతకల్లు రైల్వే, మే 25 ప్రభాతవార్త :** అనంతపురం జిల్లా పరిధిలోని కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే రోజువారి ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసు నిత్యం ఆలస్యంగా నడుస్తుండటం పట్ల విసుగుచెందిన ప్రయాణికులు ఎట్టకేలకు ఈ మేరకు బుధవారంరైల్వే శాఖకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. నైరుతి రైల్వే, మైసూర్ డివిజన్ పరిధిలోని కదిరిదేవరపల్లి నుంచి తిరుపతికి వెళ్లే నెంబర్ 07590 ప్రత్యేక పాసింజర్ రైలు గుంతకల్లుకు నిర్ణీత సమయం ప్రకారం సాయంత్రం 6:25 గంటలకు రావాల్సి ఉండగా, ప్రతిరోజు రాత్రి 9:30 గంటలకు గుంతకల్లుకు వస్తుందని బాధితులు రాత పూర్వకంగా గుంతకల్లు రైల్వే స్టేషన్ మేనేజర్‌కు ఇచ్చిన తన ఫిర్యాదు (నెంబర్ : దక్షిణమధ్య రైల్వే/277695, తేది 24.05. 2023)లో పేర్కొన్నారు. ప్రయాణికుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన డిప్యూటీ స్టేషన్ సూపరిం టెండెంట్ ఫిర్యాదు సమాచారాన్ని ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్తామని ప్రయాణికులకు తెలిపారు.

## మరికొన్ని వేసవి ప్రత్యేక రైళ్లు జూలై వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, మే 25 ప్రభాతవార్త :** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుతం నడుపుతున్న వేసవి ప్రత్యేక రైలు సర్వీసులలో మరికొన్నింటిని జూలై ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి అగర్తల మధ్య ప్రతి సోమవారం బయల్దేరే నెంబర్07030 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 06 నుంచి జూలై 31 వరకు పొడిగించారు.


అలాగే అగర్తల నుంచి సికింద్రాబాద్‌కు ప్రతి శుక్రవారం బయల్దేరే నెంబర్ 07029 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 09 న ఉంచి ఆగస్టు 04 వరకు, తిరుపతి నుంచి జాల్నాకు ప్రతి మంగళవారం బయల్దేరే నెంబర్ 07413 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 06 నుంచి జులై 25 వరకు జాల్నా నుంచి తిరుపతికి ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 07414 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 11 నుంచి జూలై 30 వరకు, జాల్నా నుంచి ఛాప్రాకు ప్రతి బుధవారం బయల్దేరే నెంబర్ 07651 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 07 నుంచి జూలై 26 వరకు, ఛాప్రా నుంచి జాల్నాకు ప్రతి శుక్రవారం బయల్దేరే నెంబర్ 07652 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 09 నుంచి జూలై 28 వరకు, అహ్మదాబాద్ నుంచి తిరుచిరాపల్లికు ప్రతి గురువారం బయల్దేరే నెంబర్ 09419 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 01 నుంచి 29 వరకు, తిరుచిరాపల్లి నుంచి అహ్మదాబాద్‌కు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 09420 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ 04 నుంచి జూలై 02 వరకు పొడిగించామన్నారు.

## వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య కల్యాణం



సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకస్వాములు, వీక్షిస్తున్న ఆలయ చైర్మన్

**ఇంద్రకీలాద్రి, మే 25, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామలేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ప్రతిమాసం షష్ఠి తిధిన నిర్వహించే శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణంలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, పాలక మండలి సభ్యులు కట్టా సత్తయ్య పాల్గొన్నారు.



శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్‌ప్యాడ్ వద్ద నింగికి ఎగిరేందుకు సిద్ధంగా జీఎస్ఎల్వి ఎఫ్12 రాకెట్

## 29న ప్రయోగానికి తుది ఏర్పాట్లు

### జిఎస్ఎల్వి ఎఫ్12 తర్వాత అన్నీ ప్రతిష్టాత్మక ప్రయోగాలే

**శ్రీహరికోట (తడ), మే 25 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ జిఎస్ఎల్వి ఎఫ్12 రాకెట్ ప్రయోగానికి తుది ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం శాస్త్రవేత్తలు రాకెట్ ప్రయోగ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. షార్‌లోని సెకండ్ లాంచ్‌ప్యాడ్ నుంచి ఈ నెల 29న ఉదయం 10.42 గంటలకు భారతీయ నావిక్ ఉపగ్రహం ఎన్‌విఎస్ 01 ప్రయోగిస్తున్నారు. 2232 కిలోల బరువు ఉన్న ఈ ఉపగ్రహం ఇప్పటిదాకా ఉన్న నావిక్ ఉపగ్రహాల సరసన చేరి భారతీయ వాహన చోదకులకు మార్గదర్శిగా మారనుంది. ఈ కీలక ప్రయోగం తర్వాత శ్రీహరికోట నుంచి చంద్రయాన్-3తో పాటు మరిన్ని ప్రతిష్టాత్మక రాకెట్ ప్రయోగాలు చేపట్టనున్నారు. గగన్‌యాన్‌కు ముందస్తు పరీక్షలు, మరిన్ని పరిశోధనలు, మానవ రహిత ఉపగ్రహ ప్రయోగం వంటివి కూడా త్వరలోనే జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జిఎస్ఎల్వి ఎఫ్12 రాకెట్ ప్రయోగ విజయాన్ని ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇదిలావుంటే షార్‌లో రాకెట్ ప్రయోగం జరుగుతున్న సెకండ్ లాంచ్‌ప్యాడ్ అతిపెద్దవైన విద్యుద్దీపాల మధ్య వెలుగులు విరజిమ్ముతోంది. రాకెట్‌ను రాత్రిపూట ఫోటోలు తీసి ఇస్రో ఇటీవల విడుదల చేసింది. ఆ దృశ్యాలను కన్నులపండుగగా సామాజిక మాధ్యమాలలో తిలకిస్తున్నారు.

# మొదటిఘాట్‌లో పిట్టగోడలు రక్షణనిస్తాయా!?



## వాహనాలు ఢీ కొంటే ధ్వంసమవుతున్న గోడలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** పుణ్యక్షేత్రం తిరుమలకొండకు ఉన్న మొదటి, రెండవ రెండు ఘాట్‌రోడ్ల వాహనాల రాకపోకలకు రక్షణగా నిలుస్తాయా?! వాహనాలు అదుపుతప్పి పిట్టగోడ లను, రైలింగ్‌లను ఢీకొంటే అదుపుతప్పి లోయల్లోకి పడిపోకుండా కాపాడగలవా? అనే సందేహాలు ఇప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారు ల్లోనేగాక భక్తుల్లోనూ చివరకు ఆర్టీసి విభాగంలో సీనియర్ డ్రైవర్లను కలవరపరుస్తోంది. తాజాగా బుధవారం మధ్యాహ్నం తిరుమల నుంచి తిరు పతికి వెళుతున్న ఆర్టీసి విద్యుత్‌బస్సు వేగంగా వచ్చి మొదటిఘాట్‌లో(డౌన్‌ఘాట్) 28-29వ మలుపుల వద్ద ఒక్కసారిగా స్టీరింగ్ లాక్‌కావడంతో తిరగలేక అదుపుతప్పి పక్కనే ఉన్న రైలింగ్‌ను ఢీకొని ఆపై తక్కువ ఎత్తులో ఉన్న గోడపైకి దూసుకెళ్లి చిన్నపాటి లోయలో బోల్తా పడింది. 28మంది ప్రయాణీకులతో తిరుపతికి దిగుతున్న విద్యుత్ బస్సు బోల్తాపడిన ఘటనలో ఆరుమంది యాత్రికులు గాయాలకు గురయ్యారు. ఆర్టీసి విద్యుత్ బస్సు డ్రైవర్ రెడ్డప్ప చాకచక్యంతో వ్యవహరించడంతో పెద్దప్రమాదం తప్పింది. లేకుంటే కొంత ముందుకువచ్చి పిట్టగోడను ఢీకొని ఉన్నా పదిఅడుగుల లోయలోకి పడిపోయేది. తిరుమల-తిరుపతి మధ్య ఆర్టీసి విద్యుత్ బస్సులు ప్రవేశపెట్టిన తరువాత బుధవారం మధ్యాహ్నం జరిగిన ప్రమాదం తొలిసారిగా నమోదైంది. దీంతో విద్యుత్ బస్సుల కండీషన్, డ్రైవర్ల పనితీరుపై ఇప్పుడు చర్చమొదలైంది. ఏకంగా టిటిడి అధికా రులేగాక ఆర్టీసి వర్గాలను కూడా ఒకింత ఆందో ళనకు గురిచేసింది. ఈ నేపథ్యంలో తిరుమల నుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో వాహనాల వేగం పెరిగితే ప్రయాణానికి రక్షణగా నిలబడు తుందా అనే సందేహాలు భక్తుల్లోనూ వ్యక్తమవుతు న్నాయి. ఎప్పుడో రెండు దశాబ్దాల క్రిందట తిరు మల నుంచి తిరుపతికి దిగే ఆర్టీసి బస్సులు తరచూ అదుపుతప్పి లోయల్లోకి ఒరిగిపోయేవి. ఆ తరువాత ఒక్కసంఘటన కూడా ఆర్టీసి బస్సులు ప్రమాదాలకు గురైనట్లు నమోదు కాలేదు. ప్రస్తుతం పర్యావరణ పరిరక్షణలోభాగంగా 65వరకు విద్యుత్ బస్సులను నడుపుతోంది. ఈ బస్సులన్నీ కొత్తవి కావడం, కండీషన్‌లోనే ఉండటంతో జరిగిన ప్రమాదం అందరిలోనూ భయానికి గురిచేస్తోంది.

**మొదటిఘాట్‌లో క్రాష్‌బారియర్స్, రక్షణగోడల బలోపేతం ఏదీ!?:**

సహజంగానే తిరుమల ఘాట్‌రోడ్లపై ప్రయాణ మంటేనే యాత్రికుల వాహనదారులేగాక స్థానికులు కూడా ఒకింత అంతర్మథనం చెందుతారు. అలాంటిది ఆర్టీసి సంస్థ ప్రత్యేకించి తిరుపతి, అలిపిరి, మంగళం, తిరుమల డిపోలకు చెందిన ఘాట్‌లో బస్సులు నడిపే డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణనిస్తారు. వీరికి అన్ని విధాలా బస్సులు నడపడంలో అను భవం కూడా ఉంటుంది. ఇదే నేపథ్యంలో తిరుమల మొదటి ఘాట్‌లో తిరుపతికి దిగే సమయంలో ఇరవైఏళ్ళుగా ఆర్టీసి బస్సులు ప్రమాదానికి గురైన సంఘటనలు లేదనేది గణాంకాలు. అలాంటిది విద్యుత్‌తో నడిచే బస్సులను ఒలెక్ట్రా సంస్థ కొంతమంది డ్రైవర్లకు శిక్షణనిచ్చి ఈ బస్సులను ఘాట్‌లో నడుపుతోంది. దీనివల్ల కొందరు ఘాట్‌లో బస్సులను ఏమేరకు వేగంతో నడపాలనేది తెలియడంలేదు.

పైగా శేషాచలం కొండల మధ్యలో ఉన్న మొదటిఘాట్‌లో మలుపుల వద్ద తీసుకో వాల్సిన జాగ్రత్తలు కూడా పాటించడంలేదనేది విమర్శలు. దాదాపు 35కోట్ల రూపాయల అంచనాతో మొదటి, రెండు విడతలుగా తిరుమలకు చేరుకునే రెండోఘాట్‌లో రెండేళ్ల క్రిందట ఆర్‌సిసి రోడ్లు, క్రాష్‌బారియర్స్, రక్షణ గోడల ఎత్తుపెంపు చేశారు.


అదే విషయంలో మొదటిఘాట్‌లో టిటిడి అధికారులు ప్రతిపాదనలు సిద్ధంచేసినా క్రాష్ బారియర్స్ ఏర్పాటు, రక్షణ గోడలు ఎత్తుపెంపు, మరింత పటిష్టంగా నిర్మించడం గాలికొదిలేశారు. ఇదే కారణంతోనే ఆర్టీసి విద్యుత్ బస్సు 28వ మలుపువద్ద అదుపుతప్పడంతో లోయలోకి బోల్తా పడింది. ఈ సంఘటన ప్రాంతాన్ని గురువారం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి రవాణా జిఎం శేషారెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు పరిశీ లించారు. మొదటిఘాట్‌లో యుద్ధప్రాతిపదికన వాహనాల ప్రయాణానికి రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవడానికి చూడాలని ఆదేశించారు. ఇప్పుడున్న వరకు మొదటిఘాట్‌లో రక్షణగోడలు, రైలింగ్‌లు పెద్దపెద్ద వాహనాల ప్రయాణానికి ఆశించిన స్థాయిలో రక్షణకల్పించలేవనేది ఇంజనీరింగ్ వర్గాల వాదన.

# టాలెంట్‌ను ప్రోత్సహించటానికే 'వి మెగా పిక్చర్స్'



ఆర్ఆర్ఆర్ మూవీతో వరల్డ్ పాపులర్ హీరో అయ్యారు రామ్‌చరణ్... ఆయన యూవీ క్రియేషన్స్‌లోని తనస్నేహితుడు విక్రమ్ రెడ్డితో చేతులు కలిపారు.. కొత్త కాన్సెప్ట్ చిత్రాలను, యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి వీరిద్దరూ 'వి మెగా పిక్చర్స్' బ్యానర్‌ను స్థాపించారు.. పాన్‌ఇండియా ప్రేక్షకులు మెచ్చేలా విలక్షణమైన చిత్రాలను ఈసంస్థ రూపొందించనుంది.. అదే సమయంలో యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి వేదికగా మారుతుంది.. నిర్మాణ సంస్థ వి మెగా పిక్చర్స్ బ్యానర్‌లో తిరుగులేని వినోదాన్ని ప్రేక్షకులకు అందించటానికి సిద్ధంగా ఉంది.. రామ్‌చరణ్ మాట్లాడుతూ, మా వి మెగా పిక్చర్స్ బ్యానర్ విలక్షణమైన ఆలోచనలను ఆవిష్కరిస్తూ సరికొత్తగా వాతావరణాన్ని పెంపొందించటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. విక్రమ్ మాట్లాడుతూ, ఈ సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించటం అనేది మాలో తెలియని ఆనందాన్ని కల్గిస్తోందన్నారు.

# పవన్‌కళ్యాణ్ 'ఓజి'పై ఆసక్తికర బజ్



పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ హీరోగా యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా తెరకెక్కుతున్నచిత్రం ఓజి.. ప్రముఖ దర్శకుడు సుజీత్ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. భారీ యాక్ష్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఇపుడు శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈచిత్రంపై ఆసక్తికర బజ్ తెలుస్తోంది. ఈసినిమాను మేకర్స్ పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో ఎక్కువగా ప్లాన్‌చేసినట్టు తెలిసింది.. పవన్‌పై తాజాగా కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.. ఈసినిమా షూటింగ్ ఈ ఏడాది అక్టోబర్‌లోగా పూర్తయ్యేలా మేకర్స్ ప్లాన్‌చేస్తున్నారని తెలిసింది.. అన్నీ అనుకున్న విధంగా జరిగితే ఈచిత్రం ఈ ఏడాది డిసెంబర్‌లోనే విడుదల ఉండొచ్చని అంటున్నారు.. ఈచిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు.. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఈచిత్రం రూపొందుతోంది.

# కార్తీ 25వ చిత్రం 'జపాన్' దీపావళికి

వరుస హిట్స్‌తో దూసుకుపోతున్న హీరో కార్తీ ప్రస్తుతం జోకర్ ఫేమ్ రాజుమురుగన్ దర్శకత్వంలో అవుట్ అండ్ అవుట్ అడ్వెంచరస్ థ్రిల్లర్ 'జపాన్' మూవీ చేస్తున్నారు.. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు సంయుక్తంగా నిర్మిస్తున్నారు..



కార్తీ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ సినిమాలో ఆయన పాత్ర ఇంట్రో గ్లింప్స్ విడుదల చేశారు.. కార్తీని జపాన్‌గా పరిచయంచేశారు. ఇందులో ఓ పెక్యులర్‌పాత్రలో నటిస్తున్నారు. .అతని గురించి వేర్వేరు వ్యక్తులకు విభిన్న అభిప్రాయాలు ఉంటాయి.. ముగ్గురు డిఫరెంట్ వ్యక్తులకు అతను హీరో, కమెడియన్, విలన్... కార్తీ గ్లింప్స్‌లో గిరిజాల జుట్టుతో డిఫరెంట్ లుక్‌లో హిలేరియస్‌గా కన్పించారు. గ్లింప్స్ భరోసా ఇస్తున్నట్టు జపాన్ అడ్వెంచర్ రైడ్‌ను అందించబోతోంది.. మేకర్స్ అనౌన్స్ చేసినట్టుగా జపాన్ ఈఏడాది దీపావళికి విడుదల కానుంది.. తొలిసారిగా కార్తీ సరసన అను ఇమ్మాన్యుయేల్ నటిస్తోంది.. సునీల్ కీలకపాత్రలో కన్పించనున్న ఈ చిత్రంలో ప్రముఖ సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ తొలిసారిగా నటిస్తున్నారు. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు.

# 'ప్రేమదేశపు యువరాణి' ట్రైలర్

యామిని రాజ్, విరాట్‌కార్తీక్, యామిని రాజ్, ప్రియాంక రెవ్రి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం ప్రేమదేశపు యువరాణి... ఈచిత్రానికి సాయి సునీల్ నిమ్మల దర్శకత్వం వహించారు. ఆనంద్‌వేమూరి, హరిప్రసాద్ సిహెచ్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ట్రైలర్ రిలీజ్ అనంతరం హీరో విశ్వక్‌సేన్ మాట్లాడారు. ఈచిత్రం టీంకు ఆల్‌ది బెస్ట్ అన్నారు. హీరో యామిని



రాజ్, కిరాక్ కార్తీక్‌లు చాలా బాగా నటించారని అన్నారు. ఈసినిమా అందరికీ మంచి పేరుతీసుకురావాలని కోరుకుంటున్నానని అన్నారు. దర్శకుడు సాయి సునీల్ నిమ్మల మాట్లాడుతూ, మమ్మల్ని నమ్మిఈచిత్రాన్ని మంచి బడ్జెట్‌తో అందించిన మా నిర్మాతలు ఆనంద్ వేమూరి, హరిప్రసాద్ గార్లకు థాంక్స్ అన్నారు. హీరోలుగా యామిని రాజ్, కిరాక్ కార్తీక్ చక్కగా పెర్ఫార్మ్‌చేశారన్నారు. హీరోయిన్‌గా ప్రియాంక రెవ్రి, విలన్‌గా పవన్ నటించారని తెలిపారు. ప్రేక్షకులు చిన్న చిత్రాలకు ఎంకరేజ్ చేస్తున్నారు కాబట్టే మాలాంటి కొత్తవాళ్లు ఇండస్ట్రీకి వచ్చిన సినిమాలు చేయగలుగు తున్నామని తెలిపారు. అందరి సహకారం కావాలని కోరారు. కార్యక్రమంలో పవన్‌కుమార్ ముత్యాల, తదితరులు మాట్లాడారు. మెహబూబ్ బాషా, హరికృష్ణ, యోగి కత్రి, రఘు, సునీత మనోహన్, పవన్ ముత్యాల రాజా రెడ్డి, సందీప్, స్రవంతి, బండసాయి, బక్కసాయి, ప్రత్యూష, గోపీ, నాయుడు

'నవరసరాయ' డాక్టర్ నరేష్ వికె గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టు 'మళ్లీపెళ్లి'.. యూనిక్ కథతోతెరకెక్కుతున్న ఈచిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో పవిత్ర లోకేష్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మెగా మేకర్ ఎమ్మెస్ రాజు రచన, దర్శకత్వం వహించారు. విజయకృష్ణ మూవీస్ బ్యానర్‌పై నరేష్ స్వయంగా నిర్మించారు. ఈచిత్రం ఈనెల 26న విడుదల కానున్న సందర్భంగా హీరో నరేష్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..




9వ ఏట 'పండంటి కాపురం'తో నటుడిగా ప్రయాణం మొదలు ఎట్టటం నా అదృష్టం... 18వ ఏట నాలుగు స్థంభా లాటతో హీరోగా మారాను.. నటుడిగా, నిర్మాతగా, స్టూడియో ఓనర్‌గా నా ప్రయాణం గురించి మీకు తెలుసు.. నా సినీ జీవితంలో 50ఏట ,అలాగే విజయ్ కృష్ణ మూవీస్ స్థాపించి 50ఏళ్లు , ఇవన్నీ కలిసి వచ్చిన మళ్లీ హీరోగా 'మళ్లీ పెళ్లి' చేయటం నా అదృష్టం. పెళ్లి అనేది చాలా పవిత్రమైంది.. దాన్ని గౌరవించాలనే కోణంలోనే మళ్లీ పెళ్లి సినిమా చేశాం.. ఈ చిత్రం తెలుగు, కన్నడలో చేశాం... యూత్‌లో చాలా బజ్ వచ్చింది.. అన్నీ ఏజ్ గ్రూపువారికి కనెక్ట్ అయ్యే కంటెంట్ ఉంది. చాలా బజ్ ఉంది... ఈ బజ్ టికెట్స్‌గా కన్వర్ట్ అవుతుందనే నమ్మకం ఉంది... డీసెంట్ ఓపెనింగ్స్‌తోవిజయ్ కృష్ణ మూవీస్‌లో పెద్దహిట్ కొడతామనే నమ్మకం ఉంది.

**ప్రమోషన్స్ చాలా బాగా చేశారు.. మీ వ్యక్తిత జీవితానిదా? సినిమాదా? అనేది ఎవరికీ అర్థం కాలేదు?**

లేదండీ,.. అది మా వ్యక్తిగత జీవితానికి సంబంధించినదే.. ఏదో గిమ్మిక్ చేసి, ఆడియెన్స్‌ను చీట్ చేయాలనే ఉద్దేశ్యం మాకు లేదు.. ఒకవైపు షూటింగ్ జరుగు తుంటే.. కొన్ని దుష్టశక్తులు అసత్య ప్రచారాలు చేశారు.. వాటికీ బ్లాస్ట్ ఇవ్వాలని అనుకు న్నాం.. పవిత్ర ,నేను కలిసి జీవిస్తున్నామని చెప్పాలనుకున్నాం.. అపుడే ఆ లిప్‌లాక్ వీడియోను విడుదల చేశాం...అందుకే ఆ వీడియోలపై ఎలాంటి పేర్లు వేయలేదు.. అయితే వాటికి దేశవ్యాప్తంగా చాలా బజ్ వచ్చింది. ఇందులో గిమ్మిక్ లేదు. సినిమాలో ఇంకా చాలా షాకింగ్ కంటెంట్ ఉంది.. మళ్లీ పెళ్లి ఆటమ్ బాంబ్‌గా పేలుతుంది... ఎంటర్‌టైన్ చేస్తుంది. షాకిస్తుంది..

**ఎమ్మెస్ రాజు కథ చెబుతున్నపుడు మీ జీవితంలో సంఘటనలకు కనెక్ట్ అయ్యారా?లేదా అలా రాయించారా?**

డర్టీహరి... చూసినపుడే రాజుగారితో కనెక్ట్ అయ్యాను.. వేరే సబ్జెక్టుని చేయాలని అనుకున్నాం... అదే సమయంలకొన్ని సంఘటనలు జరిగాయి.. వాటిని ఆయన పరిశీలించారు.. ఒకరోజు నా దగ్గరకు వచ్చి, నేను ఒక కథ చెబుతాను.. అది మీకు ప్రపంచానికి కనెక్ట్ అవుతుంది. అన్నారు. అలా మళ్లీపెళ్లి ప్రాజెక్టు స్టార్ట్ అయ్యింది.. నేను విజల్ కొట్టే సీన్ పబ్లిక్ డొమైన్‌లో ఉంది.. అలా ఎందుకు చేశారని రాజుగారు అడిగారు (నవ్వుతూ), ఇది బయోపిక్‌కాదు. ఇది ఏమిటనేది 26న తెలుస్తుంది.. మళ్లీపెళ్లి సొసైటీని ఫోకస్ చేస్తుంది... అందులో నేను కూడ ఒక భాగం..

**ఈచిత్రానికి హీరోగా, నిర్మాతగా చేశారు కదా.. ఏది ఎక్కువ తృప్తినిచ్చింది?**

నటుడిగా థ్రిల్ ఉంది... ఒక సినిమా హిట్టు కొట్టటమే చాలా కష్టం.. పదికోట్ల మందిలో వందమంది కూడ బిజీగా ఉండరు... సినిమాల్లో పది మంది హీరోలే ఉంటారు. నేను ఇన్ని హిట్స్ ఇచ్చి, నేనుగా వెనక్కి వెళ్లాను.. మళ్లీ వచ్చాను.. క్యారెక్టర్ ఆర్టిస్టుగా చేశాను.. ఇపుడు మళ్లీ హీరోగా చేస్తున్నాను.. యాభై ఏళ్ల నటనలో పూర్తిచేసుకోవటం గొప్ప థ్రిల్... నిర్మాతగా పెద్ద బాధ్యత ఉంటుంది. అంత పెద్ద బ్యానర్‌ని మళ్లీ తీసుకురావటం, వారి వారసత్వాన్ని కాపాడటం, ఒక మంచి ఎంటర్‌టైనర్‌ను ఇవ్వటం పెద్ద బాధ్యత.. ఈ విషయంలో రాజుగారిని నమ్మాను.. చాలా హార్డ్‌వర్క్ చేశాం.ఇది రెగ్యులర్ సబ్జెక్టు కాదు.చాలా రీసెర్చ్ చేశాం. నటుడిగా, నిర్మాతగా ఇది పెద్ద ప్రయోగం. యూత్, ఫ్యామిలీ,మాస్,అందరికీ కనెక్ట్ అయ్యే సినిమా మళ్లీ పెళ్లి... నిర్మాతగా చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాను.

# ప్రీమియర్స్‌లోనే సూపర్బ్ రెస్పాన్స్

ఒక భాషలో సూపర్‌హిట్ అయిన చిత్రాన్ని మరిన్ని భాషల్లో విడుదల చేయటం చాలా పరిపాటి అయిపోయింది.. ఇక తెలుగు సినీ ప్రేక్షకులకు అయితే భాషతో సంబంధం లేకుండా కంటెంట్ బాగుంటే సినిమాను ఆదరించటం కొత్తేమీకాదు.. కాంతార అనే కన్నడ చిత్రాన్ని ఎంత పెద్ద హిట్ చేశారో తెలిసిందే.. కేరళ రాష్ట్రంలో 2018లో సంభవించిన ప్రకృతి విపత్తు (వరదలు) వల్ల రాష్ట్రం మొత్తం అతలాకుతలమైంది.. ఈ వాస్తవ సంఘటనల ఆధారంగా మాలీవుడ్ యాక్టర్ తోనివో థామస్ ప్రధానపాత్రలో రూపొందిన చిత్రం 2018... ఇప్పటికే మలయాళంలో రిలీజ్ అయి సెన్సేషనల్ విజయంసాధించింది.. ట్రేడ్ వర్గాల లెక్కల ప్రకారం రూ.131 కోట్లు వసూలు చేసింది.. అఖండ విజయం అందుకున్న ఈచిత్రానిన అన్ని భాషలోన్ల విడుదల చేసేందుకు సన్నా



హాలు జరిగాయి.. తెలుగులో సినిమా హక్కులను ప్రముఖ నిర్మాత బన్నీవాసు దక్కిం చుకున్నారు. ఆల్‌రెడీ తెలుగు రిలీజ్ చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈనెల 26న ఈచిత్రం థియేటర్లలోకి రాబోతోంది.. నిర్మాత బన్నీవాసు మాట్లాడారు..సినిమా గొప్ప విజయం సొంతం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.. సినిమా చూడగానే తనకు నచ్చిందని, అందుకే తెలుగు లో విడుదల చేయాలని అనుకున్నానని అన్నారు. దర్శకుడు జూడ్ అంతనీ జోసెఫ్ మాట్లాడుతూ, ఈచిత్రం తనకు ఎంతో ప్రత్యేకమన్నారు. నిర్మాత వేణు మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు తమ సినిమాను సక్సెస్ చేస్తారని అన్నారు. ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకర్ మాట్లాడుతూ, ఇలాంటి చిత్రాలు ఇంకా రావాలని వాస్తవాలను తెలియజేసే సినిమాను సినీ ప్రేమికులు ఎపుడూ ఆదరిస్తూనే ఉంటారన్నారు..







# ఓటిటిలో రిలీజ్ కాబోతున్న 'సత్తిగాని రెండెకరాలు'

ప్రముఖ తెలుగు ఓటిటి 'ఆహా' ప్రేక్షకులందరినీ ఆకట్టుకుంటూ అందరూ గొప్పగా మాట్లాడుకునేలా వైవిధ్యమైన కథాంశాలతో అందించే బృహోత్తర కార్యక్ర మానికి శ్రీకారం చుట్టింది. ప్రాంతీయ ప్రతిభను ప్రపం చానికి పరిచయం చేసేలా అసాధరణమైన కంటెంట్‌ను అందిస్తోంది..ఈ క్రమంలోనే డార్క్ కామెడీతో రూపొం దిన సత్తిగాని రెండెకరాలు సినిమాను ప్రేక్షకులముం దుకు తీసుకొస్తోంది.. ఈసినిమా ట్రైలర్‌ను ఆహాలో విడుదల చేశ్రారు.. దేశ వ్యాప్తంగా ప్రేక్షకులకు ఆకర్షణీ యమైన కథాంశాలను అందించే ఆహా ఇపుడు ఈ



సినిమా ట్రైలర్ ఈవెంట్‌తో మరో మైల్‌స్టోన్‌ను చేరు కుంది.. కథ విషయాని కొస్తే.. తెలంగాణలోని ఓచిన్న పల్లెలూరి నేపథ్యంలో సాగుతుంది.. అందులో ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించే తండ్రికి ఓ సమస్య వస్తుంది.. తనకు ఎదురైన సమస్యలను దాటి తన కూతురిని ఎలా కాపాడుకున్నాడనేదే సినిమా.. అంతా హాస్యంతో సాగుతూనే కావాల్సినంత నాటకీ యతను కలిగి ఉంటుంది.. నటీనటులు అద్భుతమైన నటన కనబర్చారు.. మే 26న రిలజ్ అవుతున్న ఈచిత్రంలో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే దృఢ సంకల్పం, ధైర్యం వంటి అంశాలు ఆకట్టుకునేలా ఉంటాయి.. అభినవ్ దర్శకత్వంల వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈచిత్రాన్ని నిర్మించింది.. పాన్‌ఇండియా మూవీ పుష్పలో అద్భుతన మైన నటనతో మెప్పించిన జగదీష్ ప్రతాప్ భండారి ఇందులో ప్రధానపాత్రలో నటించారు.. వెన్నెల కిషోర్, అనీషా దామా, బిత్తిరి సత్తి, మోహనశ్రీ సురాగ, తదితరులు ఇతరపాత్రల్లో నటించారు. మైత్రీ మూవీ మేకర్స్ అధినేత నవీన్ ఎర్నేని, యల మంచిలి రవిశంకర్ మాట్లాడుతూ ఈచిత్రాన్ని ఆహాలో విడుదల చేయటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. డిఫరెంట్ స్టోరీ టెల్లింగ్, డార్క్ కామెడీతో రూపొందిన ఈచిత్రం ఆడియెన్స్ మనసుల్లో బలమైన ముద్ర వేస్తుందని అన్నారు. మే 26 నుంచి 'ఆహా'లో స్ట్రీమింగ్ కానుంది.

# ఫన్‌ను ఎంజాయ్ చేస్తారు: బ్రహ్మాజీ

నరేష్ అగస్త్య, బ్రహ్మాజీ, హర్ష చెముడు, సుదర్శన్, మౌర్య సిద్ధవరం, కౌశిక్ ఘంటసాల,రియా సుమన్ , ప్రియాంక శర్మ తదితరులు ప్రధాన తారాగణంగా నటించిన చిత్రం మెన్ టూజ... లాన్‌థ్రెన్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై శ్రీకాంత్ జి.రెడ్డి దర్శకత్వంలో మౌర్య సిద్ధవరం ఈచిత్రాన్ని నిర్మించారు. ఈమూవీ మే 26న రిలీజ్ కానుంది.. ఈసందర్భంగా తాజాగా మీడియాతో మాట్లాడారు.. నటుడు బ్రహ్మాజీ మాట్లాడుతూ, ఇండస్ట్రీలో నాకొక ట్రాక్ రికార్డు ఉందని, ఇండస్ట్రీలో టాప్ డైరెక్టర్స్ అందరి తొలి సినిమాలో నటించానని అన్నారు. ఇప్పటి వరకు మగాళ్లు దుర్మార్గులు



అని చెప్పే చిత్రాలు తీశారని, నాకు తెలిసి ఆడవాళ్లు మగవాళ్లని ఎంత టార్చర్ పెడతారని ప్రపంచంలో ఇంతవరకు ఎవరూ సినిమా తీయలేదని అన్నారు. ఇదే తొలిసారి అన్నారు. అసలు ఏ విధంగా టార్చర్ పెడతారనేది ఈసినిమా చూసి తెలుసుకోవచ్చన్నారు.ఇద్దరివైపులా ఉండే సమస్యలను చూపిస్తున్నామని తెలిపారు.. మే 26న వస్తోందన్నారు. ఫన్‌ని ఎంజాయ్ చేస్తారని, ఈచిత్రాన్ని ప్రేక్షకులు ప్రోత్సహించాలని కోరారు. కోప్రొడ్యూసర్ శ్రీమాన్ మాట్లాడుతూ, మెన్ టూ ఎక్స్‌ట్రార్డినరీ మూవీ అన్నారు. కౌశిక్ మాట్లాడుతూ, మెన్ టూ మే 26న విడుదల అవుతోందని సినిమా చాలా బాగా వచ్చిందన్నారు.. మగాళ్ల కష్టాలపై ఫన్నీగా ఈ మూవీ ఉంటుందన్నారు. ప్రేక్షకులు ఈసినిమాను చూసి ఎంజాయ్ చేస్తారన్నారు. ప్రియాంక శర్మ, చిత్ర దర్శకుడు శ్రీకాంత్ జి.రెడ్డి, నిర్మాత మౌర్య సిద్ధవరం, నరేష్ అగస్త్య మాట్లాడారు.

# సిరిధాన్యాలతో చిరుతిళ్లు

**ఎంత ప్రయత్నించినా పిల్లలతో పోషకాహారాన్ని తినిపించడం తల్లులకు సవాలే! మార్కెట్‌లో దొరికే చిరుతిళ్లలా అవి వాళ్లని మెప్పించలేవు మరి. ఎంతోమంది తల్లులకు సమస్యగా మారిన దీనికి పరిష్కారం చూపాలనుకున్నారీ అమ్మలు. 'రిగ్దమ్ ఫుడ్స్' పేరుతో సిరిధాన్యాలతో చిరుతిళ్లు తయారుచేస్తూ లాభాల బాట పట్టడమే కాదు. ప్రభుత్వాల గుర్తింపూ పొందారు దిభ్యజ్యోతి, మాధవి. ఆ విజయగాథను తెలుసుకుందాం..**

దిభ్యజ్యోతిది అసోం.. భర్త ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. పిల్లల కోసం టీచర్ వృత్తిని వదులుకుని సొంతంగా ఏదైనా ప్రయత్నిద్దామని 'అంత్రప్రెన్యూర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం'లో చేరారు. అక్కడే న్యూట్రిషనిస్ట్ మాధవి పొమర్ పరిచయమయ్యారు. ఈమెది తిరుపతి. హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. ఈవిడా పిల్లల కోసమని కెరియర్‌ని పక్కన పెట్టారు. వీళ్లిద్దరూ ఎప్పుడు కలిసినా చిన్నారుల్లో అనారోగ్య ఆహారపుటలవాట్ల గురించే చర్చ! తమలాగే ఎంతోమంది అమ్మలదీ ఇదే సమస్యని గుర్తించాక సిరిధాన్యాలతో చిరుతిళ్లు చేస్తే' అన్న ఆలోచన వచ్చింది. అలా 'రిగ్దమ్ ఫుడ్స్' ప్రారంభమైంది.

**రెడీ టు ఈట్ ఉత్పత్తులతో...** 'సంస్థ 2014లోనే ప్రారంభించినా రెండేళ్లు పరిశోధనకే కేటాయించాం. ఐఐఎమ్ఆర్, ఇక్రిశాట్ సంస్థలతో సంప్రదింపులు జరిపాం. స్పష్టత వచ్చాక మొదట రెడీమేడ్ ఉత్పత్తులు తయారుచేసి వారాంతాల్లో స్టాల్స్ పెట్టి అమ్మేవాళ్లం. అప్పుడే వండటం తెలీక జొన్న, రాగి వంటివాటిని ఎక్కువమంది ఇష్టపడకపోవడం గమనించాం. దీంతో 'రెడీ టు ఈట్' ఉత్పత్తులపై దృష్టి పెట్టాం. రాగి చాకోబార్‌లు, బిస్కెట్లు, చాకో బాల్స్, బ్రేక్‌ఫాస్ట్ బార్స్, న్యూట్రీబాం వంటివి తయారు చేయించి, ఆన్‌లైన్‌లో అమ్మకాలు ప్రారంభించాం' అంటారు మాధవి. సరకు తీసుకొని డబ్బులు త్వరగా ఇచ్చేవారు కాదు. పూర్తిగా ఎగ్గొట్టినవాళ్లూ ఉన్నారు. ఓసారి సరకు అహ్మదాబాద్ పంపిస్తే అమ్ముడుపోవటం లేదని డబ్బు, సరకు రెండూ ఇవ్వలేదు. రూ.2లక్షల దాకా పోయింది. ఇంకా సంస్థల్లో, ప్రాజెక్టుల్లో ఆడాళ్లమని అవకాశాలిచ్చేవారు కాదు. తెల్లవారు జామున 2గం.కి ఇంటికెళ్లి.. తిరిగి 6గం.లకు నిద్రలేచి పిల్లలకు వండిపెట్టిన సందర్భాలెన్నో. ఎన్ని ఎదురైనా నిరుత్సాహపడలేదు. ఓపికగా ప్రయత్నించాం. కాబట్టే రూ.10 లక్షలు పెట్టుబడితో ప్రారంభిస్తే 2019 నాటికే రూ.40 లక్షల టర్నోవర్‌కు చేర్చగలిగాం. కరోనా సమయంలో వ్యాపారం తగ్గినా ఇప్పుడు మళ్లీ పుంజుకుంటున్నా'మని చెబుతారు మాధవి.



**జీ-20 సదస్సుకు...** వారి శ్రమకు గుర్తింపుగా అసోం ప్రభుత్వం నుంచి పిలుపొచ్చింది. 2023ని 'అంతర్జాతీయ సిరిధాన్యాల సంవత్సరం'గా గుర్తించిన సందర్భంగా జీ-20 ప్రతినిధులకు మిల్లెట్ బుట్టలను అందించాలనుకుంది. వీరి గురించి తెలిసి 1000 బుట్టలు ఆర్డరిచ్చి. జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులకు బహూకరించింది. దిభ్య, మాధవి.. సిరిధాన్యాలకు ప్రచారం కల్పించడానికి దిస్పూర్‌లో అసోం సెక్రెటేరియట్ 'మిల్లెట్ కేఫ్' ప్రారంభించారు. కిచిడీ, పాస్తా, మిల్లెట్ లడ్డు, నూడిల్స్ వంటివి తయారు చేస్తున్నారు. గుహహాటిలోనూ మరో శాఖ ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణ ప్రభుత్వం తరుపున ఇక్రిశాట్ ఆదిలాబాద్‌లో 'మాల్ న్యూట్రిషన్ ప్రోగ్రాం' చేపట్టింది. అక్కడి గిరిజన పిల్లలు, మహిళల్లో రక్తహీనతను పోగొట్టడానికి సిరిధాన్యాలతో చేసిన ఉత్పత్తులు అందిస్తున్నారు. రిగ్దమ్ కూడా వాటిని అందించే వాటిల్లో ఒకటి. సంస్థలో ఉద్యోగులు పదిమందిలోపే. నెలకు 300 కేజీల సరకు అందించాలి. ఒక్కోసారి రాత్రి 3గం. అయ్యేది. కానీ అవి తిన్నాక పిల్లల్లో చాలా మార్పు వచ్చిందన్న ప్రశంసలొచ్చినపుడు కష్టమంతా మర్చిపోయా'మంటారీ ద్వయం. మహిళల వ్యాపారాన్ని చాలామంది సీరియస్‌గా తీసుకోరు. అయినా ధైర్యం, ఓపికతో కొనసాగిచ గలిగితేనే విజయం దక్కుతుందంటారు. రిగ్దమ్ 2016లో ఎలీప్ (అసోసియేషన్ ఆఫ్ లేడీ అంత్రప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా) నుంచి బెస్ట్ మిల్లెట్ ఫుడ్ స్టార్టప్ పురస్కారాన్నీ అందుకుంది. ❑



# చెమట ఎక్కువగా పడుతోందా?



కాలమేదైనా.. ఏ సీజన్‌లో ఉండే సమస్యలు ఆ సీజన్‌లో ఎదురవుతూనే ఉంటాయి. ఇక ఎండాకాలంలో తలెత్తే సమస్య గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఓవైపు భానుడి భగభగలు, మరోవైపు వడగాలులు. వీటి ప్రభావంతో అడుగు బయట పెట్టాలంటేనే భయమేస్తుంది. దీనికి తోడు చెమట చికాకు. అయితే కొందరిలో ఈ సమస్య మరింత ఎక్కువగా కనిపిస్తుంటుంది. ఫ్యాన్లు, కూలర్ల గాలికి కూర్చున్నా కొంతమందికి చెమట చికాకు వదలదు. అయితే ఎలాగూ ఎండాకాలమే కదా.. చెమట అలాగే పడుతుందిలే అనుకుంటే పొరపాటే.. ఎందుకంటే అది క్రమంగా మనల్ని డీహైడ్రేషన్‌కి గురిచేసే అవకాశమూ లేకపోలేదు. కాబట్టి ఇలా ఎక్కువ చెమట పట్టడాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఆ సమస్యను వెంటనే తగ్గించుకోవడానికి ప్రయత్నించాలి. ఈ క్రమంలో చెమట ఎక్కువగా పట్టడానికి గల కారణాలు, సహజసిద్ధమైన పరిష్కార మార్గాలు తదితర విషయాల గురించి తెలుసుకుందాం...



చెమట ఎక్కువగా పట్టడానికి పలు కారణాలున్నాయంటున్నారు నిపుణులు. హార్మోన్ల స్థాయిల్లో మార్పులు, అధిక బరువు, మధుమేహం, ఆందోళన, కోపం, శ్వాసకోశ, గుండె సంబంధిత సమస్యలు, మెనోపాజ్.. ఇలా వివిధ కారణాల వల్ల చెమట ఎక్కువగా పట్టే అవకాశం ఉంటుంది. అయితే చెమట వల్ల శరీరంలోని మలినాలు, వ్యర్థ పదార్థాలు బయటికి వెళ్లిపోవడం మాట వాస్తవమే అయినప్పటికీ ఇది మరీ అధికంగా ఉంటే మాత్రం ఈ సహజసిద్ధమైన చిట్కాలు పాటించాలని సూచిస్తున్నారు నిపుణులు.

**ఈ మిశ్రమంలో...** కొంతమంది చంకల్లో ఎక్కువగా చెమట పడుతుంటుంది. అలాంటి వారు ఈ చిన్న చిట్కా ప్రయత్నించడం మంచిది. కొద్దిగా కార్న్‌స్టార్చ్‌లో కొంచెం బేకింగ్ సోడా సరిపడినంత ఎసెన్షియల్ ఆయిల్ కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని చంకల్లో అప్లై చేసి ఒక అరగంట పాటు అలాగే ఉంచుకోవాలి. ఆ తర్వాత శుభ్రం చేసుకుంటే సరిపోతుంది. ఇలా తరచూ చేస్తుంటే కొద్ది రోజుల్లో అధిక చెమట సమస్య నుంచి విముక్తి పొందచ్చు.

**జ్యూసులు తాగుతున్నారా..?**
ఎండాకాలంలో తియ్యతియ్యగా తయారుచేసే ఏ పండ్ల రసమైనా లొట్టలేసుకుంటూ మరీ తాగేస్తుంటాం. కానీ ఏదైనా ఔషధ గుణాలున్న పానీయాలు తాగమంటే మాత్రం మొహం తిప్పేసుకుంటాం. అయితే అధిక చెమట సమస్యతో బాధపడేవారికి ఇలాంటి ఔషధ గుణాలున్న జ్యూసులు బాగా ఉపయోగపడతాయి. ముఖ్యంగా గోధుమగడ్డతో తయారుచేసే రసం. టొమాటో రసం వంటి వాటిలో సి.బి6, బి12 విటమిన్లు , ఫోలికామ్లం ఇతర ఖనిజాలు ఎక్కువ మొత్తంలో లభిస్తాయి. ఇవన్నీ శరీరం నుంచి ఎక్కువ మొత్తంలో విడుదలయ్యే చెమటను తగ్గిస్తాయి తద్వారా శరీరం డిహైడ్రేషన్‌కు గురికాకుండా జాగ్రత్తపడచ్చు.

**నీటి మోతాదు తగ్గకుండా....**
వేసవిలో చెమట అధికంగా వస్తుంది. నీళ్లు తక్కువగా తాగాలి అనుకునే వారూ లేకపోలేదు. కానీ అది కరక్ట్ కాదు. ఓవైపు చెమట పడుతున్నా..మరోవైపు శరీర బరువుకు తగినన్ని నీళ్లు తాగడం తప్పనిసరి. దీంతో పాటు పాలకూర, క్యాలీఫ్లవర్, పుచ్చకాయ, ద్రాక్ష.. వంటి కూరగాయలు, పండ్లు తీసుకోవడం తప్పనిసరి. ఇవన్నీ శరీరం నుంచి విడుదలయ్యే చెమటను తగ్గించడంతోపాటు జీవక్రియల్ని వేగవంతం చేస్తాయి.

**వేడి తగ్గడానికి ఇలా...** పచ్చిమిర్చి, మసాలాలు.. వంటి కొన్ని ఘాటైన పదార్థాలు కూడా శరీరంలో అధిక వేడి పుట్టించి ఎక్కువ చెమట విడుదల య్యేలా చేస్తాయి. కాబట్టి ఈ కాలంలో వాటిని తీసుకోవడం వీలైనంతగా తగ్గించడం మంచిది. కెఫీన్ నాడీ వ్యవస్థను ప్రేరేపించి శరీరంలో అడ్రినలిన్ హార్మోన్‌ను విడుదల చేస్తుంది. తద్వారా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. కాబట్టి కాఫీని సాధ్యమైనంత తక్కువగా త్రాగడం ఉత్త మం. ఒత్తిడి, ఆందోళనలు వంటివి తగ్గించుకోవడం ముఖ్యం. అలాగే ఈ కాలంలో శరీరానికి గాలి తగిలేలా వదులుగా ఉండే దుస్తులు, అది కూడా కాటన్ దుస్తుల్ని ధరిస్తే సౌకర్యవంతంగా ఉంటుంది. ❑

# భోజనానికి ముందు.. తర్వాత !

హోటల్‌కెళ్తే భోజనం తర్వాత.. తప్పనిసరిగా కాసిని సోంపు పలుకులు రుచి చూస్తాం లేకపోతే ఏదో వెలితిగా అనిపిస్తుంది. నోటికి తాజా పరిమళం ఇవ్వడంతోపాటు మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలనీ ఈ సోంపు అందిస్తుంది.



- సాధారణంగా భోజనం తర్వాత అరుగుదల కోసమని సోంపు తింటాం కదా.. ఈ సారి టిఫిన్‌కీ, భోజనానికి మధ్య కాసిని గింజలు నమిలి చూడండి. ఇలా చేయడం వల్ల మనం సాధారణంగా తినేదానికన్నా తక్కువ తింటామట. దాదాపుగా పదిశాతం తక్కువ కెలోరీలు అందుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి.
- దీనిలో పీచు చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే సోంపు తిన్న తర్వాత మళ్లీ ఇంకా ఏదో తినాలన్న కోరిక ఉండదు. కడుపు నిండిపోయినట్టుగా ఉంటుంది. బరువు తగ్గాలనుకొనేవారు సోంపుని అలవాటు చేసుకుంటే మంచిది.
- సోంపుతో చేసిన టీని ఎప్పుడైనా తాగారా? వారంలో ఒకసారైనా తాగండి. మూత్ర సమస్యలుంటే తొలగిపోతాయి. శరీరంలోని వ్యర్థాలు బయటకు పోతాయి.
- దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లకి ఒత్తిడిని అదుపులో ఉంచే శక్తి ఉంది.
- మంచి నిద్ర పట్టించి, అలసట లేకుండా చేస్తాయి సోంపు గింజలు. దాంతో తెల్లారి చురుగ్గా ఉంటూ వ్యాయామం చేయాలన్న కోరిక మనలో కలుగుతుందట రక్తాన్ని శుద్ధిచేస్తుంది సోంపు. ❑

# నిరంతరం నాజూగ్గా..

**అమ్మాయిలంతా** సన్నజాజి తీగలాగా ఉండేందుకే ఓటేస్తున్నారు. నోరు కట్టుకొని మరీ బరువు తగ్గేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తారు. తర్వాత అదే బరువును కొనసాగించడంలో మాత్రం కేవలం 20శాతం మందే విజయవంతమవుతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. అలాకాకుండా ఉండేందుకు కొన్ని చిట్కాలు చెబుతున్నారు నిపుణులు.



**తక్కువగా..** తినే ప్రతిసారీ మీ శరీరాన్ని దృష్టిలో ఉంచుకోండి. భోజనం ప్లేటుని చిన్నగా ఉండేలా చూసుకోవాలి. చిన్న దాంట్లో అయితే తక్కువగా పెట్టుకున్నా.. ఎక్కువ మొత్తంలో కనిపిస్తాయి. టివి, ఫోన్‌లు కట్టేసి, ఆహారంపై ధ్యాస పెట్టాలి.

**నియమం..** చాలా కాలం డైటింగ్ చేసి ఇష్టమైన పదార్థాలన్నింటినీ దూరం పెట్టి ఉంటారు. ఒక సారీ మీ లక్ష్యాన్ని చేరగానే.. ఇక దానిపై దృష్టి తగ్గిపోతుంది. ఒక్కసారే ప్రీతికరమైనవన్నీ తింటే మళ్లీ బరువు పెరుగుతారు. వారానికి ఒకసారే అలా తినాలనే నియమం పెట్టుకోవాలి. దాన్ని తు.చ తప్పక అనుసరించాలి.

**ఏడుకు ముందే..** రాత్రిళ్లు పనిలో పడో, ఇంట్లో వాళ్లందరికీ వడ్డిస్తూనో.. మనందరికీ ఆలస్యంగా భోజనం చేయటం అలవాటు. అది బరువు పెరిగేందుకు ప్రధాన కారణమని మీకు తెలుసా.. తిన్న ఆహారం జీర్ణమవ్వడానికి సమయం పడుతుంది. తినగానే నిద్రకు ఉపక్రమిస్తే అది కొవ్వు రూపంలో శరీరంలో పేరుకుపోతుంది. అందువల్ల రాత్రి ఏడుగంటలలోపే భోజనం చేయాలి.

**క్రమం తప్పకుండా...**
ఎలాగూ బరువు తగ్గాం కదా.. ఇంక వ్యాయామం ఆపేద్దాం అనుకుంటాం.. అది మంచి పద్ధతి కాదు. ఉన్నట్లుండి ఒక్కసారిగా మళ్లీ బరువు పెరుగుతాం. కాబట్టి క్రమం తప్పక వ్యాయామం చేయాలి. చిరుతిళ్లు తినాలనే కోరిక సహజమే.. బదులుగా పండ్లు, నట్స్, డార్క్ చాక్లెట్లు వంట వాటిని తీసుకోవచ్చు. ❑

## చెలిచిట్కా



వెనిగర్‌లో నానబెట్టిన దూదిని హ్యాండ్ బ్యాగులో వేస్తే దుర్వాసనలు రాకుండా ఉంటాయి. ❑

# ఐస్‌క్రీమ్ ఇస్తున్నారా?

**వేడిని భరించలేక చల్లచల్లగా** ఏదో ఒకటి తాగేయాలనిపిస్తుంది. ఈ పరిస్థితి మనదే కాదు.. పిల్లలది కూడాః వాళ్లకేమో మనసు ఐస్‌క్రీమ్ మీదకి మళ్లుఉంటుంది. రోజూ కావాలని మారాం చేస్తుంటారు. కానీ వారానికి ఒక స్కూప్ లేదా 50 మి.లీ.మాత్రమే ఇవ్వాలంటున్నారు పోషకాహార నిపుణులు. దానిలో ఉండే కొవ్వులు, చక్కెరలు దీర్ఘకాలంలో ఆరోగ్యానికి చేటు చేస్తాయట. కాబట్టి...



- అరటిపండు గుజ్జు చేసి, ఫ్రీజ్ చేయండి. తర్వాత దాన్ని మెదిపి, స్ట్రాబెర్రీ నట్స్ ముక్కలు, కొద్దిగా తేనె కలిపి ఇస్తే సరి. చల్లగా తినేస్తారు. పోషకాలూ అందుతాయి.
- పాలను కాగబెట్టి చల్లార్చి దానికి నానబెట్టిన ఖర్జూరాలు, నచ్చిన పండ్లు కలిపి మిక్సీ పట్టి ఫ్రిజ్‌లో ఉంచేయండి. చల్లచల్లని మిల్క్‌షేక్ రెడీ. స్ట్రాబెర్రీ, అరటి, పుచ్చకాయ ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. డార్క్, చెక్లెట్‌ని కరిగించి, ఈ ముక్కలను దానిలో ముంచి ఒక ట్రేలో పెట్టి, ఫ్రిజ్‌లో ఉంచితే సరి. డార్క్, చాక్లెట్‌లో చక్కెర తక్కువ. కొద్దిమొత్తంలో తీసుకుంటే మెదడూ చురుగ్గా ఉంటుంది. ఇక పండ్లతో పోషకాలెన్నో .
- పెరుగుని బాగా గిలకొట్టి.. దానిలో నచ్చిన పండ్లను చిన్న చిన్న ముక్కలుగా కోసి వేయాలి. ఐస్‌క్రీమ్ కోన్లలో ఈ మిశ్రమాన్ని పోసి డీప్‌లో పెడితే సరి. పెరుగు చలవ చేయడమే కాదు. జీర్ణవ్యవస్థ సక్రమంగా జరిగేలా చూస్తుంది. వద్దు అని పిల్లలను ఆపడం కష్టమే. కాబట్టి ఇలా ప్రత్యామ్నాయాలను ఎంచుకుంటే ఆరోగ్యం వాళ్లకీ ఆనందం ఏమంటారు? ❑

# బ్రెడ్ హల్వా



**కావల్సినవి :** బ్రెడ్‌ప్యాకెట్-ఒకటి, పాలు, లీటరు చక్కెర- ఒకటింబావు కప్పు, నెయ్యి-కప్పు, జీడిపప్పు-పావుకప్పు, యాలకులపొడి- అరచెంచా.

**తయారీ :** బ్రెడ్‌స్లైసుల అంచులు తీసేసి రెండు ముక్కల్లా చేసుకోవాలి. వీటిని పెనంమీద ఉంచి.. నెయ్యి వేసుకుంటూ రెండువైపులా కాల్చి ఓ గిన్నెలోకి తీసుకోవాలి. ఇప్పుడు అదే పెనంపై కాస్త నెయ్యివేసి జీడిపప్పు వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు పాలను పొయ్యిమీద పెట్టి మరిగించాలి. అవి పావువంతు ఆవిరైపోయాక చక్కెర కలిపి మంట తగ్గించాలి. పాలు చిక్కగా మారుతాయి. ఇంతలోపు బ్రెడ్ ముక్కల్ని పొడిలా చేసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు చిక్కగా మారిన పాలల్లో బ్రెడ్ పొడి వేస్తూ ఉండలు కట్టకుండా కలపాలి. తరువాత మంట తగ్గించి మిగిలిన నెయ్యి వేసుకోవాలి. హల్వా లా అయ్యాక జీడి పప్పు, యాలకుల పొడివేసి దింపేయాలి. ❑

# ఈ ప్రవర్తనతో బాధించొద్దు..

కొంత మంది పిల్లలు తల్లులపై అరుస్తుంటారు. తల్లులు చెప్పేది వినడానికి ఆసక్తి చూపించరో వారికి తెలియదు. పిల్లలపై పెద్దవాళ్లు నిత్యం ఈ రకంగా ప్రవర్తిస్తున్నారంటే అది వారి మానసికనారోగ్యం కావొచ్చంటున్నారు నిపుణులు. తమ ప్రవర్తనను మార్చుకోకపోతే ఈ ప్రభావం పిల్లల భవిష్యత్తుపై పడే ప్రమాదం ఉందంటున్నారు.



ఇంట్లోనూ తెలింది. దీని వెనుక పెద్దవాళ్ల భయాలు లేదా వారి ఆందోళనే కారణమంటారు నిపుణులు. పిల్లలేం చెప్పినా నమ్మినట్లుగా ప్రవర్తిస్తారు. దీంతో తమ ఆశయాలు, లక్ష్యాలను ఎవరితో పంచుకోవాలో తెలీక, అమ్మా నాన్నను నమ్మించ లేక పిల్లలు తీవ్ర ఒత్తిడికి లోనవుతారు. ఇది వారి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తుంది. ఇంట్లో ఆర్థికంగా లేదా భాగస్వామితో సమస్యలు పెద్దవాళ్లను ఒత్తిడి, ఆందోళనకు గురిచేస్తుంటాయి. వీలైనంత త్వరగా వీటి నుంచి బయటపడటానికి ప్రయత్నించాలి. లేదంటే ఇవన్నీ చిక్కుముడులుగా మారి కుంగుబాటుకు గురి చేస్తాయి. ఈ ప్రభావంతో పిల్లలపై కోపాన్ని ప్రదర్శిస్తారు. అయితే తల్లిదండ్రుల సమస్యల గురించి చిన్నపిల్లలకు అవగాహన ఉండదు. దీంతో కారణం లేకుండా అమ్మానాన్న తమపై ఎందుకిలా ప్రర్తిస్తున్నారో తెలియక అయోమయానికి లోనవుతారు. తల్లిదండ్రుల దగ్గరకు రావడానికి కూడా బయపడి, నెమ్మదిగా ఒంటరితనానికి అలవడతారు. నాలుగురితో కలవడానికి కూడాఆసక్తి చూపించరు.

**స్వేచ్ఛగా...** చిన్నారులను నియంత్రించే ధోరణిలో పెద్దవాళ్ల ప్రవర్తన కటువుగా ఉండకూడదు. చదువు లేదా స్నేహితుల విషయాల్లో వారి ఆలోచనలు, అభిప్రాయాలను చెప్పనివ్వాలి. మానసిక ఒత్తిడికి గురయ్యే తల్లిదండ్రులు తమ పిల్లలకు స్వేచ్ఛనివ్వరని పలు అధ్యయనా

**వెనకబడకుండా...** మాటలతో పిల్లలను అవమానించ కూడదు. వారిలోని లోపాలను నిత్యం ఎత్తిచూపే ప్రయత్నం చేయ కూడదు. ఇలా ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయేలా మాట్లాడటం ఆ తల్లిదండ్రుల మానిసికనారోగ్యాన్ని ప్రతిబింబించేవే అని చెబుతున్నారు నిపుణులు. ఇవన్నీ చిన్నారులను తీవ్రంగా బాధిస్తాయి. దీంతో వారు నైపుణ్యాలను పెంచుకోలేరు. ఆత్మనూన్యతకు గురై అందరికన్నా వెనుకబడతారు. అలా కాకుండా పిల్లలను ప్రోత్సహించే బాధ్యత అమ్మానాన్నలదే. చిన్నప్పటి నుంచి వారి బలాలు, బలహీనతలను గుర్తించి తగిన చేయూతనిస్తే, అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతారు. దీనికోసం తల్లి దండ్రులు తమ శారీరక, మానిసకారోగ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరమెంతైనా ఉంది. ❑

# సనాతన ధర్మం

మానవ జీవితం విలువైనది. అందుకుగాను అందరూ మసలుకోవాలి. అప్పుడే ఈ జీవితానికి సార్థకత అని గ్రహించాలి. విలువైన మానవ జీవితం యొక్క విలువలు తెలుసుకోవాలి. ఈ లోకంలో ఏదీ శాశ్వతంకాదు అని అందరూ గ్రహించాలి. శాశ్వతం కాని ఈ దేహంపై మోహం ఎందులకు ఇతరుల సేవ కోసం మనం కొంత సమయం కేటాయించాలి. తన స్వార్థం తన వారు తన అనేది వదులుకోవాలి. అన్న నగ్న సత్యం సానతన ధర్మం మనకు ప్రబోధిస్తుంది. మహనీయులు స్వామి వివేకానంద, రామకృష్ణ పరమహంస బోధనలు మనకు ఇవే కనిపిస్తాయి. వినిపిస్తాయి. సర్వ ధర్మములలో సనాతన ధర్మం ఒకటి ధర్మరాజు సనాతన ధర్మం పాటించి లోకానికి ధర్మరాజు అయ్యాడు. సత్యం పాటించిన వారందరూ సానాతన ధర్మం విశిష్టత తెలుసుకోగాలి గారు. అట్టి సనాతన ధర్మం మన కాపాడాలి హిందూ సంస్కృతికి నిదర్శనం సనాతం ధర్మం.

మానవత్వంతో మంచి పేరు తెచ్చుకోవాలి.మానవుడు సనాతన ధర్మం పాటించాలి. సత్య, ధర్మ, శాంతి, ప్రేమలతో ప్రతి నిత్యం మసలుకోవాలి. సనాతన ధర్మంతో ఉండడం మానవుడు అలవాటు చేసుకోవాలి. ఇతరులు క్షేమం కోరుకోవాలి. దయా గుణం, ధర్మ గుణం, దాన గుణం కలిగి ఉండాలి. అట్టివారు విశ్వ వ్యాప్తంగా కీర్తింపబడతారు. మహనీయుల చరిత్ర సనాతన ధర్మంతో ముడిపడి వున్నది మనిషిని ఉన్నత స్థానంలో నిలబెడుతుంది.

- ఎల్ ప్రఫుల్లచంద్ర

ఆధ్యాత్మికం



## ఫ్రాంచైజీ క్రికెట్ కోసం జాసన్‌రాయ్ భారీ డీల్!

**న్యూఢిల్లీ:** ఇంగ్లీష్ జట్టులోని స్టార్ ఓపెనర్ జాసన్‌రాయ్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఫ్రాంచైజీక్రికెట్‌కోసం ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డుతో తెగతెంపులు చేసుకున్నట్లుప్రచారంజరుగుతోంది. ఐపిఎల్‌ఫ్రాంచైజీ అయిన కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌కు చెందిన లాస్ ఏంజెల్స్ నైట్‌రైడర్స్‌తో రెండేళ్ల కుగాను 36.8 కోట్ల రూపాయల కుజాసన్‌రాయ్ డీల్‌చేసుకున్నట్లు వార్తలు గుప్పుమన్నాయి.

అమెరికా వేదికగా జులై 13నుంచి జులై 30వరకూ మేజర్ లీగ్ టోర్నీ జరగనుంది. ఐపిఎల్‌కు చెందిన ఫ్రాంచైజీలే ఈ టోర్నీలో భాగం అయ్యాయి. ఈ టోర్నీ ఆడేందుకే జాసన్‌రాయ్ లాస్‌ఏంజెల్స్ నైట్‌రైడర్స్‌తో ఒప్పందంచేసుకున్నాడని ఆంగ్లపత్రికలు వెల్లడించాయి. అదేజరిగితే భారత్‌లోజరిగే వన్డేప్రపంచకప్‌కు రాయ్ దూరంగా ఉంటాడు.

2019 వన్డేలో ఇంగ్లండ్ విజేతగా నిలవ డంతో జాసన్‌రాయ్ కీలకం అయ్యాడు. 8 మ్యాచ్‌ల్లో 63.29 సగటుతో 443 పరుగులుచేసాడు. జాసన్‌రాయ్ తన కాంట్రాక్టురద్దుపై ఇప్పటికే ఈసిబి అధికారులతోమాట్లాడుతున్నట్లు తెలుస్తోంది. కాంట్రాక్టురద్దుచేసుకుంటేనే ఇసిబి నిరభ్యంతర పత్రం జారీచేస్తుంది. అదే జరిగితే జాసన్‌రాయ్ అంతర్జాతీయ కెరీర్‌ముగిసినట్లే.

తొమ్మిదేళ్ల కెరీర్‌లో ఇంగ్లండ్ తరపున ఇప్పటివరకూ 116 వన్డే మ్యాచ్‌లు ఆడిన జాసన్‌రాయ్ 39.92 సగటుతో 4271 పరుగులుచేసాడు. ఐపిఎల్‌లో కెకెఆర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న జాసన్‌రాయ్ ఈసీజన్‌లో పర్వాలేదనిపించాడు. మేజర్ లీగ్‌క్రికెట్‌టోర్నీకోసం జాసన్‌రాయ్‌తోపాటు మరో ఐదుగురు ఆటగాళ్లతో ఫ్రాంచైజీలు ఒప్పందాలుచేసుకున్నట్లు ఇప్పటికే వార్తలు వెలువడ్డాయి.

## డబ్ల్యుటిసిఫైనల్‌లో ఈ కీపర్‌కు ఛాన్సిస్తే విక్టరీ

### -బిసిసిఐ మాజీ చీఫ్ సౌరవ్ గంగూలీ



**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్ గెలవాలంటే వికెట్‌కీపర్‌గా ఆతడిని ఆడించాలని మాజీ బిసిసిఐచీఫ్ సౌరబ్‌గంగూలీ కీలకసూచనచేసాడు. ప్రతిష్టాత్మక మ్యాచ్‌కు సీనియర్ వికెట్ కీపర్లు రిషబ్‌పంత్, కెఎల్‌రాహుల్ అందుబాటులో లేకపోవడంతో సీనియర్ అయిన వెటరన్ కీపర్ వృద్ధిమాన్ సాహాకు ఛాన్స్ ఇవ్వాలన్నాడు. ఆదిశగా సెలక్టర్లు ఆలోచించాలన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం ఎంపికచేసిన భారత జట్టులో వెటరన్ వికెట్‌కీపర్ సాహాకు చోటు లభించలేదు. ఆతనికి బదులు కెఎస్‌భరత్ కెఎల్‌రాహుల్‌లను కీపర్లుగా ఎంపికచేసారు. అయితే తొడకండరాలగాయంతో రాహుల్ ఈమ్యాచ్‌కు దూరంగా ఉండనున్నాడు. దాంతో ఆతనికి రీప్లేస్‌మెంట్‌గా భరత్‌కు బ్యాకప్‌గా ఇషాన్‌కిషన్‌ను ఎంపికచేసారు. రెడ్‌బాల్‌క్రికెట్‌లో ఇషాన్‌కు అంత అనుభవం లేదు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన కెఎస్‌భరత్ ఆశించిన రీతిలో రానించలేదు. ఈక్రమంలోనే వృద్ధిమాన్ సాహాను ఆడిస్తే జట్టుకు మేలు జరుగుతుందనిగంగూలీ పేర్కొన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్ జట్టులో వృద్ధిమాన్ సాహాకు అవకాశం వస్తే సంతోషిస్తానని, ఈ ఏడాది ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో కెఎస్‌భరత్ ఆడాడని, వృద్ధిమాన్ సాహాకు ఎన్నో టెస్టులు ఆడిన అనుభవం ఉందన్నాడు. కానీ రిషబ్‌పంత్ రాణించడంతో ఆతనికి అవకాశం రాలేదన్నాడు. ఇదిపూర్తిగా సెలక్టర్లనిర్ణయంపైనే ఆధారపడి ఉందని, ఈమ్యాచ్‌లో భారత్ గెలవాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు.




## క్వాలిఫయర్ మ్యాచ్‌లో అమీతుమీకి దిగ్గజాలు రెడీ

### నేడు అహ్మదాబాద్‌లో గుజరాత్ వర్సెస్ ముంబయి

అహ్మదాబాద్: ఐపిఎల్ 2023 సీజన్ క్లైమాక్స్‌కి చేరింది. ఇక కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉండగా ఇప్పటికే చెన్నై సూపర్‌కింగ్స్ టీమ్ ఫైనల్‌కి చేరింది. ఇకమిగిలిన ఒక ఫైనల్ బెర్త్‌కోసం ముంబయి ఇండియన్స్ గుజరాత్ టైటాన్స్ జట్లు శుక్రవారం అమీతుమీ తేల్చుకోబోతున్నాయి. అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియం వేదికగా శుక్రవారం క్వాలిఫయర్2 మ్యాచ్ జరుగుతుంది. ఈమ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు వెళుతుంది.ఓడిన టీమ్ టోర్నీనుంచి నిష్క్రమిస్తుంది. వర్షం కారణంగా మ్యా చ్ రద్దయితే ఏజట్టు ఫైనల్‌కువెళుతుందన్న అంశంపై ఇపుడు నెటిజన్లు ఉత్కంఠభరితమైన చర్చను లేవదీశారు. చేపాక్‌లో గతవారం గుజరాత్‌తోజరిగిన మ్యాచ్‌లో సిఎస్కే 15 పరుగుల తేడాతో విజయం సాధించింది. తర్వాత బుధవారం జరిగిన ఎలిమినేటర్‌లో లక్నోజట్టుపై 81 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ విక్టరీ నమోదుచేసింది. దాంతో లక్నో ఇంటిబాటపట్టింది. ఇక క్వాలిఫయర్‌టు మ్యాచ్‌తో ఫైనల్‌కి చేరబోయే రెండోజట్టు ఏదో తెలుస్తుంది. అయితే మ్యాచ్ సమయంలో వర్షం పడే సూచనలున్నాయి. మ్యాచ్‌పై ప్రభావంచూపేంతగా వర్షం రాకపోవచ్చని వాతావరణశాఖ చెపుతోంది. ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్ రద్దయితే పాయింట్లపట్టికలో టాప్‌లో ఉన్న గుజరాత్ టైటాన్స్ ఫైనల్‌కి వెళ్లనుంది. ఐపిఎల్ 2023 లీగ్‌దశ ముగిసే సమయానికి 14 మ్యాచ్‌లాడిన గుజరాత్ టైటాన్స్ టీమ్ 10 విజయాలతో అగ్రస్థానంలో ఉంది. మరోవైపు ముంబయి ఇండియన్స్ 14 మ్యాచ్‌లు ఆడి 8మ్యాచ్‌ల్లో గెలిచింది. దాంతో పట్టికలో నాలుగో స్థానంలోముంబయి నిలిచింది.

## విదేశీ ఆటగాళ్లపైనే ఆధారపడిన ఎల్ఎస్జీ

### మాజీ క్రికెటర్ మురళీ కార్తిక్



**లక్నో:** ఐపిఎల్ సీజన్‌లో లక్నోసూపర్ జెయింట్స్ జట్టు ఎక్కువగా విదేశీ ఆటగాళ్లపైనే ఆధారపడిందని, అదే కొంపముంచిందని టీమిండియా మాజీ క్రికెటర్ మురళీ కార్తిక్ అన్నాడు. అదేసమయంలో దీపక్‌హుడా, కృనాల్ పాండ్యా వంటి దేశీయ ప్లేయర్లు కనీస స్థాయి ప్రదర్శన ఇవ్వలేకపోవడం ప్రభావంచూపించిందన్నాడు. ముంబయి ఇండియన్స్‌తోజరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఈ అంశం నిరూపితం అయిందన్నాడు. లీగ్‌దశలో ఆడిన 14 మ్యాచ్‌ల్లో ఎనిమిది గెలిచిన లక్నో టాప్3లో నిలిచి ప్లే ఆఫ్స్‌లోకి వచ్చింది. రెగ్యులర్‌కెప్టెన్ రాహుల్ గాయంతో జట్టుకు దూరం కాగా కృనాల్‌పాండ్యా సారథిగా వచ్చాడు. లక్నో గెలిచిన చాలా మ్యాచ్‌ల్లో విదేశీ ఆటగాళ్లు కైలీ మేయర్స్, నికోలస్ పూరన్, మార్కస్ స్టొయినిస్‌లే కీలకంగా కొనసాగారు. స్టొయినిస్ సీజన్‌లో 15 మ్యాచ్‌ల్లో 408 పరుగులతో లక్నో టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. 13 మ్యాచ్‌లు ఆడి 379 పరుగులుసాధించిన కైలీమేయర్స్ తర్వాతస్థానంలో ఉంటే పూరన్ 15 మ్యాచ్‌లతో 358 పరుగులతోమూడోస్థానంలోనిలిచాడు. ఇలా లక్నో టాప్ స్కోరర్లలో ముగ్గురు విదేశీ ఆటగాళ్లే ఉన్నారు. తాత్కాలిక కెప్టెన్ ఆల్‌రౌండర్ కృనాల్‌పాండ్యా 188 పరుగులుచేయగా ఎన్నో అంచనాలతో బరిలోకి దిగిన దీపక్ హుడా పూర్తిగా నిరాశపరిచాడు. 12 మ్యాచ్‌లలో ఆతడుచేసిన మొత్తంపరుగులు కేవలం 84. ఇక ఎలిమినేటర్‌మ్యాచ్‌లో మేయర్స్ 18 పరుగులకే పెవిలియన్ చేరగా కృనాల్ 8 రన్స్‌మాత్రమే చేసాడు. ఈసందర్భంగా మాజీ బౌలర్ మురళీ కార్తిక్ మాట్లాడుతూ కనీసం వచ్చేసీజన్‌లో అయినా లక్నో ఈ లోపాలు సరిదిద్దుకోవాలని, మ్యాచ్‌లో పూరన్ డకౌట్ కావడం తీవ్ర ప్రభావంచూపించిందని, స్టొయినిస్ ఆడతాడు అనుకుంటే చెత్తగా రనౌట్ కావాల్సి వచ్చిందని లక్నో బ్యాటర్ల తీరును విమర్శించాడు.

## తిలక్‌వర్మను టీజ్ చేసిన సూర్యభాయ్

**ముంబయి:** ఐపిఎల్ 16వ సీజన్‌లో ముంబయి ఇండియన్స్ క్వాలిఫయర్2కు అర్హత సాధించిన సంగతి తెలిసిందే. లక్నోసూపర్‌జెయింట్స్‌తోజరిగిన ఎలిమినేటర్‌మ్యాచ్‌లోముంబయి ఇండియన్స్ 81 పరుగుల భారీ తేడాతో భారీ విజయం సాధించింది. బ్యాటింగ్‌లో గ్రీన్, సూర్యకుమార్, తిలక్‌వర్మ, నేహాల్ వధేరాలు రాణించగా బౌలింగ్‌లో ఆకాశ్‌మధ్వాల్ ఐదు వికెట్లతో చెలరేగి ముంబయిని గెలిపించారు. ఇక ముంబయి ఇండియన్స్ శుక్రవారం క్వాలిఫయర్2 ఆడనుంది. అహ్మదాబాద్ మ్యాచ్‌కోసం ముంబైజట్టు బయలుదేరింది. ఈనేపథ్యంలో ఫ్లైట్ జర్నీలో సూర్యకుమార్ తిలక్‌వర్మను టీజ్‌చేసాడు. ఎయిర్‌హోస్టెస్‌ను ఒక నిమ్మకాయ అడిగి దాని ఇజ్యూస్‌ను నిద్రపోతున్న తిలక్‌వర్మ నోటిలో పిండాడు. దెబ్బకు లేచి కూర్చున్న తిలక్‌వర్మ ఏంటిది అన్నట్లు చూశాడు. దీనితోసూర్యకుమార్ సహా ఇతర ముంబయి ఆటగాళ్లు నవ్వుకున్నారు.

## ఐపిఎల్ తర్వాతే ఆసియాకప్ టోర్నీపై నిర్ణయం

### ఆసియా క్రికెట్ మండలి చీఫ్ జైషా




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16సీజన్ ఫైనల్ మ్యాచ్‌ముగిసిన తర్వాత ఆసియాకప్ 2023ను ఏదేశంలో నిర్వహించాలన్న అంశంపై తుదినిర్ణయం తీసుకుంటామని బిసిసిఐ కార్యదర్శి ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు జైషా పేర్కొన్నారు. మే 28న అహ్మదాబాద్ వేదికగా జరిగే ఐపిఎల్ ఫైనల్‌ను వీక్షించడానికి శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌క్రికెట్‌బోర్డుల పెద్దలు వస్తారని ఆయన వెల్లడించారు. ఆసియాకప్ ఏదేశంలోనిర్వహించాలన్న అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని,ప్రస్తుతంమేం ఐపిఎల్‌తో బిజీగా ఉన్నామని, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్‌బోర్డులప్రముఖులు ఐపిఎల్‌ఫైనల్ చూసేందుకు వస్తున్నారని, అప్పుడు మేం చర్చించి తగిన సమయంలో తుదినిర్ణయం తీసుకుంటామని జైషా వెల్లడించారు. షెడ్యూలుప్రకారం ఈ ఏడాది ఆసియాకప్ పాకిస్థాన్ లోజరగాలి.

అయితే రెండుదేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పాక్‌లో ఆడటానికి భారత్ సిద్ధంగా లేదు. టోర్నీని పాకిస్తాన్ నిర్వహిస్తే తాము ఆడబోమని భారత్ తేల్చిచెప్పింది. అనంతరం పాక్‌ప్రతిపాదించిన హైబ్రిడ్‌మోడల్‌ను మిగిలిన సభ్యదేశాలు వ్యతిరేకించాయి. సెప్టెంబరు 2నుంచి 17 మధ్య జరగనున్న ఈ టోర్నీని శ్రీలంకలో నిర్వహించే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి.

## 50% జీతం తగ్గించుకున్న విప్రో ఛైర్మన్

**ముంబై, మే 25:** ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా వ్యాపారాల పరిస్థితి ఆశాజనకంగా లేదు. దీంతో చాలా కంపెనీల యాజమాన్యాలు ఖర్చులను తగ్గించుకోవడానికి అనేక ప్రణాళికలను అమలు చేస్తున్నాయి. ఇలాంటి సందర్భంలో దేశీయ ఐటి దిగ్గజం విప్రో ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ పెద్ద నిర్ణయం తీసుకున్నారు. తాను పొందుతున్న జీతం ప్యాకేజీలో 50శాతం తగ్గించుకుంటున్నట్లు ప్రకటించారు. రిషద్ ప్రేమ్‌జీ 2023 సంవత్సరం కోసం స్వచ్ఛందంగా తగ్గింపు తీసుకున్నారని విప్రో ధృవీకరించింది. మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రిషద్ 9,51,353 డాలర్లను పరిహారంగా తీసుకున్నారు. ఇది మునుపటి సంవత్సరం పొందిన దాని కంటే దాదాపు 50శాతం తక్కువ. విప్రో లిమిటెడ్ దాఖలు చేసిన ఫారమ్ 20-ఎఫ్ ప్రకారం, రిషద్ ప్యాకేజీలో జీతం అలవెన్సులుగా 8,61,620 డాలర్లు పొందుతున్నారు. ప్యాకేజీలో 74,343 డాలర్లు పరిహారం, 15,390 డాలర్లు ఇతర వనరుల నుంచి ఆదాయం కూడా ఉంది. బిలియనీర్ అజీమ్ ప్రేమ్‌జీ కుమారుడు రిషద్ ప్రేమ్‌జీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఐదేళ్ల పదవీకాలం జులై 30, 2024తో ముగియనుంది. 2007లో విప్రోలోచేరిన రిషద్ 2019లో ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. కెరీర్ ప్రారంభంలో విప్రో బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ సర్వీసెస్ వ్యాపారంలో జనరల్ మేనేజర్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. విప్రోలో చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్‌గా కూడా పని చేశారు.




## అమ్మకానికి ఇండియా సిమెంట్స్ ఆస్తులు

**చెన్నై, మే 25:** ప్రైవేట్ రంగ కంపెనీ ఇండియా సిమెంట్స్ గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో నిరుత్సాహకర ఫలితాలు ప్రకటించింది. జనవరి-మార్చిలో స్టాండెలోన్ నికర నష్టం పెరిగి రూ.218 కోట్లకు చేరింది. అంతకుముందు యేడాది ఇదే కాలంలో కేవలం రూ.24 కోట్ల నష్టం నమోదైంది. ఇంధనం, విద్యుత్ వ్యయాలు భారీగా పెరగడం లాభాలను దెబ్బతీసింది. మొత్తం ఆదాయం మాత్రం రూ.1,397 కోట్ల నుంచి రూ.1,479 కోట్లకు పెరిగింది. పెట్టుబడి నష్టాలు, రైటాఫ్లను నమోదు చేయడంతో నాలుగవ త్రైమాసిక ఫలితాలను పోల్చి చూడతగదని కంపెనీ పేర్కొంది. ఇక మార్చితో ముగిసిన పూర్తి యేడాదికి కంపెనీ రూ.189 కోట్ల నికర నష్టం ప్రకటించింది. 2021-22లో రూ.39 కోట్ల నికర లాభం ఆర్జించింది. అయితే మొత్తం ఆదాయం రూ.4,730 కోట్ల నుంచి రూ.5,415 కోట్లకు పెరిగింది. కాగా గతేడాది మొదటి త్రైమాసికంలో రూ.76 కోట్ల లాభం, రెండవ త్రైమాసికంలో రూ.138 కోట్ల నష్టం, మూడవ త్రైమాసికంలో రూ.91 కోట్ల లాభం ప్రకటించడంతో పూర్తి యేడాదికి రూ.218 కోట్ల నష్టం నమోదైనట్లు కంపెనీ వివరించింది. మూడవ త్రైమాసికంలో ఆస్తుల విక్రయం ద్వారా రూ.294 కోట్లు ఆర్జించడంతో లాభాలు ప్రకటించినట్లు వెల్లడించింది. తమిళనాడులోని ఆస్తుల మానిటైజేషన్ ప్రక్రియ చివరి దశకు చేరుకున్నట్లు ఇండియా సిమెంట్స్ వైస్ ఛైర్మన్, ఎండి ఎన్.శ్రీనివాసన్ పేర్కొన్నారు. ఆసక్తిగల పార్టీలతో చర్చలు తుదిదశకు చేరుకున్నట్లు వెల్లడించారు. కంపెనీకి గల మొత్తం 26వేల ఎకరాలలో వెయ్యి ఎకరాల భూమిని మానిటైజ్ చేయనున్నట్లు తెలియచేశారు. తద్వారా మొత్తం రూ.500 కోట్ల మేర రుణ భారాన్ని తగ్గించుకోనున్నట్లు వివరించారు. కంపెనీకి మొత్తం రూ.2,900 కోట్ల రుణాలున్నట్లు వెల్లడించారు.



## డిస్నీలో మళ్లీ లేఆఫ్స్

**న్యూఢిల్లీ, మే 24:** ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ డిస్నీ మూడో రౌండ్ ఉద్యోగుల తొలగింపులను ప్రకటించింది. ఇప్పటికే రెండు దశల్లో 4వేల మంది ఉద్యోగుల లేఆఫ్స్ ప్రకటించిన సంస్థ తాజాగా మరో 2500 కంటే ఎక్కువ మందిని తీసేసింది. ప్రస్తుత అనిశ్చిత పరిస్థితుల్లో ఖర్చులను తగ్గించేందుకు ఉద్యోగులను తీసేస్తున్నట్లు కంపెనీ పేర్కొంది. అయితే ఈ తొలగింపుల వల్ల ఏయే విభాగాల్లోని ఉద్యోగులు ప్రభావితం అయ్యారనే వివరాలను డిస్నీ ఇంకా వెల్లడించలేదు. గతంలో కంపెనీ మొత్తం 7వేల మందిని తీసేయనున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతానికి మూడు రౌండ్లలో డిస్నీ 6,500 మందికి చేరుకుంది. గతేడాది అక్టోబర్ నాటికి ప్రపంచవ్యాప్తంగా డిస్నీలో 2,20,000 మంది ఉద్యోగులున్నారు. ప్రస్తుత తొలగింపులు మొత్తం ఉద్యోగుల్లో 3శాతానికి సమానం. లేఆఫ్స్ కారణంగా డిస్నీ ఎంటర్‌టైన్‌మెంట్, డిస్నీ పార్క్స్ సహా వివిధ విభాగాలు ప్రభావితమయ్యాయి.




## ఇటిఎఫ్‌లపైనే ఇన్వెస్టర్ల మొగ్గు

**న్యూఢిల్లీ, మే 25:** అధిక విలువ కలిగిన ఇన్వెస్టర్లు (హెచ్‌ఎన్‌ఐలు) గడచిన ఆర్థిక సంవత్సరం ప్యాసివ్ ఫండ్స్ పట్ల ఎక్కువగా మొగ్గుచూపించారు. దీనికి కారణం లేకపోలేదు. హెచ్‌ఎన్‌ఐల ఇటిఎఫ్ పెట్టుబడులు (ప్యాసివ్)లు గతేడాది మంచి పనితీరు చూపించాయి. వారి ఇటిఎఫ్ ఆస్తుల విలువ రూ.34వేల కోట్లకు చేరుకుంది. ఇది 2022మార్చి నాటికి ఉన్న రూ.20,400 కోట్లతో పోలిస్తే గత ఆర్థిక సంవత్సరంలో 67శాతం పెరిగినట్లు తెలుస్తోంది. 2021 మార్చి నాటికి వీటి విలువ రూ.13,700 కోట్లుగా, 2020 మార్చి నాటికి రూ.7,500 కోట్లుగా ఉండడం విశేషం. హెచ్‌ఎన్‌ఐల ఇటిఎఫ్ పెట్టుబడులు 2018-19 నుంచి 2022-23 మధ్య యేటా 70శాతం కాంపౌండెడ్ వృద్ధిని చూశాయి. ఇటిఎఫ్, ఇండెక్స్ ఫండ్స్‌ను ప్యాసివ్ ఫండ్స్‌గా చెబుతారు. ఇక మ్యూచువల్ ఫండ్స్ పరిశ్రమ నిర్వహణలోని ఆస్తుల్లో ప్యాసివ్ పెట్టుబడుల విలువ 2019 నాటికి ఉన్న 6శాతం నుంచి 2023మార్చి నాటికి 16.5 శాతానికి పెరిగింది. ఫండ్స్ ఇటిఎఫ్ ఆస్తులు పెరగడానికి ప్రధానంగా ఇపిఎఫ్‌వో చేస్తున్న పెట్టుబడులేనని చెప్పుకోవాలి. ఇక హెచ్‌ఎన్‌ఐలు ఇటిఎఫ్‌లు, ఇండెక్స్ ఫండ్స్ పెట్టుబడులనూ (ఎయుఎం) కలిపి చూస్తే గడచిన నాలుగు సంవత్సరాల్లో యేటా 145 శాతం వృద్ధిని చూశాయి. రిటైల్ ఇన్వెస్టర్ల ఇటిఎఫ్ ఆస్తులు కూడా ఇదే కాలంలో యేటా 56 శాతం చొప్పున పెరుగుతూ 2023 మార్చి నాటికి రూ.9,700 కోట్లకు చేరాయి.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 25:** దేశీయస్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. రోజంతా తీవ్ర ఒడుదుడుకులకు లోనైనా, చివర్లో కొను గోళ్ల మద్దతుతో సూచీలు లాభాల్లోకి మళ్లాయి. ఇంట్రాడే కనిష్టాల నుంచి సెన్సెక్స్ 380 పాయింట్లకు పైగా పుంజుకుంది. ఈ నెల ఎఫ్అండ్ఒతో పాటు వీక్లీ ఎక్స్‌పైరీ కూడా గురువారం కావడంతో ఇంట్రాడేలో సూచీలు భారీగా నష్టపోయాయి. చివరికి సెన్సెక్స్ 98.84 పాయింట్లు పుంజుకొని 61,872.62 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 35.75 పాయింట్లు పెరిగి 18,321.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.73 వద్ద నిలిచింది. భారతీఎయిర్‌టెల్, ఐటిసి, కోటాక్ మహీంద్ర బ్యాంకు, ఎల్‌అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. విప్రో, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌యుఎల్, టాటా స్టీల్, ఎస్‌బిఐ, అల్ట్రాటెక్ సిమెంట్స్, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. హాస్పిటాలిటీ కంపెనీల షేర్లు గురువారం లాభాల్లో ముగిసాయి. చాలెట్ హోటల్స్, లెమన్ ట్రీ హోటల్స్, ఇఐహెచ్ లిమిటెడ్, ఇండియన్ హోటల్స్ ఒక శాతానికి పైగా పెరిగాయి.



## ట్విట్టర్‌లాగే టెక్ కంపెనీలు కొనసాగాలి: మస్క్

**వాషింగ్టన్, మే 25:** ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా టెక్ కంపెనీలు తమ ఉద్యోగులను భారీగా తొలగిస్తున్నాయి. తమ ఉద్యోగానికి యాజమాన్యాలు ఎప్పుడు ఎసరపెడతాయో అనే ఆందోళనతో చాలా మంది నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఇలాంటి తరుణంలో ట్విట్టర్ యజమాని ఎలాన్ మస్క్ చేసిన ప్రకటన అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. భారీ మొత్తం చెల్లించి ట్విట్టర్ కంపెనీని కొనుగోలు చేసిన మస్క్ తన రాకతో దాదాపు 80శాతం ఉద్యోగులను తొలగించారు. అయితే తాను నడిచిన బాటలోనే కంపెనీలు ముందుకెళ్లాలని ఆయన సూచించారు. టెక్ కంపెనీలకు పుట్టినిల్లైన సిలికాన్ వ్యాలీలోని కంపెనీలు తన సూచనను పరిగణలోకి తీసుకుని ఉద్యోగుల తొలగింపులకు వెళ్లాలని మస్క్ తెలిపారు. వాల్ స్ట్రీట్ జర్నల్ సిఇఒ కౌన్సిల్ సమ్మిట్‌లో మస్క్ ఈ వ్యాఖ్యలు చేశారు. కంపెనీని టేకోవర్ చేయడానికి ముందు చాలా మందికి పెద్దగా విలువ కనిపించడం లేదని పేర్కొన్నారు. అందువల్లే తాను ట్విట్టర్ కంపెనీని తీసుకోగానే ఉద్యోగుల కోత విధించాలనే నిర్ణయాన్ని తీసుకున్నట్లు మస్క్ తెలిపారు. దీనివల్ల ఉత్పాదకత మెరుగుపడిందని పేర్కొన్నారు. 44 బిలియన్ డాలర్లతో ట్విట్టర్ కంపెనీ కొనుగోలు చేసిన ఎలాన్ మస్క్ 7500 మంది ఉద్యోగుల్లో 80 శాతం మందిని తొలగించారు. ప్రస్తుతం ట్విట్టర్ కంపెనీలో మొత్తంగా 1500 మంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. ఇది సహేతుకమైన సంఖ్య అని ఎలాన్ మస్క్ వెల్లడించారు.



# వాణిజ్యం

## గోఫస్ట్ ఉద్యోగులకు ఏప్రిల్ జీతాలు

**న్యూఢిల్లీ, మే 25:** ఆర్థిక ఇబ్బందులతో సేవలు తాత్కాలికంగా నిలిపివేసిన గోఫస్ట్ విమానయాన సంస్థ తన ఉద్యోగులకు గుడ్‌న్యూస్ అందించింది. ఏప్రిల్ నెల జీతాలను తప్పకుండా చెల్లిస్తామని హామీ ఇచ్చింది. కంపెనీ వీలైనంత త్వరగా తన సేవలను తిరిగి ప్రారంభించేందుకు కృషిచేస్తున్న విషయం విదితమే. కార్యకలాపాలను ప్రారంభించడానికి ముందే నిలిచి పోయిన జీతాన్ని పూర్తిగా చెల్లిస్తామని యాజమాన్యం వెల్లడించింది. అలాగే వచ్చే నెల నుంచి ప్రతి నెలా మొదటి వారంలో జీతం అందచేస్తామని కెప్టెన్ రజిత్ రంజన్ తెలిపారు. ఎయిర్‌క్రాఫ్ట్




లీజర్‌లు లేవనెత్తిన అభ్యంతరాలు ఉన్నప్పటికీ, దివాలా పిటిషన్‌ను ఎన్‌సిఎల్‌టి అంగీకరించిన విషయం విదితమే. గో ఫస్ట్ దాని కార్యకలాపాలను తిరిగి ప్రారంభించాలని చూస్తోందని రంజన్ ఉద్యోగులకు ఇ-మెయిల్‌లో తెలిపారు. మే 2న సేవలను నిలిపివేసిన కంపెనీ అందుకు విమాన ఇంజిన్ తయారుదారు ప్రాట్ అండ్ విట్నీ కారణమంటూ నిందించింది. విమానాలను నిలుపుకోవడానికి, కార్యకలాపాలను పునఃప్రారంభించడానికి తమకు ఎన్‌సిఎల్ అనుమతి ఉందని కంపెనీ యాజమాన్యం వెల్లడిస్తూనే భారత విమానయాన చరిత్రలో ఇదొక మైలురాయి నిర్ణయమని తెలిపారు. భారత ప్రభుత్వం సహాయకారిగా ఉన్నందున వీలైనంత త్వరగా వ్యాపార కార్యకలాపాలు తిరిగి ప్రారంభించమని తమను కోరినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో కంపెనీ సేవలను తిరిగి ప్రారంభించడానికి ఎంత మేరకు సంసిద్ధంగా ఉందనే విషయాన్ని పరిశీలించేందుకు డిజిసిఎ ఆడిట్ నిర్వహించాలని నిర్ణయించింది. అలాగే గోఫస్ట్ ప్యాసింజర్లు తమ విమాన టిక్కెట్లను ఆగస్టు 8 లోపు రిఫండ్ క్లెయిమ్ చేసుకోవచ్చని కంపెనీ వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.